రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9696571571



# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక



hmda TS RERA SBI APPROVED
T4 HOMES
Ultra Luxurious 4BHK Villas
Gated Community



30 Villas | 2750Sft To 3610Sft | ₹ 6,999/- Per Sft
Starting From
₹ 6,999/-
Per Sft.
Gundlapochampally
North Hyderabad
ORR
Call Now +91 96965 71571
G+2 4BHK Villas



ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 186, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8 శుక్రవారం - 27 - సెప్టెంబర్ - 2024 , వెల రూ.2/-


## 'ఇకపై లా కోర్సులు చదవాలంటే క్రిమినల్ బ్యాగ్‌గ్రౌండ్ తనిఖీ తప్పనిసరి..'




ఈ మేరకు దేశంలో న్యాయవిద్య అందించే విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు ఆదేశాలు జారీచేసింది

తరగతి గదులు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి

## తిరుమల లడ్డూ వివాదం వేళ ప్రయాగ్ రాజ్‌లోని ఆలయాలు అనూహ్య నిర్ణయం

అమరావతి : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని నిర్ధారణ కావడంతో హిందూ సమాజం, ధార్మిక సంస్థలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నాయి.




## అమెరికాలో ఆలయ గోడలపై విద్వేష రాతలు




హిందువులు తిరిగి వెళ్లిపోవాలంటూ హెచ్చరికలు

మోదీ హిట్లర్, టెర్రరిస్ట్ అంటూ గోడలపై రాసిన దుండగులు

ఆందోళనల్లో ఇండియన్ అమెరికన్లు.. దర్యాప్తు జరుపుతున్న పోలీసులు

గడిచిన పది రోజుల్లో ఇది రెండో ఘటన

ఢిల్లీ: అమెరికాలోని ఆలయ గోడలపై హిందూ విద్వేష రాతలు దర్శనమిచ్చాయి.. కాలిఫోర్నియాలోని స్వామినారాయణ్ మందిర్ వద్ద మిగతా..2లో

## బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైళ్లు వాడితే.. ఆ దేశాలపై అణుదాడి చేస్తాం..





మాస్కో: అణ్వాయుధాల వాడకం విషయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కొత్త సిద్ధాంతాన్ని ప్రకటించారు. ఏ సమయంలో ఎప్పుడు, ఎందుకు అణ్వా యు ధం వాడ తామో ఆయన స్పష్టం చేశారు. మిగతా..2లో

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...

## దసరా నాటికి కమిటీల ఏర్పాటు..!

- నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సీఎం
- అర్హులైనవారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి
- పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం అధికారులను దిశానిర్దేశం

హైదరాబాద్ : ఇళ్లు లేనివారికి రేవంత్ రెడ్డి సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది. లబ్దిదారుల ఎంపికకు ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలాగే నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను వేలం వేయాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సచివాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ



సందర్భంగా.. దసరా నాటికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు

2లో

# పవన్ దీక్షా దక్షతలను ఎందుకు ప్రశ్నిస్తున్నారు



- పవన్ మార్క్ పాలిటిక్స్ ఆ విధంగానే హైలెట్ అవుతూ వచ్చింది
- తిరుపతి లడ్డూ అపవిత్రం అయింది అని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష
- టీడీపీ కూటమి ప్రభుత్వానికి బాసటగా నిలిచి ఉప ముఖ్యమంత్రిగా కొలువు తీరారు
- ప్రాయశ్చిత్త దీక్ష సాధారణంగా ఎవరు చేసుకుంటారు అంటే తప్పు చేసిన వారు
- తన హక్కులను బాధ్యతలను పూర్తి స్థాయిలో డిశ్చార్జి చేస్తేనే సమస్యలకు పరిష్కారం

2లో

అమరావతి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి ఆయన రాజకీయం గురించి తెలియని వారు లేరు. ఆయన గత పదేళ్ళుగా రాజకీయాల్లో చురుకుగా ఉంటూ వస్తున్నారు. ఆయన దూకుడుతో కూడిన రాజకీయం చేస్తారు. అగ్గెస్సివ్ మోడ్ లో మాట్లాడుతారు. ఆయన ప్రసంగాలు ఆవేశ పూరితంగా ఉంటాయి. ఇవన్నీ అందరికీ తెలిసిందే. అత్యధికులు వాటిని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. పవన్ మార్క్ పాలిటిక్స్ ఆ విధంగానే హైలెట్ అవుతూ వచ్చింది. అయితే పవన్ పదేళ్ళ పాటు సుదీర్ఘమైన పోరాటం చేసిన తరువాత అధికారం అందుకున్నారు. ఆయన టీడీపీ కూటమి ప్రభుత్వానికి బాసటగా నిలిచి ఉప ముఖ్యమంత్రిగా కొలువు తీరారు. అధికారంలో ఉంటూ దాదాపుగా నాలుగు నెలల పాలన పూర్తి చేశారు. అయితే పవన్ కళ్యాణ్ గతంలో చేసిన దూకుడు రాజకీయం ఇపుడు మాత్రమే ప్రశ్నించబడుతోంది.

## 3 పార్టీల పోటాపోటీ.. 40 మంది ఎమ్మెల్యేలు..

# తెలంగాణలో మరో ఎన్నిక..


టికెట్ కోసం పార్టీల్లోనే నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది

ఇదంతా కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ గురించి

నాలుగు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంకా నోటిఫికేషన్ కూడా రాలేదు

సంబంధం లేనివారూ రంగంలోకి దిగనుండడంతో ఎమ్మెల్సీ ఎన్నిక పార్టీలు-సామాన్యులు అన్నట్లుగా మారింది

### మరికొన్ని రోజుల్లో జరగనున్న ఎన్నిక ఆసక్తి రేపుతోంది




హైదరాబాద్: గత ఏడాది నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు.. ఆపై మే నెలలో లోక్ సభ ఎన్నికలు.. ఓ ఎమ్మెల్సీ, అసెంబ్లీ ఉప ఎన్నికలు.. ఇలా దాదాపు సుదీర్ఘ సమయం ఎన్నికల కోలాహలం నెలకొంది తెలంగాణ. ఇంకా స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, పంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే, వీటి మధ్యనే మరో ఎన్నిక కూడా వస్తోంది. అక్కడ పోటీ తీవ్రంగా ఉంది. కారణం.. గత ఏడాది అధికారం చేతులు మారడం. అధికారంలోకి వచ్చిన

## మీడియా ప్రతినిధులపై కర్ణాటక సీఎం అసహనం



ముడా స్కాంలో సిద్ధరామయ్యపై ఆరోపణలు

సీఎంను విచారించేందుకు గవర్నర్ అనుమతి

గవర్నర్ అనుమతివ్వడం చట్టబద్ధమేనన్న హైకోర్టు

సిద్ధూ రాజీనామా చేయాలని బీజేపీ, జేడీఎస్ డిమాండ్

ఢిల్లీ :కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియాపై సహనం కోల్పోయారు.

## జగన్ క్రిస్టియన్.. తిరుమలలో డిక్లరేషన్ పై సంతకం చేయాల్సిందే: రఘురామకృష్ణరాజు



2లో

- తిరుమలలో అన్యమతస్తులు రూల్స్ పాటించాల్సిందేనన్న రఘురాజు
- శ్రీవారి పట్ల విశ్వాసం ఉందని జగన్ డిక్లరేషన్ ఇవ్వాల్సిందేనని వ్యాఖ్య
- పాప పరిహారం కోసం జగన్ ను స్వామివారు తిరుమలకు పిలిచారన్న రఘురాజు

అమరావతి : వైసీపీ అధినేత జగన్ ఈ నెల 28న తిరుమలకు వెళ్తున్న సంగతి తెలిసిందే. 28న ఆయన అలిపిరి నడక దారిలో మిగతా..2లో



## హైడ్రా బాధితులకు అండగా ఉంటాం...

# అక్కడకు రండి: కేటీఆర్

హైదరాబాద్ : హైడ్రా బాధితులకు తాము అండగా ఉంటామని, ఎవరికైనా ఏమైనా సమస్య వస్తే హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ ఆఫీస్... తెలంగాణ భవన్‌కు రావాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... హైడ్రా బాధితు లందరికీ తప్పకుండా తమ పార్టీ, తమ పార్టీ



న్యాయ విభాగం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. తమ పార్టీ కార్యాలయం బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10, రోడ్డు నెంబర్ 12 మధ్యలో ఉంటుందని, బాధితులు అక్కడికి రావొచ్చని సూచించారు. అక్కడ తమ న్యాయవిభాగం సహకారం అందిస్తుందన్నారు. మిగతా..2లో

- హైడ్రా బాధితులకు బీఆర్ఎస్, పార్టీ న్యాయవిభాగం అండగా ఉంటుందన్న కేటీఆర్
- బాధితులు బంజారాహిల్స్‌లోని బీఆర్ఎస్ కార్యాలయానికి రావాలని సూచన
- చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించాలని న్యాయస్థానం ద్వారానే ప్రభుత్వానికి చెప్పిస్తాం
- లేదంటే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను కలవాలన్న కేటీఆర్

## కొత్త మద్యం షాపులు వారికే, మార్గదర్శకాలు - ఫీజు ఖరారు..!!




2లో

- రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు
- ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్‌శాఖ సిద్ధమవుతోంది
- రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల

అమరావతి: ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ కు రంగం సిద్ధమైంది. మిగతా..2లో

## పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం



రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలి

మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం

రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూశాం

హైదరాబాద్ : గత ప్రభుత్వంలో విధ్వంసమైన తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని మిగతా..2లో

నేటి శుభోదయ తెలుగు దినపత్రిక



# 'ఇకపై లా కోర్సులు చదవాలంటే క్రిమినల్ బ్యాగ్‌గ్రౌండ్ తనిఖీ తప్పనిసరి..'

హైదరాబాద్,: బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) తాజాగా పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. న్యాయవాద వృత్తిలో పారదర్శకత, నైతిక ప్రమాణాలను పెంపొందించాలనే లక్ష్యంతో అనేక కొత్త నియంత్రణ చర్యలను తీసుకొచ్చింది. న్యాయ కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో సహా అన్ని లీగల్ ఎడ్యుకేషన్ కేంద్రాలకు వర్తిస్తాయని ప్రకటించింది. న్యాయ విద్య, ఉద్యోగాల్లో చేరే వారికి తప్పనిసరిగా క్రిమినల్ బ్యాగ్ గ్రౌండ్ చెక్ చేయాలని బీసీఐ స్పష్టం చేసింది. న్యాయవిద్య కోర్సుల్లో అభ్యర్థులకు మార్కుల మెమో, పట్టా ఇచ్చేముందు వారి పూర్వాపరాలను పరిశీలించాలని, నేరచరిత్ర ఉంటే తమ అనుమతి పొందిన తర్వాతే పట్టా ఇవ్వాలనే కఠిన నిబంధన విధించింది. ఈ మేరకు దేశంలో న్యాయవిద్య అందించే విశ్వవిద్యాలయాలు, కళాశాలలకు ఆదేశాలు జారీచేసింది. లా కోర్సులు అభ్యసించే విద్యార్థులకు నేరచరిత్ర ఉండరాదని, అందుకే క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ చెక్‌సిస్టమ్ (సీబీసీఎస్)ను అమలు చేస్తున్నట్లు పేర్కొంది. మార్కుల ధ్రువపత్రాలు, డిగ్రీ పట్టాలు జారీచేసే ముందు విద్యార్థుల నేరచరిత్రను తప్పని సరిగా పరిగణనలోకి తీసుకోవాలని, ప్రస్తుత ఎఫ్ఐఆర్, నేరంపై కేసు, శిక్ష తదితర వివరాలను వెల్లడించాలని స్పష్టం చేసింది. ఒకవేళ నేరచరిత్ర ఉంటే వివరాలను బీసీఐకి పంపించి, వారి నుంచి అనుమతి వచ్చాకే విద్యార్థులకు పట్టాలు అందించాలని పేర్కొంది. ఆయా నిబంధనలపై విద్యార్థులంతా హామీపత్రం కూడా సమర్పించాలంది. న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించే వ్యక్తులు క్లీన్ క్రిమినల్ రికార్డును కలిగి ఉండేలనే లక్ష్యంతో ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు పేర్కొంది.

బీసీఐ జారీ చేసిన కీలక ఆదేశాలు ఇవే.. :- విద్యార్థుల హాజరును పర్యవేక్షించేందుకు ప్రతి లా కాలేజీ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలి. తరగతి గదులు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. లీగల్ ఎడ్యుకేషన్-2008 నిబంధనల ప్రకారం.. ఎల్ఎల్‌బీలో చేరేముందు విద్యార్థులు తప్పనిసరిగా ఇతర రెగ్యులర్ కోర్సులు చదవడం లేదని హామీపత్రం ఇవ్వాలి. ఈ నిబంధన ప్రకారం ఏకకాలంలో మరొక డిగ్రీని అభ్యసించడం నేరం. అంతేకాకుండా విద్యార్థులు అభ్యసిస్తున్న ఎల్ఎల్‌బి కోర్సుపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించడానికి దోహదపడుతుంది. ఒకవేళ ఎవరైనా ఏక కాలంలో మరో కోర్సు చదువుతున్నట్లు తేలితే వారి డిగ్రీ రద్దు అవుతుంది. తమ యాజమాన్యాల నుంచి నిరభ్యంతర ధ్రువపత్రం (ఎన్‌వోసీ) ఇస్తే మినహా.. ఎల్ఎల్‌బీ విద్యార్థులు తాము ప్రస్తుతం ఉద్యోగం చేయడం లేదని వెల్లడించాలి. అలాగే ఎల్ఎల్‌బీ విద్యార్థులు తమ ఉద్యోగ స్థితిని కూడా తెలియజేయాలి. %వాదీ% ప్రోగ్రామ్‌లో ఎటువంటి హోదాలో ఉద్యోగం చేయకూడదు.

## తిరుమల లడ్డూ వివాదం వేళ ప్రయాగ్ రాజ్‌లోని ఆలయాలు అనూహ్య నిర్ణయం

మొదటి పేజి తరువాయి

ఈ వ్యవహారం నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఉన్న ఆలయాల పాలకులు కీలకమైన ప్రకటన చేశారు. ప్రసాదంగా స్వీట్లు, ప్రాసెస్ చేసిన ఇతర ఆహార పదార్థాలను భక్తులు తీసుకురావొద్దంటూ నిషేధం విధించారు. స్వీట్లకు బదులుగా కొబ్బరికాయలు, పండ్లు సమర్పించాలని సూచించారు. ఈ ఆంక్షలు విధించిన ఆలయాల జాబితాలో ఆలోప్ శంకరీ దేవి, బడే హనుమాన్, మంకమేశ్వర్‌తో పాటు నగరంలోని అనేక ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి.

పూజారులు ఏమన్నారంటే..

భక్తులు స్వీట్లు సమర్పించకుండా విధించిన నిషేధంపై ప్రయాగ్‌రాజ్‌లోని ప్రఖ్యాత లలితా దేవి ఆలయ ప్రధాన అర్చకుడు శివ్ మురత్ మిశ్రా మాట్లాడారు. మంగళవారం జరిగిన ఆలయ నిర్వాహకుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆలయంలో కొలువై ఉన్న అమ్మవారికి స్వీట్లను ప్రసాదంగా ఇవ్వకూడదని నిర్ణయించామని, అయితే భక్తులు కొబ్బరికాయలు, పండ్లు, డ్రై ఫ్రూట్స్, యాలకులు వంటి వాటిని సమర్పించవచ్చునని సూచించారు. ఇక భక్తులకు స్వచ్ఛమైన స్వీట్లు అందుబాటులో ఉండేలా ఆలయ ప్రాంగణంలో దుకాణాలను తెరిచే యోచన చేస్తున్నట్టు వివరించారు. తిరుపతి వివాదం నేపథ్యంలో మంకమేశ్వరాలయానికి బయట నుంచి భక్తులు తీసుకొచ్చే మిఠాయి ప్రసాదాలపై నిషేధం విధించాలని నిర్ణయించినట్టు ఆలోప్ శాంకరీ దేవి ఆలయ ప్రధాన పోషకుడు, శ్రీ పంచాయతీ అఖారా మహానిర్వాణి కార్యదర్శి యమునా పురి మహారాజ్ తెలిపారు. ఇక ఆలయంలో వెలుపల దుకాణాల్లో లభించే లడ్డూను పరీక్షించాలంటూ జిల్లా మేజిస్ట్రేట్‌కు లేఖ రాసినట్టు వివరించారు.

## అమెరికాలో ఆలయ గోడలపై విద్వేష రాతలు

మొదటి పేజి తరువాయి

ఈ ఘటన చోటుచేసుకుంది. ఆలయ గోడలను పాక్షికంగా ధ్వంసం చేసిన దుండగులు.. హిందువులంతా వెనక్కి వెళ్లిపోవాలంటూ గోడపై పెయింట్ తో రాశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్ లు టెర్రరిస్టులని, మోదీ హిట్లర్ అని గోడలపై రాశారు. ఈ ఘటనతో శాక్రిమెంటోలోని హిందువులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. హిందూ విద్వేష రాతలపై ఆలయ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శాక్రిమెంటో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశోధన చేపట్టారు. ఆలయ సిబ్బంది ఫిర్యాదుతో కేసు దర్యాప్తు ప్రారంభించారు. గడిచిన పది రోజులలో ఈ తరహా ఘటన చోటుచేసుకోవడం ఇది రెండవ సారి కావడం గమనార్హం. ఇటీవల న్యూయార్క్ లోని స్వామినారాయణ్ మందిర్ వద్ద కూడా దుండగులు ఇలాంటి చర్యలకు పాల్పడ్డారు. కాగా, ఈ విద్వేష రాతలకు సంబంధించిన ఫొటోలను స్వామి నారాయణ్ మందిర్ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేస్తూ.. మహంత్ స్వామి మహారాజ్ బోధనలు గుర్తుచేసుకుంటూ విద్వేషాన్ని తరిమికొట్టేందుకు, ఐకమత్యాన్ని చాటిచెప్పేందుకు మరింత నిబద్ధతతో ప్రచారం సాగిస్తామని తెలిపింది. ఈ ఘటనను మందిర్ కమ్యూనిటీ మొత్తం తీవ్రంగా ఖండించినట్లు పేర్కొంది. మరోవైపు, ఈ ఘటనపై భారత సంతతికి చెందిన చట్ట సభ్యుడు అమి బెరా స్పందించారు. విద్వేష రాతలను ఆయన ఖండించారు. శాక్రిమెంటో కౌంటీలో జాతి, మతం సహా ఎలాంటి విద్వేషాలకు తావులేదని తేల్చిచెప్పారు. మతం ఏదైనా మన కమ్యూనిటీలో అభద్రతాభావానికి చోటులేదని, అందరూ గౌరవంగా, సెక్యూర్డ్ గా ఉండేలా మనమంతా ప్రవర్తించాలని పిలుపునిచ్చారు.

### బాలిస్టిక్, క్రూయిజ్ మిస్సైళ్లు వాడితే..

## ఆ దేశాలపై అణుదాడి చేస్తాం..

మొదటి పేజి తరువాయి

ఒకవేళ అణ్వాయుధ రహిత దేశం నుంచి తమపై దాడి జరిగితే, ఆ దాడికి అణ్వాయుధ దేశం మద్దతు ఇస్తే, దాన్ని సంయుక్త దాడిగా పరిగణిస్తామని, ఆ సందర్భంలో తాము అణ్వాయుధాన్ని వాడనున్నట్లు పుతిన్ తెలిపారు. ఉక్రెయిన్ అణ్వాయుధ రహిత దేశమని, ఒకవేళ ఆ దేశం కనుక అణు దాడిలో పాల్గొంటే, దానిపై న్యూక్లియర్ వెపన్ ప్రయోగించే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. పశ్చిమ దేశాలు అందిస్తున్న లాంగ్ రేంజ్ మిస్సైళ్లను ఒకవేళ ఉక్రెయిన్ వాడితే, అప్పుడు ఆ దేశంపై అణు బాంబుతో దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు పుతిన్ వెల్లడించారు. బుధవారం నేషనల్ సెక్యూర్టీ కౌన్సిల్ ఉన్నతాధికారులతో చర్చించిన ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఒకవేళ రష్యాపై భారీ స్థాయిలో మిస్సైల్ లేదా వైమానిక దాడి జరిగితే, దాని గురించి సమగ్రమైన సమాచారం అందితే, అప్పుడు అణ్వాయుధాన్ని వాడుతామని అన్నారు. రష్యాతో పాటు మిత్రదేశమైన బెలారస్‌పై కూడా దాడి జరిగితే తిప్పికొడుతామన్నారు. శత్రు దేశాలు ఒకవేళ బాలిస్టిక్ లేదా క్రూయిజ్ మిస్సైళ్ల, లేదా వ్యూహాత్మక వైమానిక దాడి, డ్రోన్లను వినియోగించినా.. ఆ దేశాలపై అణ్వాయుధాలతో అటాక్ చేయనున్నట్లు పుతిన్ తెలిపారు. అయితే తాము ప్రకటించిన కొత్త అణు సిద్ధాంతం ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందన్న విషయాన్ని మాత్రం పుతిన్ స్పష్టం చేయలేదు.

## జగన్ క్రిస్టియన్.. తిరుమలలో డిక్లరేషన్ పై సంగతకం చేయాల్సిందే: రఘురామకృష్ణరాజు

మొదటి పేజి తరువాయి

తిరుమలకు చేరుకుని... 29న శ్రీవారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో జగన్ ను ఉద్దేశించి టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జగన్ క్రిస్టియన్ అనే విషయం అందరికీ తెలిసిందేనని రఘురాజు అన్నారు. అన్య మతస్తులు ఎవరు తిరుమలకు వెళ్లినా రూల్స్ పాటించాల్సిందేనని చెప్పారు. హిందూమతం పట్ల, స్వామివారి పట్ల విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. తిరుమల లడ్డూను వాసన చూసి వదిలేయకుండా నిండు విశ్వాసంతో లడ్డూను తినాలని చెప్పారు. తప్పు చేసిన జగన్ ను పాప పరిహారం చేసుకోవడానికి వేంకటేశ్వరస్వామి తిరుమలకు పిలిచినందుకు సంతోషంగా ఉందని రఘురాజు అన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత స్వామివారి లడ్డూని స్వచ్ఛమైన నేతితో అద్భుతంగా చేయిస్తున్నారని కొనియడారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ఎలాంటి దోషాలు జరగకుండా హిందూ మనోభావాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.

## మీడియా ప్రతినిధులపై కర్ణాటక సీఎం అసహనం

మొదటి పేజి తరువాయి

మీడియా ప్రతినిధుల మైక్‌ను పక్కకు తోసేశారు. అవసరమైతే తాను మీడియాను పిలిచి మాట్లాడుతానని తెలిపారు. కర్ణాటకలో మైసూర్ నగరాభివృద్ధి సంస్థ (ముడా) స్కాంలో సిద్ధరామయ్య చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇళ్ల స్థలాల కేటాయింపునకు సంబంధించిన ముడా స్కాంలో సిద్ధరామయ్యను విచారించడానికి గవర్నర్ అనుమతి ఇచ్చారు. దీనిపై ఆయన హైకోర్టుకు వెళ్లగా, గవర్నర్ అనుమతి ఇవ్వడం చట్టబద్ధమేనని హైకోర్టు స్పష్టం చేసింది. ఆ తర్వాత కర్ణాటక లోకాయుక్త అధికారి ఆధ్వర్యంలో దర్యాప్తునకు ప్రత్యేక న్యాయస్థానం అనుమతించింది. ఈ పరిణామాల నేపథ్యంలో సిద్ధరామయ్య తన సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ, జేడీఎస్ డిమాండ్ చేస్తున్నాయి. ప్రతిపక్షాల డిమాండ్‌పై స్పందించాలని మీడియా ప్రతినిధులు అడగగా... సిద్ధరామయ్య సహనం కోల్పోయారు.

రాజీనామా చేసేది లేదు : - తాను రాజీనామా చేసే ప్రసక్తి లేదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. గతంలో మాజీ సీఎం కుమారస్వామిపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు రాజీనామా చేయలేదన్నారు. "నేను రాజీనామా చేయను... ఎందుకు రాజీనామా చేయాలి?" అని ప్రశ్నించారు. మొదట కుమారస్వామిని రాజీనామా చేయనీయండన్నారు.

# పవన్ దీక్షా దక్షతలను ఎందుకు ప్రశ్నిస్తున్నారు

మొదటి పేజి తరువాయి



అలా ఎందుకు జరుగుతోంది అన్నదే ఇక్కడ చర్చ. ఉదాహరణకు తీసుకుంటే తిరుపతి లడ్డూ అపవిత్రం అయింది అని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. అది ఇపుడు విమర్శల పాలు అవుతోంది. పవన్ కి దీక్షలు చేసే స్వేచ్ఛ లేదా అంటే లేకేమి ఆయన బ్రహ్మాండంగా చేయవచ్చు అన్న సమాధానమూ వస్తుంది. అయితే పవన్ ఇపుడు ఉన్న పరిస్థితి ఆయన ఉన్న పొజిషన్ చూసిన వారు మాత్రం దానిని తప్పు పడుతున్నారు. ఆయన ఉప ముఖ్యమంత్రిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారు. పవన్ కళ్యాణ్ ముందు ఏదైనా సమస్య వస్తే ఆయన దానిని అధికారిక స్థాయిలో పరిష్కరించగలిగే స్థితిలో ఉన్నారు. అధికార మంత్ర దండం ఆయన చేతిలో ఉంది. చట్టం ఆయన దగ్గర ఉంది. మరి ఇన్ని ఉంచుకుని ఆయన సామాన్యుల మాదిరిగా ఇంకా చెప్పాలీ అంటే విపక్ష పాత్రలోకి వెళ్ళి ఎందుకు ఆందోళన బాటలు పడుతున్నారు అన్నదే ప్రశ్న. ప్రాయశ్చిత్త దీక్ష సాధారణంగా ఎవరు చేసుకుంటారు అంటే తప్పు చేసిన వారు. మరి పవన్ ఏ తప్పు చేశారని ఈ దీక్ష అంటే జవాబు లేదు. ఆయన అధికారంలో ఉండగా తప్పు జరిగితే శాఖాపరమైన విచారణ జరిపించి దానికి సరైన పరిష్కారం కనుగొనాలి. అదే రాజధర్మం. అదే ప్రజలు కూడా ఆశించేది. ఇక ఆయన అధికారంలో లేని టైం లో గత ప్రభుత్వం లో తప్పులు జరిగాయి అంటే ఆ విషయంలోనూ ఒక సమగ్రమైన విచారణ జరిపించాలి. బాధ్యులను వెతికి పట్టుకోవాలి. ఒక వేళ ప్రాయశ్చిత్తం అంటూ చేస్తే ఆ తప్పులు చేసిన వారే చేయాలి. మరి పవన్ ఎందుకు ఈ దీక్షలు చేస్తున్నారు అన్నదే అర్థం కావడం లేదు అని అంటున్నారు. పైగా ఆయన రాజ్యాంగ పదవిలో ఉన్నారు అంటే సర్వ మతాలు సమానం అని చాటి చెప్పే పొజిషన్ లో ఉన్నారు అని చెప్పాలి. ఆయన ముందు ఏ మతం సమస్య అయినా ఏ వర్గం సమస్య అయినా వచ్చినా దానికి ఒకే విధంగా రాజ్యాంగంలో సూచించిన మేరకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలా కాకుండా ఆయన ప్రాయశ్చిత్తం దీక్షలు అంటూ చేయడం అంటే అది ఒక విధంగా పలాయనవాదం కాదా అన్న చర్చ కూడా లేవనెత్తుతున్నారు. అన్నింటికీ మించి పవన్ తాను అధికారంలో ఉన్నాను అన్న దాన్ని విస్మరిస్తున్నారా అన్న చర్చ కూడా వస్తోంది. అందుకే పవన్ దీక్షా దక్షత్లా మీద ఇపుడు ప్రశ్నలు సందేహాలు వ్యక్తం చేసేవారు బాగా అధికం అవుతున్నారు. ఇక్కడ మరో విషయం కూడా ఉంది. అధికారంలో ఉన్న వారు ఆరోపణలు చేయకూడదు, అనుమానాలు అంతకంటే వ్యక్తం చేయకూడదు, వారు ఫుల్ పవర్స్ కలిగి ఉన్నారు కాబట్టి అలా వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో వారు పరిష్కరించగలిగి ఉండాలి. కానీ అపోవడం లా జరగకవల్లనే ఇపుడు ఈ రకమైన చర్చ సాగుతోంది. రాష్ట్రంలో చూస్తే లడ్డూ ప్రసాదాలలో కల్తీ విషయంజరిగింది అన్నది ఒక ఆరోపణ. దానిని చేసిన వారు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వారు. దాని మీద బిగ్గరగా మాట్లాడుతున్న వారు ఉప ముఖ్యమంత్రి సహా కీలక నేతలు. అయితే అధికారంలో ఉన్న వారు ఆరోపణల నిగ్గు తేల్చాలి కానీ విమర్శలు ప్రతి విమర్శలతో రాజకీయం చేయడమేంటి అన్నదే ఇపుడు హాట్ డిబేట్ గా ఉంది. ఏది ఏమైనా పవన్ వ్యక్తిగత స్థాయిలో దీక్షలు చేసుకోవచ్చు కానీ ఆయన డిప్యూటీ సీఎం గా కూడా రాజ్యాంగం ప్రసాదించిన తన హక్కులను బాధ్యతలను పూర్తి స్థాయిలో డిశ్చార్జి చేస్తేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అని అంటున్నారు.

# 3 పార్టీల పోటాపోటీ.. 40 మంది ఎమ్మెల్యేలు.. తెలంగాణలో మరో ఎన్నిక..

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ పార్టీకి సిటింగ్ స్థానం కావడం.మూడు పార్టీలకూ ప్రతిష్ఠాత్మకం తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ మూడూ గట్టిగా తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో మరికొన్ని రోజుల్లో జరగనున్న ఎన్నిక ఆసక్తి రేపుతోంది. కానీ, ఇదేమీ లోక్ సభ, శాసన సభ ఎన్నిక కాదు.. చట్టసభ అయిన శాసన మండలి స్థానం. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక. దీని టికెట్ కోసం పార్టీల్లోనే నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఇదంతా కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ గ్రాడ్యుయేట్ సెగ్మెంట్ గురించి. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో 40 అసెంబ్లీ సీట్లున్నాయి. కరీంనగర్ ఎమ్మెల్సీ సీటు కాంగ్రెస్ సిటింగ్ స్థానం. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడిపోకూడదని భావిస్తోంది. ఇక బీఆర్ఎస్ కు ఉత్తర తెలంగాణ ఆయువుపట్టు. అలాంటిచోట ఎమ్మెల్సీ కూడా ఓడితే పెద్ద దెబ్బనే. గెలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వంపై పట్టభద్రుల్లో వ్యతిరేకత ఉందని ప్రచారం చేయొచ్చు. మరోవైపు బీజేపీకి చెందిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహించేది కరీంనగర్ నుంచే. ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ లలో ఆ పార్టీ ఎంపీలే ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై యువతలో మంచి అభిప్రాయం ఉందని చాటేందుకు ఎమ్మెల్సీ ఎన్నికలో గెలవడం చాలా కీలకం. నాలుగు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికకు ఇంకా నోటిఫికేషన్ కూడా రాలేదు. కానీ, ఇప్పటినుంచే ప్రచారం మొదలైంది. తమ అభ్యర్థిత్వాన్ని బలపరచాలంటూ గ్రాడ్యుయేట్లను కోరుతున్నారు వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మరోవైపు పార్టీ నుంచి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కొంతకాలం పార్టీలను అంటీముట్టనట్లుగా ఉన్న నాయకులు కూడా పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. పార్టీలతో సంబంధం లేనివారూ రంగంలోకి దిగనుండడంతో ఎమ్మెల్సీ ఎన్నిక పార్టీలు-సామాన్యులు అన్నట్లుగా మారింది. కాంగ్రెస్‌లో పెరిగిన పోటీ ఇది కాంగ్రెస్ సీటు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గెలుచుకున్న సీటును అధికారంలోకి వచ్చాక చేజార్చుకుంటే రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుంది. ఇక తమ కంచుకోటలో తిరిగి సత్తా చాటాలని బీఆర్ఎస్ నేతలు వ్యూహాలు రచిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఓసారి స్వామిగౌడ్ గెలవగా, 2019 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజయం సాధించారు. జీవన్ రెడ్డితో పాటు ఇప్పుడు వెలిచాల రాజేందర్ రావు, మేనేని రోహితరావు, ప్రణవ్ బాబు, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. నరేందర్ రెడ్డి సొంతంగా అయినా పోటీకి సిద్ధంగా ఉన్నారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నాయకుడికి కాంగ్రెస్ టికెట్ నిరాకరిస్తుందా? మొన్నటి లోక్ సభ ఎన్నికల్లో ఆయనను ఎంపీగానూ పోటీకి నిలిపింది. జీవన్ రెడ్డి పోటీ చేస్తారా లేదా అన్నది కూడా ఆసక్తికరమే. బీఆర్ఎస్ నుంచి యాదగిరి శేఖర్ రావు గ్రౌండ్ వర్క్ మొదలుపెట్టారు. కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ కూడా పోటీలో ఉన్నారు. 4 ఎంపీలు.. ఒక ఎమ్మెల్సీ.. నాలుగు ఉమ్మడి జిల్లా కేంద్రాల ఎంపీలూ బీజేపీ వారే. అందుకని ఆ పార్టీ నుంచి పోటీ తీవ్రంగా కనిపిస్తోంది. పొలసాని సుగుణాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, రాణి రుద్రమ, జగిత్యాల జిల్లా నుంచి మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బి.ఎన్ రావు కూడా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల కాక పెరిగేనాటికి పరిస్థితులు ఇంకా మారవచ్చు. ఒక పార్టీ నుంచి టికెట్ రానివారు రెబల్ గా బరిలోకి దిగొచ్చు? చివరకు ఏం జరుగుతుందో చూడాలి.

# హైడ్రా బాధితులకు అండగా ఉంటాం... అక్కడకు రండి: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

తమకు ఓటు వేసి గెలిపించినందుకు హైదరాబాద్ ప్రజలకు అండగా ఉండాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. అక్కడకు రాలేని పరిస్థితుల్లో హైదరాబాద్‌లో దాదాపు అందరూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ కార్పోరేటర్లే ఉన్నారని, వారి వద్దకు వెళ్లవచ్చన్నారు. న్యాయపరంగా అండగా ఉంటామన్నారు. చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించాలని న్యాయస్థానం ద్వారానే ప్రభుత్వానికి చెప్పిస్తామని తెలిపారు. పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చేస్తున్నారని ఆరోపించారు. సామాన్యుల పట్ల అమానవీయంగా ప్రవర్తించడం దారుణం అన్నారు. ఫుట్‌పాత్‌లపై చిన్న చిన్న దుకాణాలు నడుపుకునే వారు చాలా చిన్న చిన్న వాళ్లేనని అన్నారు. ఆక్రమణల తొలగింపు మంచిదే కానీ... ప్రత్యేకంగా వెండింగ్ జోన్‌ను ఏర్పాటు చేసి వారిని అక్కడి నుంచి పంపించాలని సూచించారు. కోటీశ్వరుల ఆక్రమణలు కూల్చివేస్తే వారికి ఎలాంటి ఇబ్బంది ఉండకపోవచ్చని... కానీ సామాన్యులు ఇబ్బంది పడతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ శాఖ ఏం చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. కొంతమంది నివాసాలు రిజిస్ట్రేషన్ అయిన మూడు రోజులకే కూల్చివేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? లేక సర్కస్ నడుపుతున్నారా? అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి దమ్ముంటే పర్మిషన్ ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని సవాల్ చేశారు. అందుకే అన్యాయం జరుగుతున్న వారికి అండగా ఉండాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. తాము పేదల వద్దకు వెళ్లి... బుల్డోజర్లను అడ్డుకుంటామన్నారు. తాము ఆక్రమణలను ప్రోత్సహించడం లేదని, కానీ మానవీయ కోణంలో ఆలోచించాలని సూచిస్తున్నామన్నారు. అయినా, ఆక్రమణలు అన్నీ కాంగ్రెస్ వారివే ఉంటాయని విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు న్యాయం చేద్దామని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఆక్రమణలన్నింటినీ కూలగొట్టాలని ప్రభుత్వం భావిస్తే జీహెచ్ఎంసీ కార్యాలయం నాలా మీదనే ఉందని గుర్తించాలన్నారు. మంత్రులు ఇళ్లు, ఫామ్ హౌస్‌లు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే ఉన్నాయని ఆరోపించారు.

### కుదురుపాకలో స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నానని కేటీఆర్ ట్వీట్

పెద్దపల్లి జిల్లాలోని కుదురుపాకలో కేటీఆర్ ఈ రోజు స్కూల్ భవనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తన గ్రాండ్ పేరెంట్స్ జె.కేశవరావు, లక్ష్మీల జ్ఞాపకార్థం ఈ స్కూల్ భవంతిని నిర్మించినట్లు తెలిపారు.

## పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం

మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీ నిర్వహించిన 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల నోటిఫికేషన్ లో ఉద్యోగాలు సాధించి ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించబడిన 156 మంది ఏఈఈలకు గురువారం మాదాపూర్ న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్) లో నిర్వహిస్తున్న ఓరియంటేషన్ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని, కొందరు పాలకులు, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్థం యావత్ ఇంజనీర్లందరికి మాయని మచ్చగా మారిందన్నారు. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యనో, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ వంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదని మీ అందరిని కోరుకుంటున్నాని అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూశామన్న మంత్రి దయచేసి అలాంటి ఇంజనీర్లను కనీసం కలలోకి కూడా రానివ్వకండని సలహా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మీ కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉందని, మీరంతా మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటలో సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రాష్ట్ర ప్రగతిలో కీలకమైన సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ట్రిపుల్ ఆర్ తో పాటు, టిమ్స్ హాస్పిటల్ భవనాలు, జిల్లాల్లో పరిపాలనపరమైన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని వెల్లడించారు. మీరంతా కొత్తగా ఎంపికై ఉద్యోగాల్లోకి చేరుకుంటున్న ఈ సమయంలో మీరు నిర్మించేంది కేవలం రోడ్డో, బ్రిడ్జినో, భవనమో కాదని, అది లక్షల మంది అవసరాలు తీర్చే ఒక కట్టడం అన్న సంగతిని గుర్తెరగాలని సూచించారు. మీరు చేయిస్తున్న ప్రతీ పని మాదో, మీదో కాదని, రాష్ట్ర ప్రజల సంపదను బాధ్యతగా వారి కోసం వినియోగించే ఒక యజ్ఞంగా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.

రిక్రూట్మెంట్లను వేగవంతం చేసి పోస్టింగులు ఇచ్చాము.. :- గత ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసిందని, గత ప్రభుత్వం 10 మండలానికో ఇంజనీర్ కూడా లేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొస్తే మేం రిక్రూట్మెంట్లు పూర్తి చేసి ఆర్ అండ్ బీని పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఓరియెంటేషన్ కార్యక్రమం 5 రోజులపాటు సాగుతుందని, కొత్త ఇంజనీర్లను అద్భుతంగా తీర్చిదిద్ది ఫీల్డ్ కు పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...

మొదటి పేజి తరువాయి

చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఎంపికైన లబ్ధిదారులకు అప్పగించాలని సూచించారు. ఇందిరమ్మ కమిటీలను గ్రామ, వార్డు, మండల, పట్టణ, నియోజకవర్గ, జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఇందుకు సంబంధించి విధివిధానాలు ఒకటి రెండు రోజుల్లో రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైనవారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇక ప్రధానమంత్రి ఆవాస్ యోజన నుంచి ఇతర రాష్ట్రాలు లక్షల సంఖ్యలో గృహాలు మంజూరు చేయించుకుంటే, ఈ విషయంలో తెలంగాణ వెనుకబడి ఉందన్నారు సీఎం. ఈ దఫా కేంద్రం మంజూరు చేసే గృహాల్లో గరిష్ట సంఖ్యలో రాష్ట్రానికి ఇళ్లు సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పీఎంఏవై కింద రాష్ట్రానికి రావల్సిన బకాయిలు రాబట్టాలని సీఎం అధికారులను దిశానిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సమాచారం వెంటనే ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ల విషయంలో డాటాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సీఎం ఆదేశించారు. పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తే,ఇంజినీరింగ్ సిబ్బంది సమస్య ఎదురయ్యే పరిస్థితి ఉంటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీంతో అవసరమైతే ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి అదేశించారు. రాజీవ్ స్వగృహలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఏళ్ల తరబడి వృథాగా ఉంచడం సరికాదన్నారు. వెంటనే వేలానికి రంగం సిద్ధం చేయాలన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా, వాటిని ఎందుకు అప్పగించలేదని ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, వాటికి అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని సీఎం రేవంత్ అధికారులకు సూచించారు.

# కొత్త మద్యం షాపులు వారికే, మార్గదర్శకాలు - ఫీజు ఖరారు..!!

ఎక్సైజ్ శాఖ తుది కసరత్తు చేస్తోంది. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు చేస్తోంది.

కల్లుగీత వృత్తి కులాల జనాభా ఏయే జిల్లాల్లో ఏ మేరకు ఉన్నారనే అంశంపై ఆరా తీస్తున్నారు. లైసెన్సు ఫీజు పైన ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారు.

నోటిఫికేషన్ :- ఏపీలో కొత్త మద్యం షాపుల నోటిఫికేషన్ విడుదలకు ఎక్సైజ్‌శాఖ సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మొత్తం 3,736 మద్యం షాపులకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఇందులో 340 షాపులు కల్లుగీత వృత్తి దారులకు కేటాయించనున్నారు. రిజర్వేషన్ల కోటాలోని షాపులను ఎక్కడెక్కడ కేటాయించాలన్న అంశంపై అబ్కారీ శాఖ కసరత్తు చేస్తోంది. కల్లుగీత వృత్తి కులాల జనాభా ప్రాతిపదికనే మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ రిజర్వు చేయనుంది. నూతన మద్యం పాలసీలో భాగంగా మద్యం అమ్మకాల కోసం ప్రైవేట్ రిటైల్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

రెండేళ్ల పరిమితి :- ఈ నూతన విదానం రెండేళ్ల కాలపరిమితి ఉండేలా నిర్ణయించారు. దీని ద్వారా రిటైలర్ల ఎక్కువ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. తక్కువ ధరకే నాణ్యమైన పలు రకాల మద్యాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం అధికారులకు స్పష్టం చేసింది. ఇతర రాష్ట్రాల్లో చీప్ లిక్కర్ ధరలను పరిశీలించిన ప్రభుత్వం..ఏపీలో క్వార్టర్ రూ.99గా ఉండాలని నిర్ణయించింది. గత ప్రభుత్వంలో కొత్తగా పుట్టుకొచ్చిన బ్రాండ్లను తొలగించి, వాటి స్థానంలో గతంలో ఉన్న పాపులర్ బ్రాండ్లను ప్రవేశపెట్టనుంది. సాధారణ లిక్కర్ షాపులతో పాటు కేవలం ప్రీమియం రకం మద్యం బ్రాండ్లు దొరికే ఎలైట్ షాపులకూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది.

ఫీజులపై నిర్ణయం :- రాష్ట్ర వ్యాప్తంగా 12 ఎలైట్ షాపుల ప్రారంభానికి అనుమతివ్వనుంది. లైసెన్సీలు వారి షాపుల పక్కన వాక్ ఇన్ స్టోర్‌లు ఏర్పాటు చేసుకోవచ్చు. దీనికోసం లైసెన్సీలు అదనంగా రూ.5 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాలి. డ్రాట్ బీరు తయారు చేసి, విక్రయించే మైక్రో బ్రూవరీలకు మళ్లీ అనుమతివ్వనున్నారు. మైక్రో బ్రూవరీల్లో అప్పటికప్పుడు బీరును తయారుచేసి విక్రయిస్తారు. మైక్రో బ్రూవరీ ఏర్పాటు చేసుకునే వారు బార్‌తో సమానంగా లైసెన్సు ఫీజు చెల్లించేలా నోటిఫికేషన్ జారీకి తుది కసరత్తు జరుగుతోంది.

## గాంధీ బొమ్మ సెంటర్ లో దేవీ నవరాత్రి ఉత్సవాలకు భూమి పూజ చేసిన కమిటీ సభ్యులు

### స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు



దమ్మపేట **(నేటి శుభోదయ):** అక్టోబర్ 3 నుంచి మొదలు అవుతున్న సందర్భంగాగురువారం కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. నేటి నుంచి దసరా సందడి మొదలు అయ్యింది అని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమం లో ఉత్సవాల కమిటీ సభ్యులు దారా ప్రసాద్,పాపారావు వీరేశ్వరావు, సోమశేఖర్, మురళి, త్రిమూర్తులు, వీరభద్రస్వామి, సాయిరాం, సాయి, శ్రీను, సుభాష్, సత్తిపండు, తదితరులు పాల్గొన్నారు

## చెవిలో పేలిన ఇయర్ బడ్స్... యువతికి శాశ్వత వినికిడి లోపం..



(కూకట్‌పల్లి) ప్రతినిధి,**(నేటి శుభోదయ):** టర్కీలో శాంసంగ్ ఇయర్ బడ్స్ చెవిలో పేలడంతో యువతికి శాశ్వతంగా వినికిడి లోపం తలెత్తింది. శాంసంగ్ గెలాక్సీ బడ్స్ ఎఫ్ఈ ని వాడుతున్న క్రమంలో పేలిందని యువతి ప్రియుడు తెలిపారు. దీనిపై శాంసంగ్కు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేలుడుకు గల కారణాన్ని వెల్లడించలేదన్నారు. దీంతో సేఫ్టీ విషయంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## వల్లెంకుంట గ్రామంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు....




### రజక సంఘం ఆధ్వర్యంలో.....

పెద్దపల్లి, మంథని**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం లోని మలహార్ మండల్ వల్లెంకుంటా గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి, నివాళ్లు అర్పించి, పూల మాలలు వేసి జయంతి వేడుకలను రజక




సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ సందర్భంగా రజక సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ భూమి కోసం, బుక్తి కోసం, పెత్తందార్ల అరాచకాలకు, నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీర వనితా మన కులాబంధువు కావటం మనకెంతో గర్వకారణమని తెలియజేసారు. ప్రతి ఒకరు మన చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోని ముందుకు వెళ్లాలని రజక సంఘం మండల అధ్యక్షులు పవిరాల ఓదెలు అన్నారు. ఈ కార్యక్రమం లో జగిలాపు సంపత్, లక్ష్మణ్, గట్టయ్య, మొగిలయ్య, మల్లయ్య, తిరుమలు,సతీష్ రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు హక్కుల సాధనకు పోరాడాలి

### బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి



ఖమ్మం **(నేటి శుభోదయ):** వీరవనిత , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ స్ఫూర్తి తో మహిళలు తమ హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి అన్నారు. గురువారం వీరనారి మణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యాలయంలో అ సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి అధ్యక్షతన జరిగిన చిట్యాల ఐలమ్మ జయంతి సభలో జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహిళలు పోరాటాల ద్వారానే తమ సాధికారతను సాధించగలరని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వపరంగా మహిళలకు లభించే సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకునేందుకు తోటి మహిళలను చైతన్య పర్చాలని పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి ప్రముఖ హృద్రోగా వైద్య నిపుణులు , ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు ఎం.ఎఫ్.గోపీనాథ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం పెట్టి చాకి విముక్తి కోసం పోరాడిన చరిత్ర ను మహిళలు విస్తృతంగా అధ్యయనం చేయాలని సూచించారు. ద్వారా తమ సమస్యల సాధనకు పాటుపడాలన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్. నజీమా మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ ను తమ రోల్ మోడల్ గా చేసుకొని మహిళలు మహిళా సమస్యలపై సంఘటిత ఉద్యమాలు తలపెట్టాలని పేర్కొన్నారు. తొలుత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా చిట్యాల ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి . డాక్టర్ గోపీనాథ్ , వీరనారీ మణుల ఆశయ సాధన సమితి నాయకులు కేక్ కట్ చేసి , చిట్యాల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక చదివి , రాజ్యాంగ పరిరక్షణ అంశంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వీరనారీ మణుల ఆశయ సాధన సమితి గౌరవ సలహాదారులు పుల్లూరి నాగయ్య , ప్రత్యేక ఆహ్వానితులు గుంతేటి వీరభద్రం , జంగిపల్లి రవి , సమితి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు జాన్ బీ,కల్పన ,జ్యోతి ,చందు, లక్ష్మి, భవాని, భావన ,శ్రీదేవి , దీనకుమారి ,లలిత, స్వాతి, మంజుల, పద్మ , బి ఝాన్సీ , వీరన్న ,శ్రీనివాస్ నాయక్, రవీందర్ నాయక్ ,గాయకులు ఫక్రుద్దీన్, రమ ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ను ఎత్తివేయండి

### కమీషనర్ కు సి.పి.ఐ వినతి

### సమయం ఇవ్వండి ప్రత్యామ్నాం చూస్తాం: కమీషనర్



ఖమ్మం **(నేటి శుభోదయ):** రావర్తనగర్ బి .సి. కాలనీ వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అక్కడి నుంచి దంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలనిసిపిఐ ఆధర్యంలో కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ ఆగస్త్యా కు వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం నగరంలోని 60వ వార్డులో ఏర్పాటు చేసిన డంపింగ్ యర్డుకు న నగరం లో ని వ్య ర్థాలను తరలిస్తున్నారని దీని వలన రోగాలు వ్యాపించడంతోపాటు భూగర్భ జాలాలు సైతం కలుషితమై రోగాలు వ్యాప్తి చెందుతున్నాయని వినతిపత్రంలో తెలిపారు. చిన్నపిల్లలకు చర్మ సంబంధిత వ్యాధులు వస్తున్నామని ఆసుపత్రులు వ్యర్థాలను సైతం ఇక్కడికి తరలిస్తున్నారని వారు తెలిపారు. ఇటీవల వరదల వలన ఏర్పడిన బురధమ సైతం ఇక్కడికే తరలిస్తున్నారని దీనితో టి. ఎస్.జి.ఓస్ కాలనీ, ధానవాయిగూడెం కాపర్తినగర్ బి.సి. కాలనీ, రామన్నపేట, రమణ గుట్ట, గౌడన్న కాలనీలలో నివసిస్తున్న వేలాది మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణం దర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు స్పందించిన మున్సిపల్ కమీషనర్ ఆర్మ స్పందిస్తూ రావర్తినగర్ డంపింగ్ యార్డను త్వరలో మూసివేస్తామని, ప్రత్యామ్నయ స్థలాలను చూస్తున్నామని ఆయన తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌటానా, ఖమ్మంనగర కార్యదర్శి ఎస్.కె. జానిమియా, సి.పి.ఐ జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, తాది వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోడ వీరన్న, తా నిర్మల గాదె లక్ష్మినారాయణ, కరకణాల బాబు, సోమయ్య, బానోత్ చందర్, బోగా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం...

### రామగుండం కమీషనరేట్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.... మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక.... పోలీస్ కమీషనర్ : ఎం శ్రీనివాస్ ఐపిఎస్....

పెద్దపల్లి,**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా రామగుండం: తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్




కమిషనరేట్ కార్యాలయములో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, ఐపిఎస్., (ఐజి) గారు, అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ....పెత్తందార్ల దురాగతాలను,ఆనాటి







నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు,




స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సురేంద్ర, ఇన్స్పెక్టర్ లు



రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్,మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది, మహిళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు...

### ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు....




పెద్దపల్లి, మంథని**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోలు శివ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని పూరష్కరించుకొని ఈ కార్యక్రమాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వీర వనిత చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం మాట్లాడుతూ భారతదేశానికి పర పీడన పాలన నుంచి విముక్తి కోసం స్వాతంత్ర్య పోరు సాగుతున్న రోజులు ఓవైపు నిజం నవాబు పాలనలో బాధలు భరించలేక నిజాం రజాకార్లను తుదముట్టించేందుకు మహోజ్వల వీర తెలంగాణ విప్లవ సాయిధ పోరాటం మరోవైపు భారతమాత విముక్తి కోసం యావత్ దేశం తెలంగాణ విముక్తి కోసం తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం ఒకే కోవకు చెందినవని తెలిపారు.భారతమాత విముక్తి పోరాటంలో




ఎందరో త్యాగధనులు,పురుషులు,స్త్రీలు,యువకులు అమరత్వం పొందితే నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు వీరోచిత పోరాటం చేసిన యువకుల నుంచి వృద్ధుల వరకు స్త్రీ పురుష భేదం లేకుండా నేలకొరిగిన అమరులున్నారు.ఆనాడు జరిగిన తెలంగాణ విముక్తి ఉద్యమంలో మెరిసిన అగ్ని కణమే వీరనారి చాకలి ఐలమ్మ. నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి పొందేందుకు సాగుతున్న పోరు ఐలమ్మ రాకతో భూమి కోసం, భుక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంగా రూపుదాల్చింది. తెలంగాణ సాయుధ పోరాటానికి దిశానిర్దేశం కల్పించి సాయుధ పోరాటాన్ని చరిత్రలో చిరస్థాయిగా నిలిపిన వీరవనిత ఐలమ్మ, వ్యవసాయక విప్లవం రగిలించిన అగ్నికణం చాకలి ఐలమ్మ స్త్రీ జాతికి ఆదర్శనీయమని, ఆమె జీవితం మహిళా లోకానికి మార్గదర్శకం ఆమె పోరాట స్ఫూర్తి, దేశ్ ముఖ్ ను ఎదిరించిన వైనం మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్స్,, వీకే రవి, నక్క నాగేంద్ర,మండల సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు...

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘనంగా జయంతి వేడుకలు....

### మండల అధ్యక్షులు :శంకర్ గౌడ్.... రజక సంఘం ఆధ్వర్యంలో.... చాకలి ఐలమ్మ ఘనంగా జయంతి వేడుకలు...

పెద్దపల్లి, మంథని**(నేటి శుభోదయ):** పెద్దపల్లి జిల్లా మంథని, చాకలి ఐలమ్మ 129 వ జయంతి వేడుకలను మంథని పట్టణం ప్రధాన కూడలి లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. చాకలి ఐలమ్మ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1895 వ సంవత్సరంలో జెన్మించారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రజక సంఘం నాయకులు గురువారం




వేరువేరుగా జరుపుకున్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు టిఆర్ఎస్ పార్టీ నేతలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రజక సంఘం నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వీర వనిత, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, భూమికోసం, భుక్తి కోసం, దేసుముక్ రాంచందర్ రెడ్డి మీద పోరాటం జరిపిందని, నాటి దొరల ఆగడాలకు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసిన దీరవనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, కాయితి సమ్మయ్య, ఆరెపల్లి కుమార్, గొబ్బూరి వంశీ, ఇర్ఫాన్, కనవేనా శ్రీనివాస్, ఆసిఫ్ ఖాన్, రజక సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, పోతరాజు సమ్మయ్య, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఆపర భగీరధుడు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్




### సాంఘిక సంక్షేమ హాస్టల్లో త్రాగునీరు ఏర్పాట్లు

వి.ఆర్.పురం ప్రతినిధి చింతూరు డివిజన్**(నేటి శుభోదయ):** సాంఘీక సంక్షేమ హాస్టల్లో త్రాగునీరు సమస్య జటిలంగా ఉండటంతో 200 మంది విద్యార్థులు ఉంటున్న వసతిగృహంలో నీటిసమస్య తీవ్రంగాఉంది. ఉన్నబోరు పూడిపోయి నీరు సక్రమంగా రాక విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవటానికి కూడా నీరు లేకుండా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో హాస్టల్ వార్డెన్ తాతాజీ,ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ను సంప్రదించి హాస్టల్ యొక్క పరిస్థితిని నీటి తీవ్రతను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.సమస్య తెలుసుకున్న జమాల్ ఖాన్, హాస్టల్ కు స్వయంగావెళ్లి పరిస్థితిని సమీక్షించటం జరిగింది. అనంతరం గురువారం జమాల్ ఖాన్,చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోరు వాహనాన్ని భద్రాచలం నుంచి తెప్పించి 100 అడుగుల బోరు స్వయంగా తానే ఉండి వేయించడం జరిగింది.బోరు వేస్తున్న విషయం స్థానిక ఎం.పీ.డీ.వో,రవికుమార్, తెలుసుకొని బోరు ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడినారు.ప్రభుత్వ ఉద్యోగి వార్డెన్ స్థాయి వ్యక్తి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను జమాల్ ఖాన్ దృష్టికి తీసుకువెళ్లి నందుకు నేడు 60 వేల రూపాయల వ్యయంతో మంచినీటి బోరు ఏర్పాటు చేయటం ఎంతో సంతోషకరమన్నారు.స్థానిక సమస్యలపై జమాల్ ఖాన్ ట్రస్ట్ ద్వారా!చేస్తున్నసేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ప్రజలు సమస్యలు చెప్పిన వెంటనే స్పందిస్తూ ప్రజల సౌకర్యాలను కల్పిస్తూ ప్రజలకు కలిగే సమస్యలను తనసమస్యలుగా భావించి తానేస్వయంగా వెళ్లి పరిస్థితిని గమనించి తమ సిబ్బంది ద్వారా ప్రజా సమస్యల పరిష్కరిస్తున్న వైద్యులు జమాల్ ఖాన్ సేవలు అభినందనీయమన్నారు.జమాల్ ఖాన్ మాట్లాడుతూ,విద్యార్థులు తల్లిదండ్రుల వారి కలలను తీర్చేందుకు కష్టపడి చదవాలని సూచించారు.క్రమశిక్షణతో మెలగాలని మంచినీరుల అందరికీ ఉపయోగపడేలా సమాజంలో నడుచుకోవాలని నీరుఎంత ముఖ్యమో, సమాజంలో యువత కూడా అంతే ప్రాముఖ్యత కలిగి ఉండాలని, నేటి యువకులే నాటి మంచి సంఘ నాయకులు అవుతారని మంచి పనులను అలవాటు చేసుకుంటూ చెడు పనులకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడేలా తయారవ్వాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లాపరిషత్ పాఠశాల ఆవరణలో వరద ముంపు గురై గత సంవత్సరం పాడైన బోర్ ను కూడా 6000 రూపాయల వ్యయంతో ప్రెస్సింగ్ చేయడం జరిగింది. హాస్టల్ విద్యార్థుల త్రాగునీటిసమస్యను పరిష్కరించినందుకుగాను జమాల్ ఖాన్ను విద్యార్థులు హాస్టల్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ట్రస్ట్ కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్,పంచాయతీ కార్యదర్శి ప్రసాద్,ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్,నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి

### తలకొండపల్లి మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



తలకొండపల్లి(నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో బీజేవైఎం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు. నిర్వహించడం జరిగింది. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళ్లు అర్పించడం జరిగింది,బిజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్, మాజీ ఉప సర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారు.నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి చాకలి ఐలమ్మ.ఇక ముందు కూడా ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజల పక్షాన పోరాడుతాం అన్నారు.కార్యక్రమం అనంతరం జయంతి సందర్భంగా మిఠాలు, పళ్ళు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సింగిల్ విండో డైరెక్టర్ పోతుగంటి యాదయ్య, బీజేపీ నాయకులు శాంతకుమారి యాదయ్య, కిసాన్ మోర్చా నాయకులు పద్మ గణేష్ గారు,చెన్నయ్య , కృష్ణ, యువమోర్చ నాయకులు కిరణ్, మహేష్, శ్రవణ్, తరుణ్, రవి, రాజు, రవీందర్, సంతోష్, మల్లి కార్జున్, వీరేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జనసేన ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి, మౌన దీక్ష



హైదరాబాద్, కూకట్‌పల్లి, (నేటి శుభోదయ): (సాధనాల వీరేంద్ర): తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డు ప్రసాదంలో గత ఏపీ ప్రభుత్వంలో జరిగిన కల్తీ విషయమై సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా తెలంగాణ రాష్ట్ర నాయకత్వం తరపున పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్ష సెప్టెంబర్ 26 కు 5రోజులు కావస్తున్న సందర్భంగా వారికి మద్దతుగ గురువారం ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం టీటీడీ హిమాయత్ నగర్ దేవాలయంలో రాష్ట్ర ఇంచార్జ్ వేమూరి శంకర్ గౌడ్ , గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాధారం రాజలింగం , ఆధ్వర్యంలో ఆలయ శుద్ధి, మౌన దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళ విభాగం చైర్మన్ మండపాక కావ్య , గ్రేటర్ నాయకులు దామోదర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి ఆర్ కె సాగర్ , ఉప్పల్ ఇంచార్జ్ నిహారిక , కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్ వేములు కార్తీక్, పటాన్చెరు నియోజకవర్గం యడమ రాజేష్, శేర్లింగంపల్లి ఇంచార్జ్ మాధవరెడ్డి, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ సతీష్, సురేష్ రెడ్డి తెలంగాణ జిల్లా వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు, గ్రేటర్ నాయకులు, జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువులో రాణించాలి...

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ...

### టెన్త్ లో ప్రథమ ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన వారికి ప్రైజ్ మనీ.....

### చేగుమ్మ ఉన్నత పాఠశాలకు శ్రీదేవి ఆసుపత్రి ఔదార్యం



ఖమ్మం(నేటి శుభోదయ): కూసుమంచి, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ చదువులలో రాణించాలని లయన్స్ క్లబ్ ఖమ్మం అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, రీజనల్ చైర్పర్సన్ డిపిసి రావులు అన్నారు. మండల పరిధిలోని చేగుమ్మ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో గురువారం విద్యార్థులకు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ఆయన సతీమణి శ్రీదేవి హాస్పిటల్ అధినేత డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి 37వేల రూపాయల ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు 125 మందికి డైరీలు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ చూసి రాత పుస్తకాలు, నోట్స్ లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో రోజురోజుకు పోటీ తత్వం పెరుగుతుందని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆ పోటీలో మరింతగా రాణించాలని కోరారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ శ్రేణులలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రైజ్ మనీ ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం శ్రీదేవి హాస్పిటల్ అధినేత బొల్లికొండ శ్రీదేవి, ఖమ్మం లయన్స్ క్లబ్ సెక్రెటరీ శ్రీరామ్, ట్రెజరర్ గోవిందరావు, లయన్స్ క్లబ్ సభ్యులు విశ్వేశ్వరరావు, డి నాగేశ్వరరావు, టి హుస్సేన్ వెంకయ్య, ఎన్ శ్రీనివాసరావు గారు, రిటైర్డ్ ఎమ్మార్వో బొల్లికొండ దర్గయ్య, కుసుమంచి మండల విద్యాశాఖ అధికారి వీరస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.రాధాకృష్ణ, ఏ ఏ పి సి చైర్మన్ వి.తిరుపమ్మ, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కే సురేష్, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జీతాలు రాక ఇబ్బంది పడుతున్నా.....

### పార్ట్ టైం ఉపాధ్యాయులు......ప్రిన్సిపాల్ శ్రీనాథ్ కు వినతి పత్రం.........




పెద్దపల్లి జిల్లా మంథని (నేటి శుభోదయ): గత రెండు నెలలుగా జీతాలు రాక ఇబ్బంది పడుతున్నామని మంథని పట్టణానికి చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల పార్ట్ టైం ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ శ్రీనాథ్ కు వినతిపత్రం సమర్పించారు. ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకువెళ్లి తమకు న్యాయం చేయవలసిందిగా వారు వేడుకున్నారు. రాష్ట్ర మొత్తం గత కొన్ని పాఠశాలలో మూడు నెలలు, మరి కొన్ని పాఠశాలలో రెండు నెలలుగా పార్ట్ టైం ఉపాధ్యాయులకు జీతాలు లేక వారి కుటుంబాలు అగమ్య గోచరంగా ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా పార్ట్ టైం టీచర్లకు జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని వారు వినతిపత్రంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్ట్ టైం ఉపాధ్యాయులు పున్నం, అరవింద్, రమేష్, శ్రావణ్ కుమార్, రాజేష్, రమేష్, రాజమౌళి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, అనిత, లింగయ్య, ఆనంద్, రవీందర్, కార్తీక్, సదవలి, తదితరులు పాల్గొన్నారు

# గీత కార్మికుల 2వ విడత కాటమయ్య రక్షా కవచ్

## శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు జారె ఆదినారాయణ

దమ్మపేట (నేటి శుభోదయ): దమ్మపేట గీత కార్మిక సొసైటీకి చెందిన 26 మందికి అశ్వారావుపేట పట్టణంలో ప్రొహిబిషన్ - ఆబ్కారి శాఖ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్యర్యంలో తెలంగాణ రాష్ట్ర కాటమయ్య రక్ష కవచ్ కోఆర్డినేటర్ ఆలూరి కోటయ్య, గుణగంటి కృష్ణ, ఆబ్బగాని కొటయ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అశ్వారావుపేట పట్టణంలో





గల గోకుల బంధం లో గల తాటి వనాలలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిణి విజయలక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ పాయం నాగరాజు, అట్టం లక్ష్మణరావు అబ్కారీ %డ% ఎక్సైజ్ అశ్వారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ కే.రాజేశ్వరరావు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులు చెట్లు ఎక్కి దిగే క్రమంలో జరుగు ప్రమాదాల నివారణ కొరకు కాటమయ్య రక్షా కవచ్ సేఫ్టీ మోకు ని తయారు చేపించింది అని, ఈ సేఫ్టీ మోకు ఉపయోగించడం వలన తాటిచెట్టు ఎక్కిన గీత కార్మికుడికి గుండెపోటు, కళ్ళు తిరిగిన, పక్షవాతం వచ్చిన, మూర్చ వచ్చిన పడిపోయే పరిస్థితి ఏర్పడినప్పుడు గీత కార్మికుడిని కింద పడకుండా 3200 కేజీల బరువు ఆపేగల సేఫ్టీ బెల్టు, తాడు ద్వారా గీత కార్మికులని కాపాడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట గీత కార్మిక సొసైటీ ప్రెసిడెంట్ బంధం చెన్నారావు, సభ్యులు పానుగంటి రామారావు, పర్సా నాగయ్య, మట్టా సత్యనారాయణ, కొనకళ్ళ సత్యనారాయణ, యార్లగడ్డ ఆంజనేయులు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, కట్టా ప్రసాద్, యార్లగడ్డ కొండలరావు, యార్లగడ్డ ఏసుబాబు, పానుగంటి ఆదినారాయణ, పానుగంటి నారాయణస్వామి, కాసగాని సూరి, కొనకళ్ళ సురేష్, అశ్వారావుపేట గీత కార్మిక సొసైటీ సభ్యులు, ఎక్సైజ్ కానిస్టేబులు తదితరులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

### కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు గో మహా పాదయాత్ర. బేతి తిరుమలరావు

### -టి.వి.పుల్లం రాజు

ఖమ్మం(నేటి శుభోదయ): గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఉప్పెనగ సాగనున్న గో మహాపాదయాత్రను జయప్రదం చేయాలని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ జాతీయ ప్రధాన కార్యదర్శి బేతి తిరుమలరావు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టివి పుల్లంరాజు ఒక ప్రకటనలో కోరారు. గోవధను నిర్మూలించాలని, కలుషితమవుతున్న భూభాగాన్ని కాపాడుకోవాలని బాలకృష్ణ గురుస్వామి , చేపట్టిన గో మహాపాదయాత్రకు హిందూ బంధువులందరూ చేయూతనివ్వాలని కోరారు. పంతొమ్మిది వందల దెబ్బయినాలుగు వ సంవత్సరం సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ శ్రీకృష్ణ జన్మాష్టమి రోజు భాగ్యనగరంలోని తారావతి - నరసింహ పుణ్య దంపతులకు జన్మించిన బాలకృష్ణుడు ముప్పది రెండు సంవత్సరాలుగా హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి దీక్ష తీసుకుంటూ రాష్ట్రంలో వేల సంఖ్యలో శిష్యుల అభిమానాన్ని చూడగలరు. సనాతన ధర్మానికి కేంద్రమైన భారతదేశం శ్రీరాముడు నడయాడిన దేశం. శ్రీకృష్ణ పరమాత్ముడు పరశురాముడు లాంటి దేవతామూర్తులు పరిపాలించిన భరత భూమిపై గోవధను చూసి



భరించలేక రెండూవేల ఇరువైఒకట వ సంవత్సరంలో గో సంరక్షణ ఫౌండేషన్ స్థాపించి అనేక మార్లు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. హైదరాబాదు నుండి శబరిమలకు పన్నెండు సార్లు, తిరుపతికి ఆరుసార్లు, శ్రీశైలం మూడుసార్లు, అరుణాచలం షిరిడి ఢిల్లీలకు ఒక్కొక్క పర్యాయము పాదయాత్ర చేశారు. బాలకృష్ణ గురు స్వామి వారి బృందం సభ్యులు దృఢ సంకల్పంతో చేపట్టిన గో మహాపాదయాత్ర సెప్టెంబర్ ఇరువై ఏడవ వ తేదీ శుక్రవారం ఉదయం కాశ్మీర్లోని శ్రీనగర్ ఆదిశంకరాచార్య మందిరంలో హోమం నిర్వహించి లాల్ చౌక్ నుండి ప్రారంభించి కన్యాకుమారి వరకు పద్నాలుగు రాష్ట్రాల గుండా నాలుగు వేల తొమ్మిది వందల కిలోమీటర్ల దూరం ఆరు నెలల పాటు నిర్వహించే ఈ పాదయాత్రలో గోవు యొక్క ప్రాముఖ్యత, భూమిలో కలుస్తున్నఅనేక వ్యర్థాల వల్ల కలుషితం అవ్వడం వల్ల వచ్చే ఇబ్బందులను తెలియజేస్తూ హిందూజాతి యావత్తును ఒక తాటిపైకి తెచ్చే ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందువు ఒక సైనికుడిలా కలిసి రావాలని, గ్రామ గ్రామాన స్వామి వారి బృందానికి స్వాగత సుమాంజలు తెలుపుతూ నీ రాజనాలు అందించాలని కోరారు. భగవత్ బంధువులందరూ పాదయాత్ర వెంబటి పది అడుగులు వేసి హిందూజాతి మొత్తం ప్రళయంలా కదిలి వస్తుందన్నట్లు గా కదిలి రావాలని భారత జాతీయ ప్రభుత్వం హిందువుల ఐక్యతను గుర్తించే విధంగా రాజకీయాలకతీతంగా బాలకృష్ణ గురుస్వామి చేపట్టిన మహా యజ్ఞంలో భాగస్వాములై గోవును జాతీయ జంతువుగా ప్రకటించేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగించాలనికోరారు.

# ఖమ్మంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవాలు....

ఖమ్మం(నేటి శుభోదయ): ,తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమి కోసం భుక్తి కోసం పోరాటం చేసిన మహా వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా ఖమ్మంలోనే గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్నటువంటి ఐలమ్మ విగ్రహం వద్ద జరిపారు ఈ జయంతి కార్యక్రమానికి బీసీ కార్పొరేషన్ ఈడీ గుడికందుల జ్యోతి, అధ్యక్షత వహించారు ,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్





ముజిమిల్ ఖాన్ హాజరై ఐలమ్మ ,విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, వీరితోపాటుజ్యోతి , రజక వృత్తిదారుల సంఘంఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షుడు సత్తెనపల్లిశ్రీను పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ , జ్యోతి , మాట్లాడుతూ ఐలమ్మ తెలంగాణ రాష్ట్రం పేరుని ప్రపంచానికే తెలియజేసిన గొప్ప నాయకురాలని ఆమె తెలంగాణ ప్రజలందరికీ ఆదర్శమూర్తి అని ఆమె చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని అన్యాయాన్ని ఎదిరించి న్యాయం కోసం పనిచేయాలన్నారు. రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఐలమ్మనిరుపేద కుటుంబంలో పుట్టిన ఐలమ్మ కులవృత్తి చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ తమ వృత్తి వల్ల కుటుంబ పోషణ ఇబ్బందులై వ్యవసాయ భూమి కౌలుకి తీసుకొని చేస్తుంటే అది నచ్చని



కొండలరావు దొర ఐలమ్మ వ్యవసాయం చేయడానికి వీలులేదని తమ ఇంట్లో వెట్టి చెయ్యాలని దొరలు ఆమెను చాలా ఇబ్బంది చేశారు అయినా ఆమె ఏం మాత్రం భయపడకుండా దొరలను తరిమికొట్టి దున్నేవాడిదే భూమి అనే నినాదంతో నిజాం సైన్యం పై ధరలపైఅని కమ్యూనిస్టు నాయకుల సహకారంతో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన ఘనత చాకలి ఐలమ్మ ది అని అన్నారపు అన్నారు ముఖ్యమంత్రి . కోటి మహిళా యూనివర్సిటీకి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. అదేవిధంగా ఐలమ్మ పుట్టిన జనగామ జిల్లా కు చాకలి ఐలమ్మ జిల్లా అని నామకరణం చేయాలన్నారు. అదేవిధంగా రజకులపై రాష్ట్రంలో దాడులు దౌర్జన్యాలు జరుగుతున్న నేపథ్యంలో రజకులకు రక్షణ చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు హైదరాబాదులోనే ట్యాంక్బండ్పై ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దొనకొండ ముత్తయ్య జిల్లా నాయకులు పావురాల అనంత రాము లు. కుమ్మరి కుంట్ల వెంకటేశ్వర్లు. పగిళ్ల సైదులు. నేరెళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

### ఖిల్లా పై శరవేగంగా రోప్ వే నిర్మాణం పనులు

### పాలేరు, వైరా రిజర్వాయర్లలో బోటింగ్ రిక్రియేషన్

### దక్షణా అయోధ్య భద్రాద్రికి ఆధ్యాత్మిక శోభ

### పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి తుమ్మల

# పర్యాటక గుమ్మంగా ఖమ్మం ఖిల్లా

ఖమ్మం(నేటి శుభోదయ): ఉమ్మడి ఖమ్మం జిల్లాను పర్యాటక గుమ్మంగా తీర్చిదిద్దుతామని, ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకొచ్చేలా కిల్లా అభివృద్ధి చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం సెక్రటేరియట్ లో పర్యాటక అభివృద్ధిపై, ఖమ్మం జిల్లాలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనులపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై రోప్ వే నిర్మాణ పనులు శరవేగంగా చేపట్టాలన్నారు.రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ దగ్గర పార్కింగ్ కోసం, యంత్రాల తరలింపు కోసం స్థలం విశాలంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లోయర్ పాయింట్ నిర్మాణానికి లకారం చెరువు పరిసర ప్రాంతం అనువుగా ఉంటుందని , ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. టూరిజం హబ్ గా ఖమ్మం ఖిల్లా ను మార్చాలన్నారు. నిధులను సమకూర్చే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు, హోటళ్ల నిర్మాణాలు, వాటర్ ఫాల్స్, హాళ్ళ నిర్మాణం రెండో దశలో



చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ ,ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దక్షిణ అయోధ్య భద్రాద్రి లో ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు అభివృద్ధి వస్తువుల కల్పనకు కృషి చేస్తామన్నారు ఖమ్మం జిల్లాలో టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వైజ్ఞానిక యాత్రలకు శ్రీకారం చుడుతామన్నారు. నేలకొండపల్లి బౌద్ధ స్తూపం భక్త రామదాసు ధ్యాన మందిరం, కుసుమంచి శివాలయం టూరిజం సర్యూట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. టూరిజం కార్పోరేషన్ ఎండి మాట్లాడుతూ, రోప్ వే పనులకు సంబంధించి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. వాటి నిర్మాణ పనులు చేపట్టడానికి ఈ రంగములో పేరెన్నికగన్న సంస్థలను సంప్రదించడం జరిగిందన్నారు.

## సింగరేణి నర్సరీ, ఓ.బీ, సులబ్ కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

### ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): సింగరేణిలో పనిచేస్తున్న నర్సరీ, ఓబి, సులబ్, కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. ప్రకటించిన లాభాలలో సులబ్, నర్సరీ, ఓ.బి, లలో పనిచేసే ఓవర్ బర్డెన్ కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల వాట చెల్లించాలని డైరెక్టర్ (పా) వెంకటేశ్వరరావు కు మెమొరండం ఇవ్వడం జరిగిందన్నారు.2023 - 24 వార్షిక లాభాలలో కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చెల్లించాలానే నిర్ణయం ఆహ్వానించదగ్గదె అయినప్పటికీ సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న అన్ని రకాల కాంట్రాక్ట్ కార్మికులతో పాటు సులబ్ కార్మికులు నిత్యం దుర్గంధం వేదజల్లే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్నారని, పర్మనెంట్ కార్మికుల కుటుంబాలకు,బస్తీలో నివసిస్తున్న ప్రజలకు కార్మికులకు సేవలు అందిస్తున్నారు, నర్సరీ కార్మికులు మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ రోజులలో పర్యావరణం అనేది చాలా ముఖ్యమైన అంశం, అలాగే ఓ.బి కార్మికులు బొగ్గును వెలికితీయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నరు.కనుక ఈ కార్మికులకు కూడా లాభాల్లో వాటా ఇవ్వాలని డైరెక్టర్ పా గారికి కార్మికుల కష్టాలను వివరించడంజరిగిందన్నారు.

## హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాని జయప్రదం చేయండి

### ఈ నరేష్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఐఎఫ్టియు




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి(**నేటి శుభోదయ**): నాలుగు లేబర్ కోడ్ లు,మూడు నేర చట్టాల సవరణ రద్దు కై,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,స్కీం కార్మికులకు కనీస వేతనం 26.000 వేలు ఇవ్వాలని,అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కై ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా 2. ఐ ఎఫ్ టీ యు ల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరాపార్క్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు ఆర్జీ వన్ సి ఎస్ పి రైల్వే డిపార్ట్మెంట్ ఆఫీస్ వద్ద ఐ ఎఫ్ టీ యు ఆధ్వర్యంలో మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా అధ్యక్షులు ఈ నరేష్. మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలు గా కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తుందని స్వదేశీ జాతీయత దేశభక్తి పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ఆస్తులను సహజ వనరులను ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అమ్మి వారి ఆస్తులు సంపదను పెంచుతుందని అందులో భాగంగానే కార్మిక హక్కులను కాల రాస్తూ ప్రభుత్వ సంస్థలు అన్నిటిని కార్పొరేట్ శక్తులైన ఆదాని,అంబానీ లకు తాకట్టు పెడుతుందని ఆయన అన్నారు. కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను 44 లేబర్ చట్టాలను రద్దుచేసి వాటి స్థానం లో నాలుగు లేబర్ కోడులు గా తీసుకొచ్చి కార్మిక హక్కులను బడ పెట్టుబడిదారులకు తాకట్టు పెట్టింది అన్నారు. అలాగే మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి న్యాయ అధికారులకు న్యాయాధికారులు తగ్గించి, పోలీసు వ్యవస్థకు అధికారాల పెంచిందని దీనితో ఏ పరిశ్రమలో కూడా అడిగే హక్కు లేకుండా చేయడం కోసమే ఈ నల్ల చట్టాలను తీసుకొచ్చిందని అందులో భాగంగా ప్రశ్నించే సంఘ నాయకుల పై పిడి,ఉపా లాంటి కేసులు నమోదు చేస్తుందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల అందరికీ "హై పవర్ కమిటీ" వేతనాలు అమలు చేయాలని సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ లాభాల్లో వాటా వర్తింపజేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కై ఈ నెల 30న హైదరాబాదు లో ఇందిరా పార్క్ వద్ద జరిగే భారీ ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు నాయకులు ఎడ్ల రవికుమార్,ఎన్ రాజేందర్,జి రాజు, కిష్టయ్య, చిన్నయ్య,వెంకటేష్, గాజుల రమేష్, ఎస్ క్రిష్ణ, శివశంకర్, మధు, కనుకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమ విది విధానాల పై సమీక్ష నిర్వహించిన ఆర్.జి-3, జి.ఎం



పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో అక్టోబర్ 02 నుండి 31 వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమ విదివిధానాల పై గురువారం జి.ఎం కార్యలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు సంభందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ శుభ్రపరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడవేయడం, సరియైన పద్దతులలో రికార్డులను బద్రపరచడం, తదితర అంశాల పై కార్యక్రమం నిర్వచించడం జరుగు తుందని, స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమములో సెప్టెంబర్ 16 నుండి 30 సెప్టెంబర్ తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి బద్రపర్చవలసిన పని స్థలాలను, ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం, 02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేది వరకు గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం, క్లీనింగ్ ముందు మరియు తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ బద్రపరచాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలు సలహాలు,సూచించనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, ప్రాజెక్ట్ అధికారి సీహెచ్.వెంకటరమణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ విభాగాధిపతి రాజేంద్ర ప్రసాద్, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, అటవి విభాగాధిపతి బి.కళ్యాణ్, ఐటి అధికారిని ఆర్. రాజేశ్వరి తో పాటు ఇతర విభాగాల అధిపతులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుంగ్ ఫూ, కరాటే, తైత్వాండ్ పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధన**

**జాతీయస్థాయి కరాటే - కుంగ్ ఫూ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (**నేటి శుభోదయ**): జాతీయ కుంగ్ ఫూ, కరాటే, తైత్వాండ్ పోటీలలో జిల్లా విద్యార్థినులు అద్భుత ప్రదర్శన కనబరిచారని వీరికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్లో జాతీయస్థాయి ఛాంపియన్షిప్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సెప్టెంబర్-22న హైదరాబాద్ లోని యూసఫ్ గూడ లో చీఫ్ ఆర్గనైజర్ సింధు తపస్వి ఇంటర్నేషనల్ క్రీడాకారిణి ఆధ్వర్యంలో జరిగిన మొదటి జాతీయ స్థాయి కుంగ్ ఫూ - కరాటే ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని అన్నారు.జాతీయ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి జిల్లా లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నుండి 24 మంది బాలికలు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. వివిధ కేటగిరీలలో బాలికలు 20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించారని అన్నారు.జాతీయ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థినులను కలెక్టర్ అభినందించారు. విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, తైత్వాండ్ పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే లెజెండ్ హీరో సుమన్ తల్వార్, మంకీ ఫిస్ట్ కుంగ్ ఫు మాస్టర్ జి. సతీష్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (**నేటి శుభోదయ**): వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ చాకలి ఐలమ్మ చిత్ర పటానికి



పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలుగా, భూమి, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనిల్ కుమార్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గంగాపురి సమీపంలో ఇసుక లారీ బోల్తా




మంథని: పెద్దపల్లి,(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధి, గంగపురి గ్రామ సమీపంలోని రైస్ మిల్లు దగ్గర గురువారం సాయంత్రం రోజున ఇసుక లారీ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. 7అడవి సోమన పల్లి నుండి కరీంనగర్ కు ఇసుక లోడుతో వెళ్తున్న లారీ గంగాపూరి సమీపంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న తాడి చెట్టును ఢీ కొట్టి బోల్తా పడింది,డ్రైవర్ మద్యం మత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న స్థానికులు,తోటి లారీ డ్రైవర్లు... క్యాబిన్లో చిక్కుకున్న లారీ డ్రైవర్ ను బయటకు తీశారు. అదృష్టవసత్తు లారీ డ్రైవర్ కు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకు న్నారు..

## ముత్తారం తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీవో



ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): ముత్తారం, మండలం తహాశీల్దార్ కార్యాలయాన్ని మంథని ఆర్డీవో హనుమానాయక్ సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు గ్రీన్ఫీల్డు హైవే కింద పోతున్న భూములకు 76 శాతం డబ్బులు మొదటి విడితగా ముట్టాయని అన్నారు. ఇంకా 24 శాతం పెండింగ్లో ఉన్నాయన్నారు. మండలంలో ఓటర్ జాబితో బాగంగా ఇంటింటికి సర్వే 99శాతం పూర్తి చేశారని అన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, సర్టిఫికెట్స్ సంబందించిన ధరకాస్తులూ ఎలాంటి పెండింగ్లు లేవన్నారు. అనంతరం బిఎల్ఎలకు కిట్లు అందించారు. అధికారులకు తగు సలహాలు, సూచనలు తెలిపారు. ఇక్కడ తహాశీల్దార్ సుమన్, సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, గిర్దావర్ శ్రీధర్, సిబ్బంది పాల్గోన్నారు.

## సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్

పెద్దపల్లి జిల్లా ప్రతినిది(**నేటి శుభోదయ**): సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్ అన్నారు. లోక్ అదాలత్ నిర్వహణ పై జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి.హేమంత్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే.స్వప్న రాణి తో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, సెప్టెంబర్ 28న జిల్లా లో వున్నా అన్ని కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుంది తెలిపారు. లోక్ అథాలత్ అవకాశాన్ని ప్రతి కక్షిదారుడు వినియోదించుకోవాలని, కక్షీ దారులు తమ తమ కేసు లను రాజీ మార్గం ద్వారా రాజీ చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, ఇన్సూరెన్స్ న్యాయవాదులు లోక్ అదాలత్ లో కేసు ల రాజీకి తమ వంతు సహకారమును అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ లోక్ అదాలత్ లో పోలీస్ కేసులు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎలక్ట్రిసిటీ అథారిటీ కి సంబందించిన కేసులు, మనీ రికవరీ కేసులు, ఇతర సివిల్ కేసులు, మున్సిపాలిటీ కి సంబందించిన కేసులను కూడా రాజీ మార్గం ద్వారా రాజీ చేసుకోవచ్చని తెలిపినారు. మన జిల్లాలో ఇప్పటివరకు జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో సుమారు 1400 కేసులను రాజి మార్గం ద్వారా పరిష్కరించారని తెలిపినారు. సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం



కేశంపేట (**నేటి శుభోదయ**): నిజాం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల పోరాటం చేసి రజాకర్లను గడగడలాడించిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. గురువారం 129 వ జయంతిని మండల రజక సంఘం అధ్యక్షుడు వెంకటపురం రాములు ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ నాడు భూస్వాములు చేస్తున్న అరాచకాలపై తిరుగుబాటు చేసి దున్నేవాడిదే భూమి అని లేవనెత్తిన వీరనారన్నారు. తెలంగాణలో రజాకర్ల చేపడుతున్న అరాచకాలను తిరుగుబాటు చేసి అణిచివేసిన ఆమె ధైర్యాలను కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్,లాలయ్య,రాములు, రవి, శంకరయ్య, నరసింహులు గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): ఐటి శాఖ మంత్రి దుద్దీల్ల శ్రీదర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన బి ఆర్ ఎస్ నాయకుడు మేంగని తిరుపతి, హరిపూర్ గ్రామానికి చేందినా తిరుపతి కాంగ్రెస్ పార్టీ లో క్రీయశీలక కార్యకర్తగా మండల అదికార ప్రతినిదిగా సింగల్ విండో డైరెక్టర్ గా పని చేసారు. అనంతరం బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడటం తో ఆ పార్టీలో చేరారు. గురువారం మంత్రి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ లో చేరగా కండువ కప్పి పార్టీ లోకి అహ్వనించారు. ఈ కార్యక్రమంలో మద్దేల రాజయ్య, యారా రాజయ్య, తదితరులున్నారు.

## గోదావరిఖనిలో జరిగే మాల ఉద్యోగుల ఆత్మగౌరవ సదస్సు జయప్రదం చేయండి



ముత్తారం మండల ప్రతినిధి(**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో మాల జాతి భవిష్యత్తు విద్యార్థులు, విద్య మరియు మాల జాతికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలి అంటే కలిసి నడవక తప్పదు అని పెద్దపల్లి మాల ఉద్యోగుల సంఘం కలిసి జాతిని ఐక్యత చేయాలనీ మాల జాతి పట్ల ఐక్యత కార్యక్రమం దిశగా ఈ నెల 29 నాడు గోదావరిఖనిలో జరిగే మాల ఉద్యోగ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలనీ కోరడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు దానియల్ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి పండుగ భాను తేజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాల కులస్తులు తాండ్ర మల్లేష్, దుబాసి. సాంబయ్య, తాండ్ర మధుకర్, భోగం శ్రీనివాస్ , మదాసి రమేష్, సది , మాదసి రాయమల్లు, తాండ్ర ఓదెలు. బందెల కుమార్,భోగం నితిన్, రాజశేఖర్ బన్నీ,తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ద్విచక్ర వాహనం



ముత్తారం మండల ప్రతినిధి,(**నేటి శుభోదయ**): కమాన్ పూర్ గ్రామానికి చెందిన రాజు ముత్తారం మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ లో విధులు నిర్వహిస్తున్నాడు తన విధులు నిర్వహించుకొని స్వగృహానికి వెళ్తున్న సమయంలో మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే విధులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ సిబ్బంది గాయపడ్డ వ్యక్తిని ప్రవేట్ ఆటోలో ముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం గోదావరిఖని ఆస్పత్రికి తరలించారు.

## స్నేహితుల పరామర్శ



ముత్తారం మండల ప్రతినిది(**నేటి శుభోదయ**): ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డకు చెందిన పారుపాటీ వీరారెడ్డి, దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి ల తల్లి రాధమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుమారులతో కలిసి చదువుకున్న స్నేహితులు గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## పెద్దపల్లి లో ఉచిత కంటివైద్య శిబిరం...




పెద్దపల్లి జిల్లా (**నేటి శుభోదయ**): పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల లయన్స్ విజన్ సెంటర్ సవేరా ఆప్టికల్స్ లో లయన్స్ క్లబ్ విజన్ కేర్ ఆధ్వర్యంలో కార్యదర్శి మరియు అఫ్తాల్మిక్ ఆఫీసర్ ఎల్ ఎన్ .అబ్దుల్ వాసే సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం అత్యాధునిక పరికరాలతో ప్రతి గురువారం విజయవంతంగా నిర్వహిస్తున్నామని క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 జి ఐ స్క్రీనింగ్ క్యాంప్స్ డిస్ట్రిక్ట్ కమిటీ ఛైర్మన్ ఎల్ ఎన్ .పూదరి దత్తాగౌడ్ తెలిపారు.కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి లయన్స్ క్లబ్ ఇంటర్నేషన్ 320 జి ఛార్టర్డ్ గవర్నర్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి వైస్ ఛైర్మన్ ఎల్ ఎన్ .చిదుర సురేష్ సహకారంతో లయన్స్ కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్ లో నిర్వహిస్తామన్నారు.



# అగ్ని వీర్ వాయు నియామకాల ద్వారా దేశం కోసం పని చేయాలి

## జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన



ముత్తారం మండల ప్రతినిధి,**(నేటి శుభోదయ):** అగ్ని వీర్ వాయు నియామకాల ద్వారా దేశం కోసం పని చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్వరూప గార్డెన్ లో ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన భారత త్రివిధ



దళాల్లో కీలకమైన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ 'అగ్ని వీర్ వాయు' నియమకాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అగ్ని వీర్ వాయు నియామకాల పై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వివిధ దేశాల యువత దేశ రక్షణ రంగంలో ముందుకు వచ్చి పని చేస్తున్నారని, మన దేశం కోసం పనిచేసే అవకాశం విద్యార్థులుఉపయోగించుకోవాలని, వాయుసేన రంగంలో ఉద్యోగాల పట్ల అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్స్ ఎన్. సందీప్, ఎస్.కె. జైనా (ఎన్.సి.ఓ) లు మాట్లాడుతూ ఇంటర్, డిప్లమా, అర్హతలు, దరఖాస్తు చేసుకొనే విధానం, దేశ సేవలో పాలుపంచుకునే అవకాశాలు, ఎయిర్ ఫోర్సులో కెరీర్ అవకాశాలు, ఎంపిక విధానం, ప్రిపరేషన్ తదితర వివరాలు, ఇంటర్మీడియట్లో సైన్స్, నాన్ సైన్స్ సబ్జెక్టుల వారు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్స్ పి మైత్రేయి, ఎన్. రామచంద్రారెడ్డి, జి. రవీందర్ రెడ్డి, వివిధ కళాశాలల అధ్యాపకులు, వెయ్యి మంది పైగా ఇంటర్ డిగ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏపీలో ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్టే స్టేషన్





విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఆంధ్ర ప్రదేశ్ లో ఉద్యోగాలు, మ్యారేజ్ బ్యూరోల ముసుగు లో మానవ అక్రమ రవాణా జరుగుతోందని హెూంమంత్రి అనిత అన్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్ పై జాతీయస్థాయిలో నిర్వహించిన సదస్సులో హెూమ్ మంత్రి మాట్లాడుతూ వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని, అందుకే ప్రతి జిల్లాలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఏపీలో ప్రభుత్వ లిక్కర్ షాపుల రద్దుకు ఆర్డినెన్స్



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో ప్రభుత్వ మద్యం షాపులను రద్దు చేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. దీంతోపాటు రిటైల్ లిక్కర్ షాపులకు అనుమతి ఇస్తూ చట్ట సవరణ చేసింది. వైసీపీ సర్కార్ మద్యం షాపులను ప్రభుత్వ పరం చేసిన విషయం తెలిసిందే.**

# ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే "రెడ్ బుక్" అమలు ప్రారంభమైంది



## ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి శిక్ష తప్పదు

విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** చట్టాన్ని అతిక్రమించి తప్పు చేసిన వారిని వదిలేది లేదు ఇందులో భాగంగా ఐపీఎస్ లు కూడా సస్పెండ్ అయ్యారు రైట్ ప్లేస్ లో రైట్ పర్సన్ ఉండాలన్నదే మా ప్రభుత్వ అభిమతం అని మంత్రి నారా లోకేష్ అన్నారు..

# సీసీఎంబి ని సందర్శించిన

## గాయత్రీ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు





పెద్దపల్లి జిల్లా ప్రతినిది**(నేటి శుభోదయ):** గాయత్రి జూనియర్ మరియు డిగ్రీ విద్యార్థులు గురువారం సీసీఎంబి ( సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ బయాలజీ )హబ్సిగూడ హైదరాబాద్ ఓపెనింగ్ డే సందర్భంగా లైఫ్ సైన్స్ విద్యార్థులు సందర్శించారు. దీనిలో భాగంగా విద్యార్థులు డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్, డిఎన్ఏ సిక్వ్యాన్సింగ్, జినోమిక్స్ ,మ్యుటేషన్స్ మరియు స్పెక్ట్రాస్కోపీ ఈ పరిశోధనల గురించి అవగాహన పొందారు. గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఇట్టి సందర్శనాలు చేయడం వలన విద్యార్థులలో నైపుణ్యత, సృజనాత్మకత పెరుగుతుందని తెలియజేశారు. అధ్యాపకులు రాజు, ఆమని,స్పందన మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ ఎమ్మెల్యే మీ ఇంటికి



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడవ విడత మంజూరు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా వారి గృహలకు వెళ్లి చెక్ లను అందించిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు కక్కిరాల రమేష్, చిన్నంశెట్టి యుగంధర్, చిట్టిబాబు,గోపి, నరేష్,మల్లేశ్వరావు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# రూ.లక్ష కోట్ల మైలురాయి మా టార్గెట్: ఎస్ బీఐ ఛైర్మన్




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** దేశంలో రూ.లక్ష కోట్ల నికర లాభాన్ని సాధించిన తొలిబ్యాంకుగా ఉండటమే తమ లక్ష్యమని ఎస్ బీఐ ఛైర్మన్ సీఎస్ శెట్టి పేర్కొన్నారు. వచ్చే 3-5 ఏళ్లలో ఆ మైలురాయిని చేరుకుంటుందని ధీమా వ్యక్తంచేశారు. 2023-24లో 21.59 శాతం వృద్ధితో రూ. 61,077 కోట్ల నికర లాభాన్ని ఎస్ బీఐ నమోదు చేసింది. దీంతో లాభాలు, మార్కెట్ క్యాపిటలైజేషన్తో సమానంగా కస్టమర్ సెంట్రిసిటీకి ప్రాధాన్యత ఇస్తామన్నారు.

# ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం

## స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలి

## ఈ నెల 10న హైకోర్టు తుది తీర్పు వెల్లడి



కేశంపేట్**(నేటి శుభోదయ):** పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసిన నాడు ఫలితం దక్కలేదు. 2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా ఈనెల 10వ తేదీన తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఈనెల 10వ తేదీన తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది. పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమాలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పిడుగులపై 'దామిని' యాప్ ముందస్తు హెచ్చరికలు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** పిడుగులను ముందుగానే గుర్తించి హెచ్చరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక యాప్ రూపొందించింది. 'దామిని లైటింగ్ అలెర్ట్' అనే పేరుతో ఈ యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. మీ మొబైల్లో ఈ యాప్ ఉన్నట్లయితే అరగంట ముందుగానే మీ ప్రాంతంలో పిడుగు పడుతుందా? లేదా? అనే విషయాన్ని వెంటనే తెలుసుకోవచ్చు. ఈ యాప్ ను 2020లో కేంద్ర భూవిజ్ఞాన శాఖ కింద పనిచేసే 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మీటియరాలజీ (ఐఐటీమ్ )' రూపొందించింది.

# డిఆర్డిఓ సహకారంతో లైట్ వెయిట్ బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్(డిఆర్డిఓ), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ ) ఢిల్లీ పరిశోధకులతో కలిసి అధునాతనమైన బాలిస్టిక్ ఫర్ హై ఎనర్జీ డీఫీట్ (ఏబీ హెచ్ ఈ డి ) అనే లైట్ వెయిట్ గల బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను అభివృద్ధి చేసింది. ఈ జాకెట్లు పాలిమర్లు, దేశీయ బోరాన్ కార్బైడ్ సిరామిక్ మెటీరియల్ నుంచి తయారు చేశారు. డిఆర్డిఓ సహకారంతో డిజైన్, ఆకారాన్ని అధిక ఒత్తిడిని కూడా తట్టుకునే విధంగా రూపొందించారు.

# ఏపీ సచివాలయ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు వెంకట్రామి రెడ్డికి నోటీసులు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు వెంకట్రామి రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. ఏపీ సచివాలయ సంఘం గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలంటూ అందులో పేర్కొంది. వెంకట్రామిరెడ్డి అందుబాటులో లేకపోవడంతో అప్సా తరఫున కార్యదర్శి కృష్ణ, ఇతర ఆఫీసు బేరర్లు సమాధాన మిచ్చారు. వ్యక్తిగత హెూదాలోనే వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ప్రభుత్వానికి వారు వివరణ ఇచ్చారు.

# ఏపీలో ఎయిడెడ్ స్కూళ్లలో పోస్టుల భర్తీకి ఉత్తర్వులు



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో ఎయిడెడ్ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అనుమతిస్తూ పాఠశాల విద్యా శాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని యాజమాన్యాలు న్యాయ స్థానాన్ని ఆశ్రయించడంతో నియామకాల ప్రక్రియ ప్రారంభించింది. అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని రీజినల్ డైరెక్టర్లను ఆదేశించింది. అయితే ఈ పోస్టుల భర్తీలో ఒక విధానమంటూ లేకపోవడంతో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ఏపీలో దివ్యాంగ విద్యార్థులకు గుడ్ న్యూస్



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో వసతి గృహాలు, గురుకులాల్లో చదువుకునే దివ్యాంగ విద్యార్థులు ప్రతి నెలా పింఛను కోసం ఇళ్లకు వెళ్లడం దూరాభారమై ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారి బ్యాంకుఖాతాల్లోనే పింఛను నగదు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నవంబరు 1 నుంచి వీరికి అకౌంట్లలోనే డబ్బులు వేయనున్నారు. మొత్తంగా ఏపీలో 8.50 లక్షల మంది ఈ కోటాలో పింఛను పొందుతున్నారు. ఇందులో 10 వేల మంది విద్యార్థులు ఉన్నట్లు గుర్తించారు.

# ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభం వాయిదా



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో ఎంబీబీఎస్ తరగతుల ప్రారంభం వచ్చే నెల14కి వాయిదా పడింది. తొలుత అక్టోబర్ 1 నుంచి ప్రారంభం అవుతాయని ప్రకటించారు. అయితే కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ సవరించిన మార్గదర్శకాల ప్రకారం క్లాసులు వాయిదా పడినట్లు ఎన్టీఆర్ వర్సిటీ రిజిస్ట్రార్ రాధికా రెడ్డి తెలిపారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సుల్లో కన్వీనర్ కోటా సీట్లలో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువు ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు ఆమె చెప్పారు.

# విజయవాడ దుర్గమ్మ లడ్డూ తయారీలో లోపాలు



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** విజయవాడ కనకదుర్గ అమ్మవారి లడ్డూ ప్రసాదం తయారీలోనూ లోపాలు బయటపడ్డాయి. తాజాగా కాంట్రాక్టర్లు నాసిరకం ముడి సరుకు సరఫరా చేస్తున్నట్టు తేలింది. జీడిపప్పు, ఇతర ప్యాకెట్లపై లేబుల్స్ కూడా లేకపోవడంతో 1,100 కిలోల కిస్మిస్, 700కేజీల జీడిపప్పును వెనక్కి పంపించారు. ఆవునెయ్యి, బెల్లం, శెనగపప్పు నమూనాలను కూడా పరీక్షించేందుకు హైదరాబాద్ కు పంపినట్టు తెలుస్తోంది.

# ఏపీలో అక్టోబర్ 3 నుంచి దసరాకు ప్రత్యేక బస్సులు




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో అక్టోబర్ 3 నుంచి దసరాకు విజయవాడ నుంచి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ ఏర్పాటు చేస్తోంది. 13 రోజులు పాటు తిరిగే విధంగా ప్రత్యేక బస్సు సర్వీసులను ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులో 964 బస్సులు ఉంచింది. హైదరాబాద్- విజయవాడ మధ్య అత్యధికంగా 353 బస్సులు ఏర్పాటు చేశారు. రాజమండ్రికి 241, విశాఖకు 90, బెంగళూరుకు14, చెన్నైకి 22, ఇతర ప్రాంతాలకు 244 ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది.

# పదేళ్లలో ఏపీకి ఇచ్చిన నిధులు రూ.35,491కోట్లు: కేంద్రం



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీ స్పెషల్ కేటగిరి ప్యాకేజీ కింద రూ.15.81కోట్లు, విభజన చట్టం కింద పదేళ్లలో రూ.35,491 కోట్లు విడుదల చేసినట్టు కేంద్ర ఆర్థికశాఖ తెలిపింది. విజయవాడకు చెందిన ఆర్టీఐ కార్యకర్త రవికుమార్ అడిగిన సమాచారానికి కేంద్ర ఆర్థికశాఖ లోని ఎక్స్పెండిచర్ విభాగం వివరాలు వెల్లడించింది. స్పెషల్ అసిస్టెన్స్ కింద 2018-19లో, ఈఏపీ ప్రాజెక్టుల కింద 2015-20 మధ్య రుణానికి సంబంధించి వడ్డీ కింద రూ.15.18కోట్లు విడుదల చేసినట్టు పేర్కొంది.

# ప్రభాష్ 'కల్కి 2898 ఏడీ' మూవీకి మరో అరుదైన అవకాశం




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికాపదుకొణె ప్రధాన పాత్రల్లో నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ' సినిమాకు అరుదైన అవకాశం దక్కింది. 29వ బుసాన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో అక్టోబర్ 2 నుంచి 11వ తేదీ వరకు కల్కిని ప్రదర్శించనున్నారు. 8, 9 తేదీల్లో బిఫ్(బీఐ ఎఫ్ ఎఫ్ )లోని బహిరంగ థియేటర్లో షోలు వేయనున్నారు. ఈ ఏడాది జూన్లో రిలీజైన ఈ సినిమా రూ.1200కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టిన సంగతి తెలిసిందే.

# నేడు సూపర్ కంప్యూటర్లను ప్రారంభించనున్న

## -ప్రధాని నరేంద్ర మోడీ




విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** వాతావరణ సూచనలను మరింత ఖచ్చితత్వంతో జారీ చేసేందుకు మార్గం సుగమమైంది. పుణెలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ (ఐఐటీమ్ )లో, నోయిడాలోని నేషనల్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్కాస్ట్ (న్ సి ఎం ర్ వఫ్ )లో వాతావరణ పరిశీలనకు వినియోగిస్తున్న సూపర్ కంప్యూటర్ల సామర్థ్యం 6.8పెటాఫ్లాప్స్ రూ.850కోట్ల వ్యయంతో ఈ రెండింటి సామర్థ్యాన్ని 22 పెటాఫ్లాప్స్ కు పెంచారు. ప్రధాని మోదీ వీటిని గురువారం పుణెలో ప్రారంభించనున్నారు.

# ఏపీలో పీహెచ్సీ డాక్టర్లతో ముగిసిన చర్చలు



**విశాఖపట్నం జిల్లా (నేటి శుభోదయ): ఏపీలో పీహెచ్సీ డాక్టర్ల సంఘం ప్రతినిధులతో ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చర్చలు ముగిశాయి. అన్ని క్లినికల్ విభాగాల్లో 20 శాతం ఇన్ సర్వీస్ రిజర్వేషన్ ఇచ్చేందుకు మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. వెంటనే విధుల్లో చేరాలని సత్యకుమార్ వారిని కోరారు.**

# కేంద్రాన్ని సాయం కోరిన రాష్ట్రం



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** ఏపీలో భారీ వర్షాలు, వరదలతో 12.87లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారని రాష్ట్ర ప్రభుత్వం లెక్క తేల్చింది. వివిధ రంగాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తాత్కాలిక, శాశ్వత సహాయ, పునరావాస చర్యలకు రూ.7,585కోట్లు కేటాయించాలని కేంద్రాన్ని కోరింది. ఇందులో తాత్కాలిక సాయం, పునరావాస పనులకు రూ.1,146కోట్లు, శాశ్వత పనులకు రూ.6,439 కోట్లు అవసరమని పేర్కొంది. పంటనష్టం గణన, సామాజిక తనిఖీల అనంతరం పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేసింది.

# అక్టోబర్ 5న పీఎం కిసాన్ నగదు జమ



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** పీఎం కిసాన్ పథకం 18వ విడత డబ్బులను అక్టోబర్ 5న కేంద్రం విడుదల చేయనుంది. ఆ రోజున ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రైతుల ఖాతాల్లోకి రూ.2వేలు చొప్పున నగదును జమ చేయనున్నారు. కాగా ఈ స్కీమ్ కింద రైతులకు కేంద్రం ఏటా రూ.6 వేల సాయాన్ని మూడు విడతల్లో అందిస్తోన్న సంగతి తెలిసిందే. రైతులు బ్యాంక్ అకౌంట్ కు ఆధార్ లింక్, ఈకేవైసీ పూర్తి అయ్యాయో లేదో తప్పక చెక్ చేసుకోవాలి.

వెబ్సైట్: *%జూఎఎఆయిఖఅ.స్త్రశీజ.ఱఅ*

# ఏపీలో ప్రతి కి.మీ పరిధిలో ఓ రేషన్ దుకాణం

**రాష్ట్రం మొత్తం 2,774 రేషన్ షాపులు**

**గ్రామాల్లోకి 400-450 కార్డులకు ఒక రేషన్ షాప్**

**పట్టణాల్లో 500-550 కార్డులకు ఒక రేషన్ షాప్**

**నగరాల్లో 600-650 కార్డులకు ఒక రేషన్ షాప్**



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఏపీలో జనావాసాల్లో ప్రతి కి.మీ పరిధిలో ఒక రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని సర్కార్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా 2,774 షాపులు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. గ్రామీణ ప్రాంతాల్లోని రేషన్ షాపులకు 400 నుంచి 450 కార్డులు, పట్టణాల్లో 500 నుంచి 550, నగరాల్లో 600 నుంచి 650 కార్డుల చొప్పున కేటాయించనుందని తెలుస్తోంది. వచ్చే నెల 22 లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# మన్యం ధీరుడు సినిమా సక్సెస్ మీట్

## – సందడి చేసిన చిత్ర బృందం



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** ఈనెల 20వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైన మన్యం వీరుడు సినిమా విజయవంతంగా అన్ని థియేటర్లలో ప్రదర్శించడం దీనికి ప్రేక్షకులు ఆధర అభిమానాలు మెండుగా ఉండడం చిన్న సినిమాలకు ఇది ఊపిరి పోసినట్లు అయ్యింది అని హీరో మరియు నిర్మాత ఆర్ వి వి ఆర్ సత్యనారాయణ అన్నారు. సక్సెస్ వేడుకల్లో భాగంగా చిత్ర యూనిట్ మద్దిలపాలెం లోని సి ఎం ఆర్ ఐనాక్స్ లో సందడి చేశారు అనంతరం దర్శకుడు డెక్కల నరేష్ మాట్లాడుతూ సినిమా తీస్తున్నప్పుడు మేము పడ్డ కష్టమంతా ప్రేక్షకులు చూపిస్తున్న ఈ ఆదరణతో మాకు నూట ఉత్తేజాన్ని నింపిందని చిన్న సినిమాలకు ఇంతటి ఆదరణ చూస్తూ ఉంటే భవిష్యత్తులో మరిన్ని చిత్రాలకు దర్శకత్వం వహించే అవకాశం తన కలుగుతుందని ఈ సినిమా నుంచి ఘనవిజయం చేసిన ప్రేక్షక దేవుళ్లకు రుణపడి ఉంటానని అన్నారు. హాస్యనటుడు జబర్దస్త్ అప్పారావు మాట్లాడుతూ ప్రజల హృదయాల్లో సినిమాకు చిరస్థాయిగా స్థానం ఉండాలంటే అందులో పాటలు చాలా ప్రాధాన్యత ఉన్నాయని ఇందులో చక్కని పాటలతో దేశభక్తి రంజికంగా పాటలు చిత్రీకరించడంతో స్వయంగా సత్యనారాయణ గాత్రంలో ఆ పాటలు నేచురల్ గా వచ్చాయని ఇవి సినిమా విజయవంతం అవ్వడానికి దోహదపడ్డాయన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ హీరో సహజ సిద్ధంగా గుర్రపు స్వారీ కత్తియుద్ధం లో నైపుణ్యం కలిగి నైపుణ్యత ఉండడంతో ఈ సినిమా మరింత సహజంగా వచ్చిందని అన్నారు సెంచూరియన్ యూనివర్సిటీ వీసీ రాజు మాట్లాడుతూ చాలా ఏళ్ల క్రితం ఒక గొప్ప హీరో నటించి ప్రజలను మెప్పించిన చిత్రం లేదా పాత్ర సత్యనారాయణ పోషించి దానికి తగిన న్యాయం చేశారని ఈనాటి యువతరానికి ఆనాటి స్వాతంత్ర పోరాట యోధుల జీవిత చరిత్రను సాక్షాత్కరించే విధంగా సినిమా ఉందని అభినందించారు. కార్యక్రమంలో జబర్దస్త్ సత్తిపండు రంగారావు తదితరులు పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన హెూంగార్డు కు

## రూ. 6,94,380/-(హెూం గార్డుల ఒక్క రోజు వేతనం)

### చెక్కును అందజేసిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,



విశాఖపట్నం జిల్లా**(నేటి శుభోదయ):** విశాఖపట్నం సిటీ హెూంగార్డ్స్ యూనిట్ నందు హెూం గార్డుగా విధులు నిర్వహించిన హెచ్ జి -322 శ్రీ పీల జగన్నాథరావు (15.06.2024) పదవి విరమణ పొందారు. హెూమ్ గార్డుల సంక్షేమం నిమిత్తం హెూమ్ గార్డులు తమ ఒక్క రోజు వేతనం రూ. 6,94,380/-(అక్షరముల ఆరు లక్షల తొంబై నాలుగు వేల మూడువందల ఎనభై రూపాయలను)ను సదరు పదవీ విరమణ పొందిన శ్రీ పీల జగన్నాథరావు వారికి సిపి వారి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

# చోడవరం లో కుండపోత వర్షం



విశాఖపట్నం జిల్లా **(నేటి శుభోదయ):** అనకాపల్లి జిల్లా చోడవరం లో గురువారం ఉదయం నుండి కుండపోత వర్షం కురుస్తోంది. వర్షం కారణంగా జన జీవనం స్తంభించిపోయింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రయాణీకులు నానా ఇబ్బందులు తో తడిసి ముద్దయి గమ్యం చేరుకున్నారు. రెండు రోజులుగా వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికలు చేస్తున్నప్పటికీ, వర్షం పడకపోవడంతో ప్రజలు అప్రమత్తంగా వున్నారు. వరి చేలు పొట్ట దశ లో వుండడంతో, భారీ వర్షాలతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఎగువ వర్షాలు కారణంగా గెడ్డలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. చోడవరం పరిసరాల్లోని కోనాం, రైవాడ, పెద్దేరు, లక్ష్మీపురం రిజర్వాయర్లు ప్రమాద స్థితికి చేరుకున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## "తగ్గేదే లేదు, పూర్తిశక్తితో హిజ్బుల్లాపై దాడి చేయండి"..

### ఆర్మీకి ఇజ్రాయిల్ ప్రధాని ఆదేశాలు..

ఇజ్రాయిల్ లెబనాన్‌పై విరుచుకుపడుతోంది. హిజ్బుల్లా మిలింటెట్లు , వారి స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తోంది. గత వారం నుంచి వైమానిక దాడులతో హిజ్బుల్లాపై విరుచుకుపడుతోంది. ఇప్పటికే దక్షిణ లెబనాన్‌లోని 2000కు పైగా హిజ్బుల్లా లక్ష్యాలపై దాడి చేసినట్లు ఇజ్రాయిల్ పేర్కొంది. ఇదిలా ఉంటే, ఇరు దేశాలు 21 రోజులు పాటు కాల్పుల విరమణ పాటించాలని అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ దేశాలు పిలుపునిచ్చాయి. అయితే, ఈ పిలుపుపై ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ స్పందించలేదు. మిత్ర దేశాల ఒత్తిడికి తమ ప్రభుత్వం స్పందించలేదని ఇయన చెప్పారు. "ఇది అమెరికా-ఫ్రాన్స్ ప్రతిపాదన, దీనికి ప్రధాని నెతన్యాహూ స్పందించలేదు" అని నెతన్యాహూ కార్యాలయం పేర్కొంది. ఇదిలా ఉంటే, హిజ్బుల్లాపై విరుచుకుపడేందుకు ఇజ్రాయిల్ సైన్యానికి నెతన్యాహూ పిలిపునిచ్చాడు. పూర్తి శకత్తితో దాడి చేయాలని సైన్యాన్ని గురువారం ఆదేశించాడు. లెబనాన్ పరిస్థితిపై అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ ఆందోళన వ్యక్తి చేశారు. దౌత్యపరంగా సమస్యని పరిష్కరించుకోవడానికి లెబనాన్-ఇజ్రాయిల్ సరిహద్దుల్లో తక్షణమే 21 రోజులు కాల్పుల విరమణ పాటించాలని మిత్రదేశాలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు న్యూయార్క్ ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సందర్భంగా జపాన్, గల్ఫ్ దేశాలు, అమెరికా కాల్పుల ఒప్పందంపై సంయుక్త ప్రకటన చేశాయి. ఇదిలా ఉంటే, లెబనాన్‌పై భూతల దాడులతో పూర్తిగా యుద్ధంలోకి దిగేందుకు ఇజ్రాయిల్ సైన్యం సిద్ధమవుతోంది. ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ హెర్జి హాలేవి బుధవారం సైనికులకు హిజ్బుల్లాకు వ్యతిరేకంగా సాధ్యమైన భూదాడికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దీని తర్వాతే కాల్పుల విమరణ పాటించాలని పలు దేశాలు కోరాయి. ఇదిలా ఉంటే హిజ్బుల్లా బుధవారం టెల్ అవీవ్‌లోని ఇజ్రాయిల్ గూఢచార సంస్థ మెస్సాద్ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని రాకెట్ దాడులు చేసింది.

## మన అందరికీ చాకలి ఐలమ్మ స్ఫూర్తి ..

**హైదరాబాద్, :** రవీంద్ర భారతిలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధ్యక్షతన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. వీరితో పాటు రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, బస్వరాజు సారయ్య, బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్, బీసీ కమిషన్ కమిషన్ సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ కమీషనర్ బాల మాయాదేవి, చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మక కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు.. అది జీవో రూపంలో కేబినెట్ ఆమోదించిందన్నారు. యూనివర్సిటీ పేరుకు పెడితే తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎందుకు ధర్నా చేస్తున్నారు.. యూనివర్సిటీకి పేరు పెట్టినందుకా? వారి మనవరాలు శ్వేతమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలు ఇచ్చినందుకా? అని ఆయన ప్రశ్నించారు. జాతి ఐక్యత ప్రభుత్వానికి తెలియాలి అంటే రవీంద్ర భారతి దద్దరిల్లాలన్నారు. రాబోయే సంవత్సరం కార్యక్రమం తీసుకోవాలని, 10 సంవత్సరాలుగా బీసీల కోసం ఎందుకు పోలేదు ఈరోజు చెన్నైకి ఎందుకు పోయారు.. ఫంక్షన్ లకి పోయారా అని ఆయన అన్నారు. అంతేకాకుండా..'పార్లమెంట్ లో కుల గణన తీర్మానం చేసి పెడతం. తెలంగాణలో కుల గణన కోసం తీర్మానం చేసి నిధులు మంజూరు చేసుకున్నాం. బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. చెన్నై పోతున్న %ఎతీం% నేతలు 10 సంవత్సరాలు ఏం చేశారు.. రాష్ట్రంలో బలహీన వర్గాలకు సంబంధించి అన్ని కార్యక్రమాలు చేపడతాం.. బలహీన వర్గాలకు సంబంధించి మనం తిన్న తినకపోయినా మన పిల్లలను చదివించాలి. మన కుల వృత్తులు మోడరేషన్ అయినాయి.. పిల్లలు మంచిగా చదివితేనే మన జాతికి భవిష్యత్.. చదువు విషయంలో ఎవరు నిర్లక్ష్యం చేయద్దు.. ఆనాడు భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పోరాటం జరిగితే అణచివేయబడ్డారు.. మొన్నటి చరిత్రలో నీళ్ళు నిధులు నియామకాలు కోసం అనేక పోరాటాలు జరిగాయి. ఆనాడు నిజాం నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేయడంలో చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకం.. సర్దార్ సర్వాయి పాపన్న,కొండ లక్ష్మణ్ బాపూజీ ,కొమురం భీమ్ ఇలా అందరూ మన వర్గాల కోసం మన హక్కుల కోసం పోరాడిన వాళ్ళే.. మన అందరికీ చాకలి ఐలమ్మ స్ఫూర్తి .. జయంతి లోపు ఐక్యంగా మనం కలిసి పోరాడదాం. వేదిక ద్వారా తెలంగాణ రాష్ట్రంలో నా బడుగు బలహీన వర్గాల సంఘాలకు ఉద్యమకారులకు కోరుతున్న కుల గణన తీర్మానం , నిధుల కేటాయింపు ,బీసీ కమిషన్ ఏర్పాటు ,కమిటీ ఏర్పాటు అన్ని జరిగాయి. కుల గణన జరిగి తీరుతుంది. ఎక్కడ కూడా బీసీ లకు అన్యాయం చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వం కి లేదు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో బలహీన వర్గాల ఫెడరేషన్ లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా కార్యాచరణ తీసుకుంటాం.. భవిష్యత్ లో రాజకీయ, ఆర్థిక ,సామాజిక ఐక్యత తో ముందుకు రావాలి..' అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

# డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకే భారీ నష్టం!




ప్రగతిశీల విధానాలతో ముందుకుపోతున్న దక్షిణాది రాష్ట్రాలు రాబోయే డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) వలన తక్కువ లోక్‌సభ స్థానాలు పొందనుండటం, జనాభా నియంత్రణ చేయని ఉత్తరాది రాష్ట్రాలు లోక్‌సభ సీట్ల పెంపులో లబ్ధి పొందనుండటం దురదృష్టకరం. జాతీయ ఆర్థిక అభివృద్ధికి, దేశ అభివృద్ధికి కారణమైన దక్షిణాది రాష్ట్రాలు ఈ డీలిమిటేషన్ విధానం వలన భవిష్యత్తులో ప్రాధాన్యత కోల్పోతాయి. ఫలితంగా స్వంతంత్ర వేర్పాటువాద ధోరణులు హెచ్చరిల్లే అవకాశాలున్నాయి. అలా రాకుండా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. దశాబ్దాల కాలంలో జనాభా పెరుగుదల తేడాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ విషయంలో బీజేపీ హుందాగా వ్యవహరిస్తుందా? లేక వివక్ష చూపిస్తుందా? ఏ రాష్ట్రానికి ఎన్ని ఎంపీ సీట్లు ఉండాలనేది ఆయా రాష్ట్రాల జనాభా ఆధారంగా నిర్ధారణ అవుతుంది. ప్రస్తుతం ఉన్న సీట్లు 1971 జనాభా లెక్కల ప్రకారం విభజించినవి. అయితే, 1971 తరువాత దక్షిణ భారత రాష్ట్రాలు జనాభాను బాగా తగ్గిస్తూ వచ్చాయి. అదే సమయంలో ఉత్తర భారతదేశంలోని చాలా రాష్ట్రాలు జనా భాను పెంచుతూ పోయాయి. దీంతో జనాభా ను నియంత్రించిన దక్షిణ భారత రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్ల సంఖ్య తగ్గుతుంది. జనాభాను పెంచిన ఉత్తర రాష్ట్రాలకు లోక్‌సభలో సీట్లు పెరుగుతాయి. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలన్నీ తీవ్రంగా నష్టపోతాయి. ఇప్పటికీ ఉత్తర భారత ఆధిపత్యంపై అనేక విమర్శలున్నాయి. ఆఖరికి ఎంపీ స్థానాల్లో కూడా దక్షిణాది బలం తగ్గిపోతే, ఇక దక్షిణ భారత్ నామమాత్రం అయిపోతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

ఒక ఓటు – ఒక విలువ...

నియోజకవర్గం సరిహద్దులు నిర్ణయించి, ఏ నియోజకవర్గంలో ఎంత మంది జనాభా ఉండా లి, ఏ ఏ గ్రామాలు, మండలాలు ఆ నియోజకవర్గంలో ఉండాలో నిర్ణయించే ప్రక్రియను పునర్విభజన లేదా డీలిమిటేషన్ అంటారు. రాజ్యాంగంలోని 82, 170 ప్రకరణల ప్రకారం జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన జరుగుతుంది. 1952, 1962, 1972, 2002లలో పునర్విభజనలు జరిగాయి. పునర్విభజన జరిగినప్పుడే సీట్ల సంఖ్య పెంచడం, తగ్గించడం కూడా చేస్తారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాలను విభజిస్తే దక్షిణ భారతానికి తీవ్ర నష్టం జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. భారతదేశ పౌరులందరి ఓటుకూ ఒకే విలువ ఉండాలని రాజ్యాంగం కోరుకుంటుంది. కానీ ప్రస్తుతం యూపీలో 30 లక్షల జనాభాకు ఒక ఎంపీ ఉంటే, తమిళనాడులో 18 లక్షల జనాభాకు ఒక ఎంపీ ఉన్నారు. అంటే ఇప్పుడు తమిళ ఓటర్ విలువ ఎక్కువ, యూపీ ఓటర్ విలువ తక్కువ అవుతుంది కదా. అలా జరగకుండా ఉండటం కోసం జనాభా ఆధారంగా ఎప్పటికప్పుడు నియోజకవర్గాలు పునర్విభజన చేస్తారు. ఒక నియోజకవర్గంలో లక్ష మంది కలిసి ఒక ఎంపీని ఎన్నుకుని, మరో నియోజకవర్గంలో పాతిక లక్షల మంది ఒకే ఎంపీని ఎన్నుకోవడం కాకుండా, ప్రతీ ఓటుకీ సమాన విలువ ఉండాలన్న సిద్ధాంతం ప్రకారం ఈ ప్రక్రియ జరిగినప్పుడే అది ప్రజాస్వామ్య పునాదులకు బలాన్ని చేకూరుస్తుంది.

దక్షిణాదికి భారీ నష్టమా?

1970ల మధ్య నుంచి 1980ల వరకూ భారతదేశం జనాభా నియంత్రణకు చాలా ప్రాధాన్యత ఇచ్చింది. ఆరుగురు, పదిమంది పిల్లలను కనవద్దు ...ఒకరిద్దరు పిల్లల్ని కంటే చాలు అంటూ ప్రభుత్వాలు విరివిగా ప్రచారం చేశాయి. ఆ దిశగా దక్షిణ భారత్‌లో మార్పు వచ్చింది. తక్కువ మంది పిల్లల్ని కన్నారు. ఫలితంగా జనాభా బాగా తగ్గింది. కానీ ఉత్తర భారతంలో చాలా రాష్ట్రాల్లో జనాభా నియంత్రణపై ప్రచారం సరిగా లేనందున జనాభా అలాగే ఉండిపోయింది. తీరా చూస్తే హిందీ రాష్ట్రాల్లో ఇప్పుడు విపరీతమైన జనాభా ఉంది. జనాభా ఎక్కువ ఉంటే ఎక్కువ సమస్యలు, తక్కువ ఉంటే ఎక్కువ లాభాలు అనే ధీమా ఉంది, కుటుంబ నియంత్రణ కారణంగా దక్షిణ భారతం హిందీ రాష్ట్రాల కంటే చాలా విషయాల్లో ముందుండడానికి దోహదపడింది. ఇప్పుడిదే శాపంగా మారబోతోందా? అనే భయం దక్షిణాది ప్రజల్లో బలంగా ఉంది.

అంతరాలు తగ్గిపోతాయనుకున్నప్పటికీ..

1976 వరకూ, డీలిమిటేషన్ జరిగితే రాష్ట్రాల వారీగా ఎంపీల సంఖ్య మారుతుండేది. అప్పటి వరకూ అన్నిచోట్లా జనాభా పెరుగుదల ఒకేలా ఉండేది కాబట్టి రాష్ట్రాల మధ్య ఒకట్రెండు సీట్లు పెరిగినా, తగ్గినా పెద్ద తేడాలు రాలేదు. సమస్య కాలేదు. కానీ, ఆ తరువాత జనాభా కట్టడి విషయంలో రాష్ట్రాల మధ్య మార్పులు వచ్చాయి అలాగే, 1976లో ఒక రాజ్యాంగ సవరణ ప్రకారం, నియోజకవర్గ సరిహద్దులు ఎలా అయినా మార్చవచ్చు కానీ, ఒక రాష్ట్రానికి ఉన్న ఎంపీల సంఖ్యను మార్చకూడదనేది ఆ సవరణ సారాంశం. అంటే జనాభా పెరుగుదల తగ్గుదలతో సంబంధం లేకుండా ఆయా రాష్ట్రాలకు ఎంపీల సంఖ్య నికరంగా ఉంటుంది. అప్పట్లో దానికి పాతికేళ్ల డెడ్ లైన్ పెట్టారు. అంటే 1976 నుంచి 2001 వరకూ మొదటి డెడ్‌లైన్ పూర్తయింది. 2001 నాటికి భారతదేశంలోని రాష్ట్రాల మధ్య జనాభా అంతరాలు తగ్గిపోతాయనుకున్నారు. కానీ అలా జరగలేదు. దీంతో 2001లో మరోసారి ఈ ఫ్రీజింగ్ గడువు మరో 25 ఏళ్లకు పెంచారు. అంటే 2026 అన్నమాట. ఇప్పటి డీలిమిటేషన్‌కు ఒక ప్రత్యేకత ఉంది. ఆ డెడ్ లైన్ ఇప్పుడు పూర్తయిపోతుంది. ఈ డీలిమిటేషన్లో ఆయా రాష్ట్రాలకు వచ్చే ఎంపీల సంఖ్య మార్చే అవకాశం చట్ట ప్రకారం కుదురుతుంది. చట్ట ప్రకారం 2026 తరువాత జనాభా లెక్కలు ఎప్పుడు జరిగితే అప్పుడు, వాటి ఆధారంగా నియోజవకర్గాల పునర్విభజన జరగాలన్నది మరో నిబంధన. ఇదే దక్షిణాది పార్టీల భయానికి కారణం.

అంతుచిక్కని బీజేపీ...

బీజేపీ తమ ప్రభుత్వాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం, దక్షిణాదిన సీట్లు తగ్గించి, హిందీ ప్రాంతంలో సీట్లు పెంచాలని చూస్తోంది. అందుకోసం 2039 వరకూ ఆగకుండా అంతకుముందే డీలిమిటేషన్ చేయాలన్నది వారి ప్లాన్. అందుకోసం 2021 జనాభా లెక్కలను కోవిడ్ తగ్గి పోయినప్పటికీ, కావాలని ఆలస్యం చేసి 2026 తరువాత జరిగేలా చూసి, అప్పుడు వాటి ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేయబోతోంది. ఇది కొందరు సోషల్ మీడియా వేదికగా చెప్పిన సొంత విశ్లేషణ. ఈ వార్తలే దక్షిణ భారత పార్టీలను కంగారు పెట్టాయి. అధిక జనాభాతో సతమతమవుతున్న దేశాన్ని కాపాడుకునేందుకు, జనాభా నియంత్రణ చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు అన్యాయం అవుతున్నాయి. కేవలం 18 శాతం జనాభా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు 35% జాతీయ స్థూల జాతీయోత్పత్తికి నిధులు అందిస్తున్నాయి. జాతీయ ఆర్థిక అభివృద్ధికి, దేశ అభివృద్ధికి కారణమైన దక్షిణాది రాష్ట్రాలు ఈ డిలిమిటేషన్ విధానం వలన భవిష్యత్తులో ప్రాధాన్యత కోల్పోతాయనే బాధ ఎక్కువగా ఉంది.

పరిష్కారం ఏంటి?

రాష్ట్రాల జనాభా ఆధారంగా సీట్లు పెంచ కుండా, ప్రతీ రాష్ట్రానికీ నియమిత శాతం ప్రకా రం సీట్లు పెంచేలా చర్యలు ఉండాలని ఎక్కువ మంది చెబుతున్నారు. ఉదాహరణకు లోక్ సభలో 30 శాతం సీట్లు పెంచితే, అప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని 80 స్థానాలకు మరో 24 చేర తాయి. అలానే ఆంధ్రాలో 25కి 7 సీట్లు చేర తాయి. అలాంటి పద్ధతి వల్ల ఇబ్బంది ఉండదు. దశాబ్దాల కాలంలో జనాభా పెరుగుదల తేడాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. బీజేపీ హుందాగా వ్యవహరిస్తుందా? లేక వివక్ష చూపిస్తుందా? అని జనాభా లెక్కల తరువాతే తెలుతుంది. కొందరు విశ్లేషకులు అసలు లోక్‌సభ సీట్లు పెంచాల్సిన అవసరం లేదనే వాదిస్తున్నారు. అయితే పెరుగుతున్న జనాభాకు తగినట్టుగా ప్రజలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉండడమే నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తి కాబట్టి సీట్ల సంఖ్య పెంచాలని ప్రతిపాదిస్తున్నా రు ఇంకొం దరు. ఏమైనా ఈ పంచాయతీ మళ్లీ జనాభా లెక్కలు పూర్తయిన తరువాతే తేలుతుంది.

# జమిలి ఎన్నికలతో రాష్ట్రాల ఎజెండాకు ప్రమాదం!



భారతదేశం చాలా వైవిధ్యం గల దేశం. ప్రాంతీయ ప్రత్యేకతలు, విభిన్న భాషలు, భిన్న మతాలు గల దేశం. సామాజికంగా ఆహారం దగ్గర నుండి ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాల పరంగా ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఈ బహుళత్వాన్ని, వైవిధ్యాన్ని మన రాజ్యాంగ నిర్మాతలు పరిగణనలోకి తీసుకుని దీనికి తగిన పార్లమెంటరీ తరహా ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని ఎంపిక చేశారు. కేంద్ర రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్య విధానాన్ని పెంపొందించడానికి రాజ్యాంగంలోని 1వ ఆర్టికల్ ఇండియాను రాష్ట్రాల కలయికగా పేర్కొన్నది. అనాడు రాజ్యాంగ నిర్మాతలు కేంద్రానికీ, రాష్ట్రాలకీ మధ్య రాజ్యాంగ బద్ధంగా స్పష్టమైన విభజన రేఖలు గీశారు. కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితాల రూపంలో అధికారాల విభజన చేశారు. ఎన్నికలలో ప్రజలు తీర్పు చెప్పడానికి ఇవి ప్రాతిపదికలు అవుతున్నాయి. అందుకే జాతీయ స్థాయిలో లోక్‌సభకు జరిగే ఎన్నికలలో వివిధ పార్టీలు జాతీయ ఎజెండాను రూపొందించుకొని ఎన్నికల ప్రచార సరళిలో పాల్గొంటారు.

వేర్వేరుగా తీర్పునివ్వడం కష్టతరమైన పనే!

కేంద్ర జాబితాలోని దేశ రక్షణ, పౌరసత్వం, కరెన్సీ, బ్యాంకింగ్, రైల్వేలు, విమానయానం, నౌకాయానం, విదేశాంగ విధానం, ఆధారపు పన్ను, న్యాయవ్యవస్థకు సంబంధించిన అంశాలపై ఆయా పార్టీలు ప్రకటించే విధివిధానాల ఆధారంగా ప్రజలు ఎన్నికల్లో తీర్పు చెప్పాల్సి ఉంటుంది. రాష్ట్ర స్థాయిలోనైతే ప్రధానంగా ప్రాంతీయ పార్టీల హవా ఎక్కువగా కొనసాగుతుంటుంది. రాష్ట్రాల్లో పోటీ చేసే ఆయా పార్టీలు రాష్ట్రీయ ఎజెండాను ప్రజల ముందు ఉంచి ఎన్నికల్లో పాల్గొంటారు. రాష్ట్ర జాబితాలోని శాంతి భద్రతలు, సంక్షేమ పథకాలు, విద్యా, వైద్యం, వ్యవసాయం, స్థానిక సుపరిపాలన వంటి అంశాల ఆధారంగా రాష్ట్రాలలో ప్రజలు ఎన్నికల తీర్పు చెబుతారు. కానీ ఈ రెండింటికి ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రజలు జాతీయ, ప్రాంతీయ ఎజెండాలపై వేర్వేరుగా తన అభిప్రాయాలను వెలిబుచ్చడం కష్టతరమైన పనే.

వేరువేరుగా జరపడం వలన..

ప్రజలు జాతీయ జెండాకు, ప్రాంతీయ జెండాకు వేరువేరుగా ప్రాధాన్యత ఇస్తారు. ఇందుకు నాటి నుంచి నేటి వరకు జరిగిన భారత ఎన్నికల చరిత్రే నిదర్శనం. ఇందు కు ఇటీవల తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికలే నిదర్శనం. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 14% ఓటు బ్యాంకు లభిస్తే, 2024 జూన్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకీ 35% ఓట్లు లభించాయి. ఇక్కడి అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 21% అదనంగా ఓట్లు లభించాయి. అలాగే బీఆర్‌ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 37% ఓట్లతో 39 సీట్లు సాధిస్తే, పార్లమెంటు ఎన్నికల్లోకి వచ్చేసరికి 17% ఓట్లతో ఒక్క సీటూ కూడా గెలుపొందలేకపోయింది. ఇక్కడ ఓట్ల శాతం సీట్ల శాతాన్ని పరిశీలిస్తే జాతీయ ఎజెండాకు, ప్రాంతీయ ఎజెండాకు మధ్య ప్రజలు స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపారు. ఇదే విధమైన వ్యత్యాసాన్ని అటు ఢిల్లీ ఎన్నికలలోను, అనేక రాష్ట్రా ల్లోనూ ప్రజలు చూపించారు. కానీ దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల జాతీయ పార్టీలకు మేలు జరిగి ప్రాంతీయ పార్టీలకు తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. అందుకే లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు వేరువేరుగా ఎన్నికలు జరపడం వల్ల ప్రజలు దేనికి తగ్గ తీర్పు దానికి చెప్పడానికి వీలు కలుగుతుంది.

ఈ తతంగమంతా చూస్తే..

జమిలి ఎన్నికల వల్ల ఈ అధికార విభజన సిద్ధాంతం దెబ్బతిని సమైక్య స్ఫూర్తికి విఘాతం కలిగే ప్రమాదం లేకపోలేదు. జమిలీ విధానం ద్వారా జాతీయ అంశాలే తెరమీదికి వచ్చి ప్రాంతీయతకు తీవ్ర ప్రమాదం వాటిల్లుతుంది. కేంద్రం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్వర్యంలో జమిలీ ఎన్నికలపై ఒక కమిటీ వేయడం ఆ కమిటీ ఈ దేశ ప్రజలందరి మనోభావాలను 190 రోజులలోనే అధ్యయనం చేయడం, 47 రాజకీయ పార్టీల అభిప్రాయాలను సేకరించడం, 21,500 ప్రజల అభిప్రాయాలను తీసుకొని 18,626 పేజీల నివేదిక తయారు చేయడం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించడం, వెను వెంటనే కేంద్ర క్యాబినెట్ ఆమోదించడం, పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో బిల్లు పెట్టడానికి సిద్ధం కావడం ఈ తతంగమంతా చూస్తుంటే బీజేపీకి ఎంత అధికార దాహం ఉందో స్పష్టమవుతుంది. జమిలీ ఎన్నికల విధానం 1970లో కాలగర్భంలో కలిసిన చరిత్రను చూసినంక కూడా బీజేపీ ఎందుకు ఇంత దుందుడుకుగా వ్యవహరిస్తుందో ప్రజాస్వామికవాదులు ఆలోచించి ప్రజలను చైతన్యవంతులు చేయాల్సిన సందర్భం ఇది.

# బాలలకు సుప్రీమ్ రక్షణ!



భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. మద్రాస్ హైకోర్ట్ గతంలో చేసిన తప్పును సరిదిద్దింది. బాలలపై లైంగిక అకృత్య, అశ్లీల దృశ్యాల వీడియోలను డౌన్ లోడ్ చేసినా, కలిగివున్నా, చివరకు చూసినా, సదరు అంశాలపై నిర్ణీత అధికారులకు ఫిర్యాదు చేయకున్నా కూడా పోక్సో, ఐటీ చట్టాల కింద నేరమేనని కుండబద్దలు కొట్టింది. దాదాపు 200 పేజీల తాజా తీర్పుతో బాలలపై లైంగిక అత్యాచారాలను నిరోధించేలా 'లైంగిక అకృత్యాల నుంచి బాలలకు రక్షణ' (పోక్సో) చట్టానికి పదును పెట్టింది. పసిపాపల నుంచి ఎదిగిన మైనర్ల వరకు బాలలందరి పైనా దేశంలో అంతకంతకూ అఘాయిత్యాలు పెరుగుతున్న వేళ రానున్న రోజుల్లో ఈ తీర్పు బలమైన ప్రభావం చూపనుంది. ఇంటా బయటా ప్రతిచోటా కామాంధుల బెడద పెచ్చరిల్లిన సమయంలో ఈ సుప్రీమ్ తీర్పు భారతదేశంలోని బాలబాలికలకు భారీ ఊరట, బలమైన అండ. తాజా సుప్రీమ్ కోర్ట్ ఆదేశంతో చైల్డ్ పోర్నోగ్రఫీ సమాచారాన్ని 'కలిగి ఉండడం' అనే పదం తాలూకు నిర్వచన పరిధి పెరిగింది. అలాంటి దృశ్యాలను డౌన్‌లోడ్ చేయకున్నా, పరికరంలో పదిలపరుచుకోకపోయినా... కేవలం చూసినా సరే ఇప్పుడది పోక్సోలోని సెక్షన్ 15 కింద నేరమే అవుతుంది. ఇది కేవలం సాంకేతికపరమైన అంశం కానే కాదు... తీవ్రమైన నేరం. నిజానికి, చైల్డ్ పోర్న్ దృశ్యాల తయారీ, పంపిణీయే నేరమనీ, ఎలక్ట్రానిక్ పరికరాల్లో డౌన్‌లోడ్ చేసి ప్రైవేటుగా చూసినంత మాత్రాన అది నేరం కిందకు రాదనీ ఆ మధ్య మద్రాస్ హైకోర్ట్ తీర్పునిచ్చింది. మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసి చూసిన ఓ చెన్నై కుర్రాడిపై నేర విచారణను జనవరి 11న రద్దు చేసింది. దీని వల్ల బాలల సంక్షేమంపై దుష్ప్రభావం పడుతుందని తప్పుబడుతూ వివిధ స్వచ్ఛంద సంస్థల సమాహారమైన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' సుప్రీమ్ గడప తొక్కింది. సింగిల్ జడ్జి ఇచ్చిన సదరు తీర్పు 'ఘోరమైనది' అంటూ మార్చిలోనే సుప్రీమ్ తప్పుబట్టింది. మద్రాస్ హైకోర్ట్ తీర్పు 'అసాధారణతప్పు' అని సుప్రీమ్ తన తాజా ఆదేశంలో వ్యాఖ్యానించడం గమనార్హం. సుప్రీమ్ తన తాజా ఆదేశంతో ఆ పాత మద్రాస్ హైకోర్ట్ తీర్పును తోసిపుచ్చినట్టయింది. అదే సమయంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదం నేరాన్ని తేలిక చేస్తున్నట్టు ఉందని భావించింది. ఆ పదాన్ని పరిహరించి, దాని బదులు 'బాలలపై లైంగిక అకృత్యాలు, దాడుల సమాచారం' (సీఎస్ఈ ఏఎమ్) అనే పదాన్ని సంబంధిత చట్టాలన్నిటిలో వాడేలా పార్లమెంట్ ఆర్డినెన్స్ తీసుకురావాలని అభ్యర్థించడం విశేషం. ఇకపై న్యాయస్థానాలన్నీ తమ ఆదేశాలు, తీర్పుల్లో ఈ పదాన్నే వాడాలని కూడా సుప్రీమ్ పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, మరో న్యాయమూర్తి జస్టిస్ పార్దీవాలాలతో కూడిన సుప్రీమ్ ధర్మాసనం ఇచ్చిన ఆదేశం, చేసిన అభ్యర్థన ఆలోచించదగినది, స్వాగతించవలసినది. గమనిస్తే, సమస్యంతా చట్టాలలోని అంశాలకు కొన్ని కోర్టులు సంకుచిత అంతరార్థాలు తీయడంతో వస్తోంది. మద్రాస్ హైకోర్ట్‌లోనూ జరిగింది అదే. తద్వారా బాలలపై సైబర్ నేరాలకు పాల్పడినవారిని శిక్షించడానికి ఉద్దేశించిన చట్టాల ప్రయోజనమే దెబ్బతింటోంది. అందుకే, ఈ విషయంలో కోర్టులు జాగరూకతతో ఉండాలని సుప్రీమ్ ఇప్పుడు చెప్పాల్సి వచ్చింది. గణాంకాలు గమనిస్తే, దేశంలో బాలలపై అకృత్యాలు అంతకంతకూ అధికమవుతున్నాయి. ఒక్క 2022లోనే వాటి సంఖ్య 8.7 శాతం పెరిగింది. అలాంటి ఘటనలు 1.68 లక్షలకు చేరినట్టు జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్సీఆర్బీ) మాట. పసివారిపై అఘాయిత్యాలు జరిగినప్పటికీ భయం, సమాజంలో పడే కళంకం, అవగాహన లేమితో ఇంకా అనేక కేసులు వెలుగులోకి రావట్లేదు. పైగా, ఇంట్లో అయినవాళ్ళు, బడిలో ఉద్యోగులు సైతం సాగిస్తున్న ఈ అమానుషాలు పిల్లల మనసులపై జీవితాంతం ప్రభావం చూపుతున్నాయి. పెరిగి పెద్దయినా సరే వారిని ఆ చేదు అనుభవాల నుంచి మానసికంగా బయట పడనీయకుండా చేస్తున్నాయి. వీటన్నిటినీ అరికట్టడానికే 2012లోనే పోక్సో లాంటి కఠినచట్టాలు వచ్చాయి. అయినా, బాలలపై అత్యాచారాలు ఆగక పోవడం విషాదం. సదరు కేసులు పెరుగుతున్నందున ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టాలంటూ అయిదేళ్ళ క్రితమే సుప్రీమ్ ఆదేశించింది. అయితే, రెగ్యులర్ కోర్ట్‌లకే జడ్జీలు కరవైన పరిస్థితుల్లో ఇక ఈ ఫాస్ట్‌ట్రాక్‌ల కథేమిటో ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. దానికి తోడు చట్టంలోని కఠిన అంశాలకు ఒక్కో హైకోర్ట్ ఒక్కో రకం అర్థం చెబుతూ, వ్యాఖ్యానం చెప్పడం పెను సమస్యయి కూర్చుంది. తాజా తీర్పుతో ఆ పరిస్థితులు కొంతవరకు మారతాయని ఆశించాలి. చట్టాన్ని అతిక్రమిస్తున్న వారికి మేలుకొలుపు. అదే సమయంలో అది అందరికీ స్పష్టమైన సందేశం ఇస్తోంది. అదేమిటంటే – బాలల భద్రత అతి ముఖ్యమైనది! వారి భద్రత కోసమే కోర్టు చట్టానికి మరింత కఠినమైన, కట్టుదిట్టమైన వ్యాఖ్యానం అందించింది. ఇక యూ ట్యూబ్ – గూగుల్ లాంటి వేదికలు, చట్టాన్ని అమలు చేసే వ్యవస్థలు, నిత్యం ఇంటర్నెట్ వాడేవారు అప్రమత్తంగా ఉండక తప్పదు. అలాంటి కంటెంట్‌ను తక్షణం తొలగించడం, పోలీసులకు ఫిర్యాదు చేయడమే మార్గం. అదే సమయంలో విద్యాలయాల్లో లైంగిక విజ్ఞానాన్ని సమగ్రంగా బోధించి, పిల్లల్లో అవగాహన కల్పించాలంటూ ప్రభుత్వానికి సుప్రీమ్ చేసిన సూచన విలువైనది. బిడియపడకుండా తల్లితండ్రులు, గురువులు పిల్ల లకు విషయాలను వివరించడం మేలు. శారీరకంగా, సామా జికంగా, చట్టపరంగా అవగాహన పెరి గితే అకృత్యాల్ని అడ్డుకోవడం సులభమవుతుంది. ఇలాంటి కేసులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్న సంకేతం సుప్రీమ్ తాజా తీర్పు అందించడం అన్ని విధాలా ఆహ్వానించదగ్గ పరిణామం.

## మోదీజీ శక్తిమంతమైన నాయకుడు.. కానీ దేవుడు కాదు



న్యూఢిల్లీ: ఢిల్లీ రెండు రోజుల అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నేటి నుంచి ప్రారంభమయ్యాయి. అతిషీ ముఖ్యమంత్రి అయిన తర్వాత సభ జరగడం ఇదే తొలిసారి. ఇందులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అంతకుముందు సభ ప్రారంభం కాగానే విపక్షాలు దుమారం రేపాయి. అనంతరం స్పీకర్ రాంనివాస్ గోయల్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు. నన్ను, మనీష్ సిసోడియాను చూసి ప్రతిపక్ష నేతలు బాధపడతారని అరవింద్ కేజ్రీవాల్ తన ప్రసంగంలో అన్నారు. మోదీజీ శక్తిమంతమైన నాయకుడు. ఆయన దగ్గర అపారమైన డబ్బు ఉంది. కానీ మోదీ దేవుడు కాదు.. మా దగ్గర కూడా కొంత శక్తి ఉందన్నారు. లక్షలాది ప్రజల ప్రార్థనల వల్లే నేను జైలు నుంచి విడుదలయ్యాను అని అన్నారు. కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలిపారు. నాలుగు రోజుల క్రితం బీజేపీకి చెందిన ఓ పెద్ద నాయకుడిని కలిశాను. నన్ను జైలుకు పంపితే ఏం వచ్చింది అని ఆ నాయకుడిని అడిగాను. ఢిల్లీని స్తంభింపజేశామని అన్నారు. ఢిల్లీ మొత్తం స్తంభించిందా అని అడిగారు. నా జీవితంలో ఇలాంటి సందర్భాలు మూడు జరిగాయని, 2006లో తొలిసారిగా ఆదాయపు పన్ను శాఖ జాయింట్ కమిషనర్ పదవికి రాజీనామా చేశానన్నారు. 2014లో రెండోసారి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఇప్పుడు మూడోసారి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. నాకు ఏ పదవిపైనా అత్యాశ లేదు. ఒకవైపు బీజేపీకి చెందిన ఓ నాయకుడు.. 75 ఏళ్లు దాటిన తమ నేతలందరికీ రిటైర్మెంట్ ఇస్తున్నారు కానీ ఆయన మాత్రం ఈ నిబంధనను పాటించడం లేదన్నారు.

## దెబ్బకొడితే కేసీఆర్‌కు దిమ్మ తిరిగింది : ఎంపీ ఈటల



**హైదరాబాద్, :** గత బీఆర్ఎస్ సర్కార్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ పేదల కళ్లలో మట్టి కొడుతోందని, కేసీఆర్ కూడా ఇలాగే విర్రవీగి ఏమయ్యాడో అందరూ చూశారని ఈటల మండిపడ్డారు. గురువారం మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం మల్లంపేట గ్రామంలో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యమానికి హాజరైన ఆయన కాంగ్రెస్ సర్కారు తీరును తూర్పారబట్టారు. రేవంత్ రెడ్డిని ఎన్నుకున్న పాపానికి హైదరాబాద్‌లోని పేదలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇంకా ఎంతమంది పేదల కళ్ళలో మట్టి కొడుతుందని, ఎంతమంది జీవితాలను బుగ్గిపాలు చేస్తుందని ప్రశ్నించారు. రేవంత్ సర్కార్ హైడ్రా పేరుతో పేదలపై చేస్తున్న దౌర్జన్యాలకు త్వరలోనే తగిన మూల్యం చెల్లించక తప్పదని, నీయబ్బ జాగీరా? అని అడుగుతున్నామని ఫైర్ అయ్యారు.కేసీఆర్ కూడా ఇలానే విర్రవీగాడని..చివరికి ఏమయ్యాడో ప్రజలు చూశారని, దెబ్బకొడితే దిమ్మ తిరిగిందని అన్నారు. పేదల బతుకుల్లో మట్టి కొడితే వారి ఉసురు తగలకుండా పోదని ఈటెల హెచ్చరించారు.

## కేసీఆర్ విజయాన్ని తమ ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్



**హైదరాబాద్, :** మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని, ఎవరు అవునన్నా.. కాదన్నా అదే నిజమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు.గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలన వ్యవసాయ రంగానికి ఒక సువర్ణ అధ్యాయం అని తెలిపారు. 2023-24 ఏడాదికి గాను వరి ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానంలో, పత్తి ఉత్పత్తిలో 3వ స్థానంలో నిలిచిందన్నారు. దీనిపై గురువారం ట్వీట్ చేసిన హరీశ్ రావు.. ఈ ఘనత మంత్రం వేస్తేనో.. మాయ చేస్తేనో జరిగిందని కాదని చెప్పారు. ఇదంతా ఒక్క రోజులోనూ జరిగింది కాదని, కేసీఆర్ తొమ్మిదేళ్ల కృషి, పట్టుదల, విజనరీ లీడర్ షిప్ వల్ల సాధ్యపడిందన్నారు. అయితే, కేసీఆర్ కష్టపడి సాధించిన విజయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఖాతాలో వేసుకున్నదని సెటైర్లు వేశారు. పంటల సాగులో మేటి మన తెలంగాణ..దేశానికే ఆదర్శం మన తెలంగాణ అని చెప్పుకొచ్చారు.కానీ, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫైర్ అయ్యారు.

## రైతులకు శుభవార్త.. ఆ రోజున పీఎం కిసాన్ నిధుల విడుదల




న్యూఢిల్లీ: దేశ వ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు కేంద్రం శుభవార్త చెప్పింది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 18వ విడత నిధుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు అక్టోబర్ 5వ తేదీ నుంచి పీఎం కిసాన్ నిధులను విడుదల చేయనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించిన వివరాలను పీఎం కిసాన్ సమ్మాన్ వెబ్‌సైట్‌లో పరిశీలించాలని కోరింది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద అర్హులైన రైతులకు ప్రతి 4 నెలలకు రూ.2,000 చొప్పున, ఏడాదికి రూ.6,000 ఆర్థిక సాయాన్ని కేంద్రం అందజేస్తున్న విషయం తెలిసిందే. ఏప్రిల్-జూలై, ఆగస్టు- నవంబర్, డిసెంబర్-మార్చి నెలల్లో 3 వాయిదాల్లో పీఎం కిసాన్ నిధులను రైతుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం జమ చేస్తున్నది. 16వ విడత ఈ ఏడాది జూన్ 18న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు. యూపీలో ఫిబ్రవరిలో విడుదలైంది. 17వ విడత నిధులనుని వారణాసిలో 9.26 కోట్ల మంది రైతులకు 17వ విడతగా రూ.21,000 కోట్లను ప్రధాని మోడీ అర్హుల ఖాతాల్లో జమచేశారు.

## చాకలి ఐలమ్మ జయంతి.. సీఎం రేవంత్ ఏమన్నారంటే?



**హైదరాబాద్, :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ముందుగా ఆమె చిత్రాపటానికి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. గడీల వ్యవస్థపై గళమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ.. బహుజనుల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ఆమె ప్రతీక అని కొనియాడారు. కోఠి మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెడతామని ఇటీవల రవీంద్రభారతిలో జరిగిన ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. అంతేగాకుండా, ఆమె కుటుంబ సభ్యులు ప్రభుత్వంలో భాగస్వాములు కావాలిని ఆశించారు.ఆమె మనువరాలు శ్వేతను మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా నియమిస్తామని సీఎం రేవంత్ వెల్లడించారు.మహిళా లోకానికి స్ఫూర్తిగా నిలుస్తున్న వీరనారి చాకలి ఐలమ్మ పేరును కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టిన విషయాన్ని గుర్తుచేశారు. చాకలి ఐలమ్మ వారసులకు సముచిత గుర్తింపును కల్పించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# ప్రయత్నం మంచిదే!




ఇటీవల కన్నుమూసిన మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి మన దేశాన్ని అందమైన ఒక పూల బొకేతో పోల్చారు. రంగురంగుల పూలన్నీ ఒక చోట చేరి, ఆ బొకేకి అందాన్ని చేకూర్చినట్టు భారతంలో భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న ప్రాంతాలు, రకరకాల భాషలు, పలురకాల సాంప్రదా యాలు వెరసి మరేదేశంలో లేని విధంగా మన దగ్గర భిన్నత్వంలో ఏకత్వమనేది శతాబ్దాలుగా పరిఢవిల్లుతోందని ఆయన నొక్కి వక్కాణిం చారు. అదే కోవలో మహత్తర, వీరోచిత సాయుధ రైతాంగ పోరాటం జరిగిన తెలంగాణ గడ్డ గంగా జమునా తెహజీబ్కు ప్రతీకగా నిలిచింది. భాషలు, మతాలు వేరైనా, మనమంతా భాయి భాయి అంటూ హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు గురజాడ చెప్పినట్టు అన్నదమ్ముల వలె కలగలిసి తిరుగుతున్నారు. అయితే కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ఈ సోదరతత్వాన్ని విడదీసి, పరమత సహనానికి బీటలు వార్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో ఎనిమిది మంది ఎంపీలను గెలిచిన కమలం పార్టీ ఇక్కడ ఏ మూలన ఏం జరిగినా, దాన్ని తనకు అనుకూలంగా మలుచు కునేందుకు ప్రయత్నిస్తోంది. భావోద్వేగాలను రెచ్చగొట్టేందుకు అది కుయుక్తులు పన్నుతోంది. వ్యక్తిగత విభేదాలకు మతం రంగు పూస్తూ.. మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు అది కుట్రలు పన్నుతోంది. వాటికి సామాన్య ప్రజలు బలవుతుండటం ఆందోళనకరం. దాని ఉచ్చులో కొందరు పావులుగా మారుతున్నారు. ఇటీవల ఆసిఫాబాద్ జిల్లా జైనూరులో జరిగిన ఘటన ఈ కోవలోకే వస్తుంది. గతంలో అదే జిల్లాలోని భైంసాలో ఆ పార్టీ మత ఉద్రికత్తలను రెచ్చగొట్టిన తీరు మనకు గుర్తే. ఇప్పుడు మరో కొత్త ప్రాంతమైన జైనూరులో కూడా అదే తరహాలో చిచ్చుపెట్టేందుకు, తద్వారా రాజకీయలబ్ది పొందేందుకు కాషాయ పార్టీ చూస్తోంది. ఆయా ఘటనలను విచారించి, నిజా నిజాలను నిగ్గు తేల్చాల్సింది, బాధితులకు న్యాయం చేయాల్సింది, బాధ్యులను శిక్షించాల్సింది పోలీసులు, కోర్టులు. కానీ ధరలు, నిరుద్యోగం, పేదరికం, ఆకలిచావులు, రైతుల ఆత్మహత్యలు, సీజనల్ వ్యాధుల్లాంటి ప్రజల దైనందిన సమస్యల గురించి ఒక్కరోజు కూడా పట్టించుకోని బీజేపీ జైనూరు లాంటి ఘటనల్లో మాత్రం జోక్యం చేసుకోవటం అత్యంత విడ్డూరం. ఆయా విషయాల్లో ఒక రాజకీయ పార్టీగా అన్నింటికి మతం రంగు పులమటం, తద్వారా చిలువలు పలువలు చేయటం దానికే చెల్లింది. ఇక్కడ మనం ఒక విషయాన్ని సీరియస్గా గమనించాలి. గత కొన్నేండ్లుగా రాష్ట్రంతోపాటు దేశంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పట్టు కోసం బీజేపీ అనేక రకాల ప్రయోగాలు చేస్తోంది. వనవాసీ కళ్యాణ పరిషత్ తదితర సంస్థల పేర్లతో వారిలోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది, అలా ప్రయత్నించి కొన్నిచోట్ల సఫలీకతమైంది, ఫలితాలు సాధించింది. జైనూరుతో పాటు ఆ జిల్లాలోని అనేక గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో సరైన ఉపాధి అవకాశాల్లేకపోవటం సమస్యలకు ప్రధాన కారణం. దీంతో ఆదివాసీలు, ఇతర గిరిజనుల మధ్య పచ్చగడ్డేస్తే భగ్గుమంటోంది. ఈ పరిస్థితిని బీజేపీ తనకు అనుకూలంగా మలచుకుంది. ఆదివాసీలను రెండు వర్గాలుగా విడదీసి, వారిలో వారికి చిచ్చుపెట్టి, వారితో మైదాన ప్రాంత గిరిజనులకు గొడవలు సృష్టించి, నానా యాగీ చేస్తోంది. మరోవైపు జానీ మాస్టర్ వ్యవహారంపై కూడా రచ్చ చేసేందుకు బీజేపీ కాసుక్కూర్చుంది. ఈ అంశంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు ఇక్కడ గమనార్హం. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నేటి కేంద్ర మంత్రి బండి సంజరు'మసీదులన్నీ కూలుస్తాం' అంటూ ప్రమాదకరమైన కామెంట్లు చేయటం ఆ పార్టీ విద్వేష బీజాలకు పరాకాష్ట. 'శవాలు, శివలింగాలు' అంటూ ఆయన వ్యాఖ్యానించటాన్నిబట్టి తన పార్టీ 'ఉద్దేశమేంటో' చెప్పకనే చెప్పారు. బహుశా ఇలాంటి ప్రమాదాలను రాష్ట్ర మంత్రి సీతక్క ముందే పసిగట్టారు కాబోలు. మతతత్వ శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. దుష్టశక్తులు పేట్రేగేందుకు అవకాశమివ్వొ ద్దంటూ జనాలను అప్రమత్తం చేశారు. అంతేకాదు నిజాం హయం నుంచి ఆదిలాబాద్ వంటి ప్రాంతాల్లో సఖ్యతగా మెలిగిన ఆదివాసీ, మైనారిటీ వర్గాల మధ్య విభేదాలు తలెత్తడం పట్ల విచారం వ్యక్తం చేస్తూనే ఇలాంటి సమస్యలను పైపైన చూడకూడదనీ, వాటి మూలాల్లోకి వెళ్లాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మైనారిటీల పట్ల యువతలో వ్యతిరేక భావనను పెంపొం దిస్తున్న దుష్ట శక్తులపట్ల కఠినంగా వ్యవహరించాలంటూ ఆమె ఆదేశించారు. ఇదే సమయంలో జైనూరు ప్రాంతంలో శాంతిని నెలకొల్పేందుకు త్వరలోనే ప్రభుత్వం తరపున ఒక ఉమ్మడి సమావేశాన్ని నిర్వహిస్తామంటూ ఆమె భరోసా నివ్వటం హర్షణీయం. అదే సమయంలో 'మైనారిటీ శక్తులు' కూడా హద్దు దాటితే 'చట్టం తన పని తాను చేసుకు పోతుంది' అని చెప్పటం ద్వారా మతతత్వ శక్తులకు ఎలాంటి అవకాశం, ఆస్కారం ఇవ్వకుండా చూడటం కూడా సరైందే. ఈ విషయంలో ఆదిలాబాద్ ఇంచార్జి మంత్రిగా సీతక్క చొరవను, కృషిని అభినందించి తీరాలి. అయితే ఆమె ప్రయత్నమొక్కటే ఇక్కడ సరిపోదు. ఇలాంటి సున్నిత అంశాలను పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత నేటి రేవంత్ సర్కార్పై ఉంది. ప్రజల మధ్య చిచ్చుపెట్టే అరాచక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్న సంకేతాన్ని అది ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పంపాలి. అప్పుడే ఏచూరి చెప్పిన మన పూల బొకే మరింత అందంగా కనబడుతుంది.

# డిపాజిట్ల సంక్షోభం





'బండికి రెండు చక్రాలు ఎలాగో బ్యాంకింగ్ రంగానికి డిపాజిట్లు, రుణాలు కూడా అటువంటివే. దేశ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలకమైన బ్యాంకింగ్ రంగం సజావుగా సాగాలంటే డిపాజిట్లు, రుణాల నడక కూడా సక్రమంగా ఉండాలి.' కొద్ది రోజుల క్రితం రిజర్వు బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ అన్న మాటలివి! బ్యాంకింగ్ రంగం డిపాజిట్ల సంక్షోభం ఎదుర్కుంటోందంటూ వార్తలు వచ్చిన నేపథ్యంలో జరిగిన రిజర్వుబ్యాంకు బోర్డు సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. డిపాజిట్లకు, రుణాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాలని, డిపాజిట్లుగా వచ్చిన నిధులను అవసరమైన వారికి రుణాలుగా ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశానికి హాజరైన ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ డిపాజిట్ల సేకరణ కోసం ఆకర్షణీయమైన, వినూత్న పథకాలను ప్రవేశ పెట్టాలని చెప్పడంతో పాటు, మరికొన్ని సూచనలు చేశారు. రిజర్వుబ్యాంకు తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం జూన్ 2023 నాటికి మొత్తం దేశీయ డిపాజిట్లు 4.8 శాతం తగ్గినట్లు నివేదిక పేర్కొంది. 1995 తరువాత వార్షిక డిపాజిట్లలో ఈ స్థాయి తగ్గుదల నమోదు కావడం ఇదే మొదటిసారి. గత ఏడాది 43.5 శాతంగా ఉన్న కరెంటు అకౌంట్, సేవింగ్స్ అకౌంట్ (సిఎఎస్ఎ) డిపాజిట్లు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 41 శాతానికి తగ్గాయి. ఇది దాదాపుగా కరోనా వ్యాప్తికి ముందున్న సంవత్సరాలకు సమానం! రిజర్వు బ్యాంకుతో పాటు ఎస్‌బిఐ నివేదిక కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. రానున్న రోజుల్లో ఈ క్షీణత మరింతగా కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ స్థాయిలో బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గడానికి దారితీసిన అసలైన కారణాలను రిజర్వుబ్యాంకు గానీ, ప్రభుత్వంగానీ గుర్తించిందా అన్నదే అసలైన ప్రశ్న! ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో (ఏప్రిల్ నెలలో) రిజర్వుబ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారమే మన దేశంలో పొదుపు గణనీయంగా పడిపోయింది. దేశంలోని కుటుంబాల నికర పొదుపు 47 ఏళ్ల కనిష్టానికి పడిపోయిందని ఆ నివేదికలో రిజర్వు బ్యాంకు పేర్కొంది. 2022లో దేశ జిడిపిలో 7.3 శాతంగా ఉన్న పొదుపు 2023లో 5.3 శాతానికి పడిపోయింది. బ్యాంకుల డిపాజిట్లతో పాటు స్టాక్స్‌ను కూడా పరిగణలోకి తీసుకుని ఈ పొదుపు లెక్కలను ఆర్‌బిఐ రూపొందించడం గమనార్హం. ఆ నివేదికలోనే కుటుంబాల అప్పులు గణనీయంగా పెరుగుతున్నాయని కూడా ఆర్‌బిఐ పేర్కొంది. 2023 ఆర్థిక సంవత్సరంలో ఈ రుణాల మొత్తం దేశ జిడిపిలో 5.8 శాతంగా ఉంది. 1970 తరువాత కుటుంబాల రుణం ఈ స్థాయిలో పెరగడం ఇది రెండోసారి! అప్పులు పెరిగితే కష్టపడి సంపాదించిందంతా దానిని తీర్చడానికే సరిపోతుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక పొదుపు చేయడానికి అవకాశం ఎక్కడిది? ఒకప్పుడు పొదుపు చేయడమంటేనే వివిధ దేశాల్లోనే ప్రజలు భారత్‌ను గుర్తుచేసుకునే వారు. చుక్కలను దాటి పరుగులు తీస్తున్న ధరలు ఆ పరిస్థితిని మార్చివేస్తున్నాయి. కనీస అవసరాలను తీర్చుకోవడానికే సామాన్యులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. మార్కెట్ అధ్యయన సంస్థ కాంతర్ రెండు రోజుల క్రితం విడుదల చేసిన ఒక నివేదిక సామాన్యులపై ధరాఘాతం ఏ స్థాయిలో ఉందో తెలియచేస్తోంది. దేశ వ్యాప్తంగా వివిధ నగరాల్లో ఈ సంస్థ చేసిన అధ్యయనం ప్రకారం నిత్యావసరాల కోసం 2022వ సంవత్సరం ఏప్రిల్, మే, జూన్ (త్రైమాసికం)లో చేసిన ఖర్చు కంటే ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలల్లో 18 శాతం అధికంగా భారతీయ కుటుంబాలు ఖర్చు చేశాయి. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేశామని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో భిన్నమైన పరిస్థితులున్నాయని ఈ నివేదికలో పేర్కొన్నారు. ఈ కాలంలో ఔషధాల వ్యయం కూడా రెట్టింపైంది. పిల్లల చదువులు, పెళ్లిళ్లు, ఇంటి అద్దెలు వంటివి దీనికి అదనం! పెరిగిన ఖర్చులకు తగ్గట్టుగా ప్రజల నిజ వేతనాలు పెరగడం లేదన్నది సుస్పష్టం. కొంచెం అటుఇటుగా పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లోనూ కొనసాగుతున్న ఈ పరిస్థితులను మార్చాలంటే ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి. అధిక ధరలకు కళ్లెం వేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున కల్పించాలి. అప్పుడే ప్రజల చేతుల్లో డబ్బు ఉంటుంది. పొదుపు చేయడం సాధ్యమవుతుంది. ఈ చర్యలు తీసుకోకుండా వడ్డీ రేట్లను పెంచినా ఫలితం శూన్యం!

# కాదేదీ కల్తీకి అనర్హం



తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణలు రాజకీయంగా, సామాజికంగా ప్రకంపనలు సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. ఏడుకొండల వాడి ప్రసాదం ఒక్కటే కాదు దేశంలో పాలు, జున్ను, పండ్లు, కూరగాయలు కూడా రసాయనాల కల్తీతో వినియోగదారులను అస్వస్థత పాలు చేసే సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని వింటున్నాం. క్రిమి సంహారక మందులు, ఎరువులు అతిగా వాడడం వల్ల పంటలు, కూరగాయలు, పండ్లు విషతుల్యమవుతున్నాయని శాస్త్రవేత్తలు పదేపదే హెచ్చరిస్తున్నారు. మామిడి, బొప్పాయి వంటి పండ్లు, బెల్లం రంగు, రుచి రావడానికి రసాయనాలు వాడుతున్నారు. దీన్ని బట్టి కల్తీకి కాదేదీ అనర్హం అన్న సామెత సార్థకమవుతోంది. తిరుపతి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంపై మరింత శాస్త్రీయపరమైన దర్యాప్తు జరగాల్సి ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఇటువంటి ప్రఖ్యాత క్షేత్రాల్లో ప్రసాదం లేదా ఆహార నాణ్యతను పరీక్షించే వ్యవస్థ ఏ విధంగా ఉంటోంది? నాణ్యతా ప్రమాణాలు ఉల్లంఘించినప్పుడు ఏ చర్యలు తీసుకుంటారు? రాష్ట్ర స్థాయిలో లేదా జాతీయ స్థాయిలో ఆహార కల్తీ నియంత్రణాధికారులు నాణ్యతను ఎలా పర్యవేక్షిస్తారు? ఇవన్నీ ఎదురయ్యే ప్రశ్నలు.. జాతీయ స్థాయిలో కల్తీ అన్నది వ్యవస్థీకృతమై పోతోంది. రాష్ట్రాల్లో మధ్యాహ్న భోజన పథకం ఎంత విజయవంతంగా సాగుతున్నా కల్తీ కారణంగా ఒడిదుడుకులు తప్పడం లేదు. పౌల్ట్రీలో యాంటీబయోటిక్స్ ప్రభావం లేదా నీటిలో ఆర్సెనిక్, సీసం లోహాల మూలకాలు ఇవన్నీ ఆహారం నాణ్యతను దెబ్బతీస్తుంటాయి. సుగంధ ద్రవ్యాలు, వంటకు వినియోగించే పాత్రలు కూడా చాలా వరకు కల్తీకి దోహదకాలుగా ఉంటున్నాయి. దేశంలో లెడ్ క్రోమేట్ రసాయన మూలకం ఎంతవరకు వ్యాపించిందో స్టాన్‌ఫర్డ్ యూనివర్శిటీ చేపట్టిన అధ్యయనం లో కొన్ని వాస్తవాలు



బయటపడ్డాయి. దేశంలోని 17 నగరాల నుంచి నమూనాలు సేకరించి పరిశీలించగా దాదాపు అన్ని నమూనాల్లో 14% వరకు లెడ్ క్రోమేట్ లోహం అత్యధిక స్థాయిల్లో ఉన్నట్టు తేలింది. పాట్నా, గువాహటి, చెన్నై నగరాల్లో లెడ్ అవశేషాలు బాగా కనిపించాయి. ఇక పాడి పరిశ్రమలో కీలక పాత్ర వహించే కోఆపరేటివ్‌ల్లో సగానికి సగం అసంఘటిత కార్మికులే ఉంటారు. నెయ్యి వంటి పదార్థాలను ప్రాసెస్ చేసేది వీరే. 2016 లో పార్లమెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం భారతీయులు ప్రతి ముగ్గురిలో ఇద్దరు వినియోగించే పాలలో డిటెర్జెంట్, కాస్టిక్ సోడా, యూరియా, పెయింట్ కల్తీలుగా ఉంటున్నాయని వెల్లడైంది. గత ఆగస్టులో పార్లమెంట్ అందించిన డేటా ప్రకారం 2022 23 లో పరీక్షించిన ఆహార పదార్థాల నమూనాల్లో కల్తీలు ఉన్నాయని బయటపడింది. ఆహార తనిఖీలు తరచుగా జరగక పోవడం, కల్తీని కనుక్కునే సిబ్బందిలేకపోవడం ఇవన్నీ యథేచ్ఛగా సాగడానికి దోహదమవుతున్నాయి. ఎక్కడైనా, ఏదైనా కల్తీ జరుగుతున్నట్టు తెలిస్తేనే దాడులు చేస్తుంటారు. ఆ ఆహారాన్ని సీజ్ చేస్తుంటారు. ఇటీవల మాగ్గీ మసాలా కేసు, ఈథలిన్ ఆక్సైడ్ కుంభకోణం వెలుగులోకి వచ్చాయి. అయితే ఏం జరిగిందో దాడులు ఎందుకు చేశారో ఎవరికీ తెలీదు. తిరుపతి లడ్డూ కల్తీ సంఘటన భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసినప్పటికీ ఆ ఒక్క క్షేత్రంలోనే ఇలా జరుగుతోందనీ, దీనితో విస్తృతమైన తనిఖీలు, శాస్త్రీయ పరిశోధనలు వల్ల దేశంలో కల్తీ కాటుకు అకస్మాత్తుగా బ్రేకులు పడిపోతాయని కూడా నమ్మలేం. ప్రజల్లో అవగాహనతో పాటు సరైన తనిఖీ వ్యవస్థ ఉన్నప్పుడే కొంతవరకు దీన్ని నివారించగలం. నెయ్యి కల్తీ గురించి కొన్ని క్షేత్రస్థాయి వాస్తవాలు ప్రస్తావించవలసి ఉంది. డైరీ పరిశ్రమలో ఒక కిలో నెయ్యి తయారీకి ఉత్పత్తి వ్యయం రూ. 550 వరకు అవుతుండగా, ఎవరో ఒకరు కల్తీ చేసిన నెయ్యిని కిలో రూ. 345 కే విక్రయిస్తున్నారు. దీని వల్ల వాస్తవంగా నాణ్యమైన నెయ్యి ని తయారు చేసే రైతు, కల్తీ వ్యాపారస్తునితో పోటీ పడలేకపోతున్నాడని ఇండియన్ డైరీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రూపీందర్ సింగ్ శోధీ ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఇప్పుడు తిరుపతి సంక్షోభం డైరీ ఉత్పత్తులపై వ్యతిరేక ప్రభావం చూపించినా మరోవైపు దీని వల్ల నాణ్యతను పాటించే ప్రముఖ వ్యాపార సంస్థలకు డిమాండ్ కూడా పెరుగుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ముక్కూముఖం తెలియని బ్రాండ్ల పాలను, పాల ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వినియోగదారులు వెనుకాడక తప్పదు. ఆలయాలు, గురుద్వారాలు వంటి ఆరాధనా వ్యవస్థలు తక్కువ ధరకు సరఫరా చేయడానికి సిద్ధపడే బిడ్డర్లను విడిచిపెట్టి, నాణ్యత కోసం ధర ఎక్కువైనా ప్రామాణికాలు పాటించే ప్రముఖ కంపెనీల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతుంది. ఫలితంగా నాణ్యత పాటించే అసలైన ఉత్పత్తిదారులకు మేలు జరుగుతుందని రూపీందర్ సింగ్ ఈ సందర్భంగా ఉదహరించడం గమనార్హం.

## ముడా కుంభకోణం కలకలం.. సీబీఐ విషయంలో కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం




బెంగళూరు: మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) స్కాం కేసులో సీఎం సిద్దరామయ్య విచా రణను ఎదుర్కొనున్న వేళ కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ విచారణను అనుమతిస్తూ గతంలో మంజూరు చేసిన నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకుంది. ఈ మేరకు గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయించింది. కుంభకోణం కేసులో వాస్తవాలు వెలుగులోకి వచ్చేందుకు సీబీఐతో దర్యాప్తు జరపాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. సీఎంపై సీబీఐ విచారణను నిరోధించడానికే కాంగ్రెస్ సర్కార్ ఈ చర్య తీసు కున్నట్లు తెలుస్తోంది. అయితే సీబీఐ పక్షపాతంగా వ్యవహరించడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర న్యా యశాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ తెలిపారు. సీఎం సిద్ధరామయ్య ఎదుర్కొంటున్న భూ కుంభకోణం ఆరో పణలకు, దీనికి ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. 'కేంద్ర దర్యాప్తు సంస్థ దుర్వినియోగానికి గురవుతోంది. పక్షపాతంతో వ్యవహరిస్తోంది. అందుకే ఈ నిర్ణయం తీసుకుంటున్నాం' అని తెలిపారు. కాగా ముడా భూ కుం భకోణం కేసులో సీఎం సిద్ధరామయ్యపై విచారణకు గవర్నర్ అనుమతివ్వడాన్ని బుధవారం హైకోర్టు సమ ర్థించిన విషయం తెలిసిందే. ఈ అనుమతిని సవాల్ చేస్తూ సీఎం వేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ.. గవర్నర్ చర్ యలుచట్ట ప్రకారం ఉన్నాయని తెలిపింది. కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో సీబీఐ విచారణకు ఆదే శించింది. అనంతరం ఈ కుంభకోణంలో సిద్ధరామయ్యపై విచారణ జరపాలని లోకాయుక్త పోలీసులను ప్రజా ప్రతినిధుల ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఆయనపై సీఆర్పీసీ సెక్షన్ 156(3) కింద కేసు నమోదు చేయాలని ఆదేశించింది. డిసెంబర్ 24 లోగా విచారణ నివేదికను కోర్టుకు అందజేయాలని పోలీసులకు సూ చించింది. ఇదిలా ఉండగా ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం.. రాష్ట్రంలో నేర పరి శోధనలను స్వేచ్ఛగా నిర్వహించేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థకు(సీబీఐ) ప్రభుత్వం గతంలో అనుమతి ఇచ్చింది.

## రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ వెనకాడదు : చిదంబరం సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రిజర్వేషన్లను తొలగించేందుకు వెనుకాడదని, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి పీ చిదంబరం అన్నారు. ఇది ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈడబ్ల్యూఎస్) 10 శాతం కోటా కల్పించే 103వ సవరణ రిజర్వేషన్లకు విఘాతం కలిగించడమేనని మండిపడ్డారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. కేంద్రలోని బీజేపీ సర్కార్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రిజర్వేషన్లను పూర్తిగా రద్దే చేసేందుకు మోదీ ప్రభుత్వం వెనకాడబోదని వ్యాఖ్యానించారు. రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను తొలగిస్తారంటూ లోక్‌సభ ఎన్నికల ముందు నుంచే కాంగ్రెస్ ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేసిందా అనే ప్రశ్నకు చిదంబరం స్పందిస్తూ.. రాజ్యాంగాన్ని బీజేపీ కచ్చితంగా సవరిస్తుందని, దాని కోసం వారు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

పరువు నష్టం కేసులో ఎంపీ సంజయ్‌రౌత్‌కు 15 రోజులు జైలు

సార్వత్రిక ఎన్నికల్లో పూర్తి మెజార్టీ రానప్పటికీ, బీజేపీ రాజ్యాంగాన్ని సవరించాలని యోచిస్తోందని ఆయన అన్నారు. మోదీ ప్రభుజర్వేషన్లనుత్వం రి తొలగించడానికి అయినా తగ్గించడానికి అయినా వెనకాడదని పేర్కొన్నారు. అలాగే కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందని మండిపడ్డారు. కొన్ని రాష్ట్రాల్లోనే పక్షపాతంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుందని విమర్శలు గుప్పించారు. అయితే జాతీయ రహదారులను నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో ఎన్డీయే సర్కార్ ఘనత సాధించిందని తెలిపారు. అలాగే డిజిటల్ లావాదేవీల విషయంలో భారత్ పురోగతి సాధించిందని తెలిపారు. నగదు అవసరం లేకుండా డిజిటల్ విధానంలో పేమెంట్లు జరుగుతున్నాయని. ఇది అభినందించదగిన విషయమని పేర్కొన్నారు.

## పరువు నష్టం కేసులో ఎంపీ సంజయ్‌రౌత్‌కు 15 రోజులు జైలు



ముంబై: శివసేన(ఉద్ధవ్ వర్గం) రాజ్యసభ ఎంపీ సంజయ్ రౌత్‌కు న్యాయస్థానంలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. పరువు నష్టం కేసులో సంజయ్‌రౌత్‌కు ముంబై కోర్టు 15 రోజులు జైలు శిక్ష విధించింది. బీజేపీ మాజీ ఎంపీ కిరీట్ సోమయ్య భార్య మేధ సోమయ్య దాఖలు చేసిన పరువునష్టం కేసులో ఆయనకు 15 రోజులు జైలు శిక్ష విధిస్తూ ముంబై కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 500 కింద రౌత్‌ను దోషిగా నిర్ధారిస్తూ.. ఆయనకు రూ.25 వేలు జరిమానా కూడా విధిస్తున్నట్లు వెల్లడించింది. మేధ సోమయ్య ముంబైలోని రుయా కళాశాలలో ఆర్గానిక్ కెమెస్ట్రీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆమె యువ ప్రతిష్టాన్ అనే స్వచ్ఛంద సంస్థ నడుపుతున్నారు. అయితే తన ఎన్జీవతో కలిసి ఆమె రూ.100 కోట్ల మరుగుదొడ్ల కుంభకోణానికి పాల్పడినట్లు రౌత్ ఆరోపించారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పలు మీడియాల్లో కథనాలు ప్రసారం అయ్యాయి.

ఎన్నాళ్లు జైల్లో ఉంచుతారు?.. ఈడీకి సుప్రీం కోర్టు మందలింపు

వీటిని ఖండించిన కిరీట్ సోమయ్య సతీమణి మేధ.. ఎలాంటి ఆధారాలు లేకుండా తమపై తప్పుడు ఆరోపణలు చేశారని కోర్టును ఆశ్రయించారు. 2022 నుంచి రౌత్ తనకు వ్యతిరేకంగా ప్రకటనలు చేస్తున్నారని, అవి పలు పత్రికలు, ఎలక్ట్రానిక్‌తోపాటు సోషల్ మీడియాలోనూ ప్రచురితమయ్యాయని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. తనతోపాటు తన భర్తపై సంజయ్ రౌత్ పూర్తిగా నిరాధారమైన ఆరోపణలు చేశారని చెబుతూ.. పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు సంజయ్ రౌత్ న్యాయవాది, ఆయన సోదరుడు సునీల్ రౌత్ మాట్లడుతూ.. బెయిల్ పిటిషన్ వేస్తామని తెలిపారు. అలాగే ఈ ఉత్తర్వులపై ముంబై సెషన్స్ కోర్టులో అప్పీలు చేస్తామని చెప్పారు.

## ఎన్నాళ్లు జైల్లో ఉంచుతారు?.. ఈడీకి సుప్రీం కోర్టు మందలింపు



న్యూఢిల్లీ: మనీలాండరింగ్ కేసులో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సస్పెండ్ అయిన సివిల్ సర్వెంట్ సౌమ్య చౌరాసియాకు ఆమె కస్టడీలో గడిపిన సమయం, ఆరోపణలు నమోదు చేయకపోవడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని సుప్రీంకోర్టు ఈరోజు(గురువారం) మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అలాగే విచారణలో ఉన్నవారిని ఎన్నాళ్లు జైలులో ఉంచుతారని ఈడీని సుప్రీం కోర్టు ప్రశ్నించింది ఛత్తీసగఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ మాజీ డిప్యూటీ సెక్రటరీగా చౌరాసియా పనిచేశారు. బొగ్గు కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమె నిందితురాలు. సుప్రీం న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపాంకర్ దత్తా, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం సౌమ్య చౌరాసియాకు బెయిల్ మంజూరు చేసింది. ఆమె ఇప్పటికే ఒక సంవత్సరం తొమ్మిది నెలల పాటు కస్టడీలో ఉన్నారని, ఆమె సహ నిందితుల్లో కొందరు ఇప్పటికే మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ట్రయల్ కోర్టుకు హాజరుకాక పోవడం, నిందితులలో కొందరిపై నాన్-బెయిలబుల్ వారెంట్లను అమలు చేయకపోవడం వల్ల అభియోగాలు నమోదు చేయడం సాధ్యం కాదని ఛత్తీస్ హైకోర్టు గతంలో పేర్కొంది. ఈ దరిమిలా, తదుపరి తేదీలో విచారణకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో, తాము పిటిషనర్‌ను మధ్యంతర బెయిల్‌పై విడుదల చేయాలని నిర్దేశిస్తున్నామని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే ఆమె మధ్యంతర బెయిల్‌పై ఉన్నందున తిరిగి సర్వీస్‌లో చేర్చుకోవద్దని, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సస్పెన్షన్‌లో ఉంచాలని కూడా అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. చౌరాసియా తదుపరి కోర్టు విచారణకు హాజరుకావాలని, అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సాక్షులను ప్రభావితం చేయడానికి లేదా సాక్ష్యాలను తారుమారు చేయడానికి ప్రయత్నించవద్దని, ఆమె తన పాస్‌పోర్ట్‌ను ప్రభుత్వానికి అప్పగించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని కూడా అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారిస్తున్న కేసుల్లో నేరారోపణ రేటు ఎంతని? నిందితులను ఎన్నాళ్లు జైల్లో ఉంచుతారంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కాగా ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదించగా, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే, న్యాయవాది పల్లవి శర్మ ఈ కేసులో చౌరాసియా తరపున వాదించారు. సౌమ్య చౌరాసియా 2022 డిసెంబర్‌లో బొగ్గు కుంభకోణంతో సంబంధమున్న మనీలాండరింగ్ కేసులో అరెస్టయ్యారు. తన బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఆదేశాలను చౌరాసియా సుప్రీం కోర్టులో సవాలు చేశారు.

# రూ.ఎనిమిది లక్షల కోట్ల అక్రమ దందా!



దుస్తులు, నిత్యం వినియోగించే వస్తువులు సహా ఫాస్ట్ మూవింగ్ కన్జూమర్ గూడ్స్(ఎఫ్ఎంసీజీ) వంటి ఐదు కీలక విభాగాల్లో అక్రమ మార్కెట్ పెరుగుతోందని ఫిక్కీ తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను ఈ అక్రమ మార్కెట్ విలువ ఏకంగా రూ.7.97 లక్షల కోట్లకు చేరిందని నివేదికలో పేర్కొంది. అక్రమ వ్యాపారాన్ని అరికట్టడానికి కఠిన శిక్షలు, మెరుగైన నిఘా వ్యవస్థను అమలు చేయాలని కేంద్ర సహాయమంత్రి రణ్విత్‌సింగ్ బిట్టు తెలిపారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫిక్కీ) కమిటీ-క్యాస్కేడ్, థాట్ ఆర్బిట్రేజ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సంయుక్తంగా నివేదిక విడుదల చేశాయి. అందులోని వివరాల ప్రకారం..2022-23లో అధికంగా ప్యాకేజ్డ్ ఫుడ్ విభాగంలో రూ.2.23 లక్షల కోట్ల అక్రమ మార్కెట్ జరిగింది. ఇది దేశంలో జరిగిన మొత్తం అక్రమ మార్కెట్‌లో నాలుగో వంతు కంటే ఎక్కువ. వస్త్రాలు, దుస్తుల విభాగంలో అక్రమ వ్యాపారం రూ.4.03 లక్షల కోట్లుగా ఉంది. దేశీయ అక్రమ మార్కెట్‌లో దీని వాటా సగానికిపైగా ఉంది. 2017-18లో ఇది రూ.3.11 లక్షల కోట్లుగా ఉండేది. 29.67% ఈ మార్కెట్ వృద్ధి చెందింది. ఫిక్కి క్యాస్కేడ్ పదో ఎడిషన్ 'మాస్‌క్రేడ్ 2024' కార్యక్రమంలో కేంద్రమంత్రి రణ్విత్‌సింగ్ బిట్టు మాట్లాడుతూ..'దేశ ఆర్థిక వృద్ధిని నాశనం చేసే అక్రమ మార్కెట్‌కు వ్యతిరేకంగా వివిధ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించడంతోపాటు భారీ జరిమానాలు విధించాలి' అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, సీబీఐసీ సభ్యులు రాజీవ్ తల్వార్ మాట్లాడుతూ..'నకిలీ వస్తువులు, స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు అధునాతన సాంకేతికతతో పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. దీనివల్ల రోజూ సగటున 60 అక్రమాలు గుర్తిస్తున్నాం. గత 15 నెలల్లో 3,000 మందిని అరెస్టు చేశాం. రూ.40 కోట్ల విలువైన విదేశీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నాం' అన్నారు.

32,000 మంది ఉద్యోగులు సమ్మె.. 27న చర్చలు

అక్రమ వ్యాపారం అనేది కేవలం భారత్‌కు సంబంధించింది మాత్రమే కాదని, ఇది ప్రపంచ సమస్య అని ఫిక్కీ క్యాస్కేడ్ ఛైర్మన్ అనిల్ రాజ్‌పుత్ అన్నారు. 'ప్రపంచంలోని అన్ని దేశాలు ఈ అక్రమ మార్కెట్‌పై తగిన చర్యలు చేపట్టాలి. అన్ని దేశాలు పరస్పరం సహకరించుకుంటూ ఈ సమస్యను పరిష్కరించాలి' అని చెప్పారు. కార్యక్రమంలో ప్రపంచ కస్టమ్స్ ఆర్గనైజేషన్ కంప్లయన్స్ అండ్ ఫెసిలిటేషన్ డైరెక్టరేట్ డైరెక్టర్ ప్రణబ్ కుమార్ దాస్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆర్బిట్రేషన్ (ఐసీఏ) డైరెక్టర్ జనరల్ అరుణ్ చావ్లా పాల్గొన్నారు.

నివేదికలోని వివరాలు..

ఎఫ్ఎంసీజీ (ప్యాకేజ్డ్ ఫుడ్), ఎఫ్ఎంసీజీ (వ్యక్తిగత, గృహ సంరక్షణ వస్తువులు), మద్యం, పొగాకు, వస్త్రాలు %డ% దుస్తులు వంటి ఐదు విభాగాల్లో అధికంగా అక్రమ రవాణా సాగుతోంది.2022-23లో దేశంలో అక్రమ మార్కెట్ పరిమాణం రూ.7,97,726 కోట్లుగా ఉంది. ఎఫ్ఎంసీజీ (ప్యాకేజ్డ్ ఫుడ్)-రూ.2,23,875 కోట్లు ఎఫ్ఎంసీజీ (వ్యక్తిగత, గృహ సంరక్షణ వస్తువులు)-రూ.73,813 కోట్లు వస్త్రాలు, దుస్తులు-రూ.4,03,915 కోట్లు పొగాకు ఉత్పత్తులు-రూ.30,017 కోట్లు

మద్యం-రూ.66,106 కోట్లు

పెరిగిన జెరోధా లాభం! భవిష్యత్తులో నష్టాలు తప్పవన్న సీఈఓ

దేశీయంగా వివిధ మార్గాల్లో విభిన్న వస్తువులను అక్రమంగా తరలిస్తూ స్థానికంగా మార్కెట్ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా ప్రభుత్వానికి న్యాయబద్ధంగా పన్నుల రూపంలో రావాల్సిన నిధులు సమకూరడం లేదు. దాంతో తప్పక పన్నులు, ఇతర వస్తువుల ధరలు పెంచుతున్నారు. ఏదేమైనా అక్రమ మార్కెట్ సామాన్యుడి నెత్తిన భారంగా మారుతోంది.

# బైడెన్ హెచ్చరిక.. ఇజ్రాయెల్ కవ్వింపు చర్యలు!



టెల్ అవీవ్: ఇజ్రాయెల్-హిజ్బుల్లా మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ అనూహ్య దాడులతో హిజ్బుల్లా సైనిక బలం సగానికి తగ్గింది. ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ హెచ్చరికలు జారీ చేశారు. ఆల్ అవుట్ వార్(అంతటా యుద్ధం సాధ్యమే) అంటూ ఇజ్రాయెల్‌ను ఉద్దేశించి బైడెన్ కామెంట్స్ చేయడంతో.. కవ్వింపు చర్యలకు దిగిన నెతన్యాహు మరిన్ని దాడులకు సన్నద్ధమవుతున్నారు. లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం విధ్వంసం సృష్టిస్తోంది. ప్రస్తుతం హిజ్బుల్లా పరిస్థితి గాజాలోని హమాస్ మాదిరిగానే తయారైంది. కేవలం నాలుగు రోజుల ఆపరేషన్ సమయంలో ఇజ్రాయెల్.. హిజ్బుల్లా 90 శాతం నాయకత్వాన్ని హతమార్చింది. హిజ్బుల్లా సైనిక బలాన్ని సగం నాశనం చేసింది. ఆపరేషన్ నార్తర్న్ యారో కారణంగా.. హిజ్బుల్లా సైనిక మౌలిక సదుపాయాలలో సగం ధ్వంసమైందని ఇజ్రాయెల్, అమెరికా చెబుతున్నాయి. ఐడీఎఫ్ తన నివేదికలో హిజ్బుల్లా అగ్ర నాయకత్వంలో ఇప్పుడు ముగ్గురు వ్యక్తులు మాత్రమే మిగిలి ఉన్నారని చెబుతోంది. వీరు చీఫ్ హసన్ నస్రల్లా, హిజ్బుల్లా దక్షిణ ఫ్రంట్ కమాండర్ అలీ కరాకి, బదర్ యూనిట్ హెడ్ అబూ అలీ. వీరికి కూడా త్వరలోని అంతం చేస్తామని తెలిపింది.

ఆర్మీ చీఫ్ సూచన..

మరోవైపు ఇజ్రాయెల్ లెబనాన్‌లో భూతల దాడులకు సిద్ధవుతోంది. ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ ఈ మేరకు సన్నద్ధం కావాలని తమ బలగాలకు సూచించారు. ఇజ్రాయెల్ ఉత్తర సరిహద్దులో ప్రాంతాల్లో పర్యటించిన ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ సరిహద్దుల్లో వైమానిక దాడులు చేసి ఐడీఎఫ్ బలగాలు లెబనాన్‌లోకి వెళ్లేందుకు మార్గం సుగమం చేస్తామన్నారు. హిజ్బుల్లా లక్ష్యంగా భూతల దాడులకు సిద్ధంగా ఉండాలని సేనలకు సూచించారు. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్ తక్షణమే కాల్పులు విరమణ పాటించాలని పలు దేశాలు హెచ్చరిస్తున్నాయి. అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, సౌదీ అరేబియా, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కొన్ని ఇతర భాగస్వామ్య దేశాలు ఇజ్రాయెల్ తక్షణమే 21 రోజుల కాల్పుల విరమణ చేపట్టాలని పిలుపునిచ్చాయి. ఇక, హిజ్బుల్లాకు ప్రధాన మద్దతు దేశమైన ఇరాన్.. ఇజ్రాయెల్ దాడులను ఖండించింది. వెంటనే కాల్పులను ఆపివేయాలని డిమాండ్ చేసింది.

51 మంది మృతి

ఇదిలా ఉండగా బుధవారం లెబనాన్?పై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగించింది. ఈ ఘనటలో 51 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 223 మందికి తీవ్రంగా గాయాలైనట్లు లెబనాన్? ఆరోగ్య శాఖ తెలిపింది. గత రెండు రోజులతో కలిపి మొత్తంగా 564 మంది ప్రాణాలు కోల్పోగా, 1800 మందికి గాయాలైనట్లు వెల్లడించింది. మృతుల్లో 150 మంది మహిళలు, చిన్నారులే ఉన్నట్లు పేర్కొంది.

భారత్ అలర్ట్..

ఈ పరిణామాల నేపథ్యంలో లెబనాన్‌లో ఉంటున్న తమ పౌరులను భారత్ అప్రమత్తం చేసింది. తక్షణం అక్కడి నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. లెబనాన్‌కు ఇపుడు ఎవరూ రాకూడదని స్పష్టంచేసింది.

# బీఆర్ఎస్‌లో కొత్త 'పంచాయితీ'




గత దశాబ్ద కాలం పాటు బీఆర్ఎస్ అంటే కేసీఆర్.. కేసీఆర్ అంటే బీఆర్ఎస్ అన్నట్లుగా పరిస్థితి ఉండేది. ఆయన చెప్పిందే వేదం.. ఆయన చేసిందే చట్టం అన్నట్లుగా కొనసాగింది. కానీ.. ఎప్పుడైతే ఆ పార్టీ అధికారాన్ని కోల్పోయిందో అప్పటి నుంచి సీన్ రివర్స్ అయింది. ఇప్పుడు ఆ పార్టీ నేతల్లో ఐక్యతారాగం లోపించి.. పార్టీపైనే అసంతృప్తి వ్యక్తం చేసే పరిస్థితి వచ్చింది. గత టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కేసీఆర్‌ను, ఆ పార్టీని అభిమానులు అక్కున చేర్చుకున్నారు. ఉద్యమ నేతగా కేసీఆర్ ఏ పిలుపునిచ్చినా కార్యకర్తలు, అభిమానులు దానిని సక్సెస్ చేశారు. ఉద్యమకాలం నుంచి పార్టీకి అండదండగా నిలిచారు. ఆది నుంచి పార్టీలో కేసీఆర్ చెప్పిందే నడిచింది. ఆయన చెప్పినట్లే నేతల నుంచి కింది స్థాయి నాయకుల వరకూ పాటించారు. ఏనాడూ కూడా, ఎక్కడా కూడా పార్టీలో అసంతృప్తి కనిపించిన దాఖలాలు లేవు. ఆ ఊపులోనే టీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన నేతలు ప్రత్యేక రాష్ట్రం కోసం రాజీనామాలు చేసినా.. మరోసారి అక్కున చేర్చుకున్నారు. ఎన్నిసార్లు ఎన్నికల్లో అన్ని సార్లు ఓటు వేసి గెలిపించుకున్నారు. ఒక్క అసెంబ్లీ ఎన్నికల్లోనే కాదు.. స్థానిక సంస్థల వరకు కూడా ఎక్కడ చూసినా గులాబీ జెండాలు దర్శనమిచ్చాయి. ఉద్యమ సమయంలో ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లడంలోనూ కేసీఆర్ ఇచ్చిన సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగారు. చివరకు ఎలాగోలా రాష్ట్రం అయితే సిద్ధించింది. రాష్ట్రం ఏర్పాటు తరువాత వచ్చిన ఎన్నికల్లోనూ కేసీఆర్‌ను బంపర్ మెజార్టీతో గెలిపించి.. ఆయనకే ముఖ్యమంత్రి హోదా దక్కేలా కార్యకర్తలు కానీ, నాయకులు కానీ కష్టపడ్డారు. అయితే.. కేసీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటికీ అటు పార్టీని, ఇటు ప్రభుత్వాన్ని రెండు కళ్లు అన్నట్లుగా ముందుకు నడిపించారు. ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహిస్తూనే ఏనాడూ పార్టీని ఆయన నిర్లక్ష్యం చేయలేదు. పార్టీ ఊపును మాత్రం అలాగే కొనసాగించారు. అలా.. కార్యకర్తలు, నాయకులు కూడా పార్టీని భుజాన వేసుకొని రెండుసార్లు అధికారంలోకి తీసుకొచ్చారు. అయితే.. పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో బీఆర్ఎస్ నేతల్లో ఓ ప్రచారం ఉంది. ఆ పదేళ్లు కింది స్థాయి కార్యకర్తలను, నాయకులను అటు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కానీ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్ కానీ, ఇతర ముఖ్యనేతలు పెద్దగా పట్టించుకోలేదని అపవాదు ఉంది. ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకూ ఎవరూ పెద్దగా ఐడెంటిటీ ఇవ్వలేదనే అభిప్రాయం ఇప్పటికీ చాలా మంది నేతల్లో నాటుకు పోయింది. ఎంతసేపు కేసీఆర్ పార్టీని, పెద్ద తలకాయలనే పట్టించుకున్నారని.. కింది స్థాయి నాయకత్వానికి పెద్దగా భరోసా ఇవ్వలేకపోయారని మండిపడుతున్నారు. అటు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయింది. అప్పటి నుంచి అధినేత కేసీఆర్ కూడా తన ఫామ్‌హౌజ్ వదిలి ఇంతవరకు బయటకు వచ్చింది లేదు. కార్యకర్తలకు ధైర్యం కల్పించిందీ లేదు. కనీసం ఓటమిపై సమీక్షలు చేసిందీ లేదు. దాంతో పార్లమెంట్ ఎన్నికల్లోనూ అలాంటి చేదు ఫలితాలనే చవిచూడాల్సి వచ్చింది. కనీసం ఒక్క సీటును కూడా గెలుచుకోలేకపోయింది. దాంతో కేడర్‌లో మరింత అసంతృప్తి పెరిగింది. రెండు ఎన్నికల ఫలితాల్లోనూ పార్టీకి ఊహించని ఫలితాలు వచ్చినప్పటికీ పార్టీ పెద్దగా పట్టించుకోకపోవడం ఏంటని చాలా వరకు బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కనిపించింది. అటు.. నామినేటెడ్ పదవుల్లోనూ అన్యాయం జరిగిందనే అభిప్రాయం వారిలో ఉంది. కనీసం నేతలను కలిసేందుకు కూడా సమయం ఇవ్వలేదని ఆరోపణలు ఉన్నాయి. కట్ చేస్తే.. రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. బీసీ కులగణన పూర్తయ్యాక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేసేందుకు బీఆర్ఎస్ నిత్యం జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తోంది. అయితే వీటికి కూడా కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతే తప్ప కేసీఆర్ వచ్చి కార్యకర్తలకు భరోసా ఇవ్వలేకపోతున్నారు. ఇదిలా ఉండగా.. అధికారంలో ఉన్నప్పుడు తమను పట్టించకోలేదని సెకండ్ కేడర్ లీడర్లు ఇప్పుడు పార్టీపై అసంతృప్తి తెలుపుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తాము గుర్తుకు రాలేదని.. ఇప్పుడు పార్టీ ఓడిపోవడంతో గుర్తుకు వచ్చామా అని వారి మధ్య చర్చ నడుస్తున్నట్లు టాక్. అప్పుడు గుర్తించకుండా.. ఇప్పుడు సమావేశాలకు పిలిస్తే ఎలా వస్తామని బాహాటంగానే ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. అధికారం శాశ్వతం కాదని, కార్యకర్తలు, నాయకులే పార్టీకి ముఖ్యమన్న విషయాన్ని గుర్తించాలని సమావేశాలకు రాకుండా ఉండిపోతున్నారని తెలుస్తోంది. మరోవైపు.. నిన్న హన్మకొండ జిల్లా నేతలతో సమావేశమైన కేటీఆర్ సైతం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో కార్యకర్తలను పట్టించుకోని అంశం నిజమేనని.. మరోసారి అలాటి తప్పు రిపీట్ కాకుండా చూసుకుందామని పిలుపునిచ్చారు. పార్టీకి జవసత్వాలు తీసుకొద్దామని కోరారు. కార్యకర్తలు, నాయకుల్లో ఒక్కసారిగా ఇంతటి అసంతృప్తి రావడానికి నేతలకు కూడా ఇప్పుడిప్పుడే అర్థం అవుతున్నట్లుగా కనిపిస్తోంది. రాబోతున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ సెకండ్ కేడర్ లీడర్ల నుంచి ఇలాంటి సహాయ నిరాకరణ కనిపిస్తుండడంతో పార్టీ ముఖ్యనేతలంతా ఇప్పుడు ఆలోచనలో పడ్డారని సమాచారం.

## సీఎం పదవిపై షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు
## -పొలిటికల్ జర్నీపైనా కామెంట్స్..!



అమరావతి : ఇవాళ విజయవాడలో జరిగిన ఏపీసీసీ కార్యవర్గ సమావేశంలో పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. తన పొలిటికల్ జర్నీ నుంచి మొదలుపెట్టి ఇప్పటివరకూ తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టార్గెట్, రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు చేయాల్సిన ప్రయత్నాలు ఇలా ప్రతీ అంశంపై క్యాడర్ కు క్లారిటీ ఇచ్చారు.

ఇందుకు అనుగుణంగా పనిచేయాలని వారికి దిశానిర్దేశం చేశారు.

తాను రాజకీయాల్లో అడుగు పెడతానని ఏ రోజు అనుకోలేదని షర్మిల తెలిపారు. కానీ పరిస్థితులు ఈ రోజుకి తీసుకొచ్చాయన్నారు.గతంలో తన తండ్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రెడ్డి కాంగ్రెస్ ను విలీనం చేశాడని, ?ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి ముఖ్యమంత్రి అయ్యాడని గుర్తుచేసుకున్నారు. తాను వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశానన్నారు. విలీనం సమయంలో తాను రాజ్యసభ తీసుకొని ఉండొచ్చని, లేదా ఇంకా ఏమైనా పదవి తీసుకొని ఉండొచ్చని కానీ తనకు తెలంగాణలో ఆ అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ను అధికారంలో తేవడానికి తెలంగాణలో తమ పోరాటం అప్పుడు కీలకమని, ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాల్సి ఉందని షర్మిల తెలిపారు. తన అవసరం ఇక్కడే ఉందని తెలిపారు. అందుకే పార్టీ ఇచ్చిన భాద్యతలు చేపట్టినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలని, వైఎస్ఆర్ కోరిక ఇదేనని గుర్తుచేశారు. తనకు సీఎం కావాలన్న కోరిక లేదని షర్మిల తెలిపారు. తన కోరిక కన్నా రాహుల్ ప్రధాని అవ్వాలనేది తన లక్ష్యమన్నారు. రాహుల్ ప్రధాని అయితేనే మనకు ప్రత్యేక హోదా వస్తుందని తెలిపారు. విభజన హామీలు అన్ని నెరవేరతాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ అట్టడుగున ఉందని, తమ ముందు పెద్ద కొండ ఉందని షర్మిల నేతలకు గుర్తుచేశారు. ఒక్కొక్క అడుగు వేస్తే కొండ పెద్ద లెక్క కాదన్నారు. కొండనే కాదు శిఖరాన్ని ఎక్కవచ్చున్నారు. ఏ నాయకుడు అయినా ఒక్కొక్క అడుగు వేస్తే లక్ష్యాన్ని సాధిస్తాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి నేత పని చేయాల్సిన అవసరం ఉందని, వచ్చే ఐదేళ్లలో ఎన్నో అద్భుతాలు చేయొచ్చని తెలిపారు. తమ ముందు రెండు లక్ష్యాలు ఉన్నాయని, ఒకటి పార్టీ బలోపేతం, రెండోది రాజకీయంగా నిలబడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడ ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం తామేనని, బాబు,జగన్,పవన్ బీజేపీ కి గులాం గిరీ చేస్తున్నారని షర్మిల తెలిపారు.

## ఉప ఎన్నికలు ఖాయమా - ఏం జరుగుతోంది..!!



హైదరాబాద్ : తెలంగాణలో ఉప ఎన్నికల పైన చర్చ మొదలైంది. కాంగ్రెస్ లో చేరిన బీ ఆర్ ఎ స్ ఎమ్మెల్యేల అనర్హత పైన కొద్ది రోజుల క్రితం హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. స్పీకర్ వీటి పైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇదే సమయంలో మూడు నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు ఖాయమనే ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ అందుకు సిద్దమవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇదే అంశం పై కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేసారు.

కాంగ్రెస్ సిద్దమే :- ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్టేషన్‌ఘనపూర్‌కు ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ అని అన్నారు. ఏకంగా శాసనసభ పక్షాలను కలుపుకున్న చరిత్ర బీఆర్ఎస్ కు ఉందని వ్యాఖ్యానించారు. ఇక వైపు..ఇప్పట్లో ఉప ఎన్నిక రావని చెబుతూనే... వచ్చినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్‌లో ఎన్నికలు వస్తే... బీఆర్ఎస్‌కు డిపాజిట్లు కూడా రావని జోస్యం చెప్పారు.

బీఆర్ఎస్ వర్సస్ కాంగ్రెస్ :- తమకు కోర్టులు.. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉందన్నారు. వరంగల్ చరిత్రను కనుమరుగు చేసేందుకే ఉమ్మడి జిల్లాను కేసీఆర్ ఆరు ముక్కలు చేశారని ఆరోపించారు. ఇది అడిగినందుకే తనకు రెండోసారి మంత్రి పదవి ఇవ్వలేదని వెల్లడించారు. అటు బీఆర్ఎస్ నేతలు మాత్రం తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయమని ప్రచారం చేస్తున్నారు. స్టేషన్‌ఘనపూర్‌కు త్వరలో ఉపఎన్నిక వస్తుందని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ ఎన్నికల్లో తాటికొండ రాజయ్య విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

గెలుపు పై ధీమా :- 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ విజయం సాధించింది. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి పోటీచేసి విజయం సాధించారు. కానీ 2024 పార్లమెంట్ ఎన్నికల సమయానికి కడియం పార్టీకి గుడ్‌బై చెప్పేశారు. కడియం శ్రీహరికి బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కడియంతో పాటు పలువురు బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేయగా..కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. దీంతో, ఇప్పుడు ఉప ఎన్నికల పైన చర్చ ఆసక్తి కరంగా మారుతోంది.

## ఇదేనా మీ ఇన్నేవేటివ్ థింకింగ్?
## : రేవంత్ సర్కారుపై కేటీఆర్ నిప్పులు



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఆరు గ్యారంటీల పేరుతో అబద్ధపు పునాదుల మీద అధికారంలోకి వచ్చిందంటూ మండిపడ్డారు. ఏ ఒక్క కొత్త పథకం కానీ.. ప్రాజెక్టును కానీ ప్రారంభించలేదని విమర్శించారు. ఇన్నోవేషన్ థింకింగ్ అంటే ఏంటో చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. 'ఎన్నికలకు ముందు ప్రజలకు అడ్డగోలు హామీలు ఇచ్చి తర్వాత మాట తప్పడం. దేవుళ్ళ మీద ఒట్టేసి వారికి కూడా శఠగోపం పెట్టడం. నూరు రోజులు, ఆరు గారంటీలు అని ఊదరగొట్టి తర్వాత వాటిని మర్చిపోవడం, ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రతిరోజూ ఒక కొత్త డ్రామా సృష్టించి, హెడ్ లైన్ మానేజ్మెంటు చెయ్యడం ఇవేనా? అంటూ కేటీఆర్ నిలదీశారు. అంతేగాక, 'గత ప్రభుత్వం ఇచ్చిన 30వేల ఉద్యోగాలు మనమే ఇచ్చినట్టు బిల్డప్ ఇవ్వడం. గతంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టలేదు అని చిల్లర మాటలు మాట్లాడి, ఇప్పుడు పదిహేను వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మనమే కట్టినట్టు పోజులు కొట్టడం. అర్హతలు లేని బావమరిది కంపెనీ కి వేల కోట్ల ప్రజా సొమ్ము కట్టబెట్టడం. కుటుంబపాలన అని విమర్శించి, ఇదివరకు అడ్రస్ లేని తన అన్నదమ్ముళ్లు వేల కోట్ల పెట్టుబడులు పెడుతున్నారని మభ్యపెట్టడం అని రేవంత్ సర్కారుపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. 'తెలంగాణ తల్లికి కేటాయించిన స్థలాన్ని ఢిల్లీ బాసులకు దారాదత్తం చెయ్యడం. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకోవడం, తర్వాత చేరలేదని బుకాయించడం. ఫార్మా సిటీ రద్దు అని బయట చెప్పడం, హైకోర్ట్ లో మాత్రం రద్దు చెయ్యలేదు అని న్యాయమూర్తులను కూడా మోసం చెయ్యడం, ఇష్టారీతిన పేదల ఇండ్లు కూల్చడం, బ్రదర్ ఇల్లు మాత్రం ముట్టకపోవడం ఇంకా చాలా ఉన్నాయ్ చెప్పాలి అంటే' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు ఎక్కుపెట్టారు. మరోవైపు, నేతన్నలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు కేటీఆర్. తమ ప్రభుత్వ హయాంలో సిరిసిల్ల నేతన్నకు రూ. 3312 కోట్ల ఆర్డర్లు ఇచ్చామని, ఉపాధి కల్పనతో నేతన్నల ఆత్మహత్యలు తగ్గాయన్నారు. సిరిసిల్లను మరో తిరుప్పూరు చేయడానికి కృషి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిపివేశారని మండిపడ్డారు. బతుకమ్మ చీరల్లో కుంభకోణం జరిగిందని ఆరోపించారని.. దానిపై విచారణ చేయాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పామన్నారు. సిరిసిల్ల నేతన్నల తరపున తాము పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తమ పోరాటానికి నేతన్నలు కలిసి రావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# తిరుమల లడ్డు వివాదం - ఇమేజ్, డామేజ్ ఎవరికి..!!




అమరావతి : తిరుమల తిరుపతి దేవస్థానం... గత కొన్ని రోజులుగా ప్రధాన వార్తల్లో నిలుస్తోంది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారనే ఆరోపణలు రావడంతో వివాదం మొదలైంది. అయితే ఈ వివాదం కాస్త చిలికి చిలికి గాలి వానయ్యేలా ఉంది. తిరుమల లడ్డూ ప్రసాదంకు రాజకీయ మకిలి అంటింది. ఏపీలోని ప్రధాన పార్టీలు వివాదంపై ఒకరినొకరు దూషించుకుంటూ ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకోవడం తిరుమలకు వచ్చే భక్తులను కలచివేస్తోంది. అసలు వెంకటేశ్వర స్వామికి సంబంధించిన ప్రసాదం కల్తీ అయ్యిందంటే అసలు నమ్మడం లేదని చాలామంది భక్తులు చెప్తున్నారు. కానీ రాజకీయాల కోసం స్వామివారి పేరును తీయడం అత్యంత ప్రమాదమని హెచ్చరిస్తున్నారు.

వివాదం ప్రారంభమైంది ఇలా..

సెప్టెంబర్ 18వ తేదీ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వినియోగించారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఒక్కసారిగా ఈ వ్యాఖ్యలు దావనంలా ప్రపంచమంతా పాకాయి. దీంతో ప్రపంచంలో ఏ మూలన చూసినా తిరుమల లడ్డూ ప్రసాదం గురించే చర్చ జరుగుతుండటం విశేషం. అంతగా ప్రసిద్ధి ప్రఖ్యాతి గాంచిన ఏడుకొండల వెంకటేశ్వరుడి నివాసంలో రాజకీయాలు రాజ్యమేలుతున్నాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించలేదని టీటీడీ ఈవో స్పష్టంగా చెప్తున్నప్పటికీ ... అక్కడ రాజకీయాలు లేదా రాజకీయ నాయకులు మాత్రం విషయాన్ని ఇంతటితో ఆపడం లేదని భక్తులు చెబుతున్నారు. మన పరువు మనమే తీసుకుంటున్నామనే బాధను వ్యక్తం చేస్తున్నారు.

స్వతంత్ర సంస్థచే విచారణ

ఇక సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచే తిరుమల లడ్డూలో కలుషిత నెయ్యి వినియోగించారనే ప్రకటన రావడంతో దేశవ్యాప్తంగా పెద్ద చర్చకే దారి తీసింది.ఎన్డీయే కూటమిలోని బీజేపీ స్వతంత్ర సంస్థచే విచారణ చేయించాలని డిమాండ్ చేస్తోంది. మరో వైపు మాజీ బీజేపీ ఎంపీ సుబ్రహ్మణ్య స్వామి సైతం సుప్రీంకోర్టు నేతృత్వంలో విచారణ జరగాలంటూ దేశ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి కలిసిందనే వార్తలు వచ్చినప్పటికీ భక్తులు మాత్రం నమ్మడం లేదనేది స్పష్టమవుతోంది. ఎందుకంటే రోజూ తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య అలానే ఉంది అదే సమయంలో లడ్డూ ప్రసాదం కూడా పెద్ద సంఖ్యలోనే కొనుగోలు చేస్తున్నారు. ఇక హర్యానా మహారాష్ట్రల్లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమల లడ్డూ వివాదం చెలరేగడంతో ఆ రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని భావిస్తున్న బీజేపీకి ఇది కొంత తలనొప్పిగా మారింది. రాజకీయంగా తమకు ఈ అంశం ఇరుకున పెట్టే అవకాశం ఉందని బీజేపీ నేతలు నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.

నేషనల్ ఫుడ్ లేబొరేటరీని విస్మరించారా..?

గుజరాత్‌లోని ఆనంద్‌లో ఉన్న సెంటర్ ఫర్ అనాలిసిస్ అండ్ లెర్నింగ్ ఇన్ లైవ్‌స్టాక్ ఫుడ్ (%జూూాఖీ%)కు కల్తీ అయ్యిందని చెబుతున్న నెయ్యి శాంపిల్స్‌ను పరీక్షకు పంపింది టీటీడీ.ఈ ల్యాబ్ నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అనుబంధ సంస్థ.జూలై 9వ తేదీన లడ్డూ శాంపిల్స్ ఈ ల్యాబ్‌కు చేరాయి.జూలై 16న పూర్తిస్థాయి నివేదిక ఇచ్చినట్లు తెలుస్తోంది. మరి నివేదిక బయటికొచ్చిన రెండు నెలలకు అంటే సెప్టెంబర్ నెలలో చంద్రబాబు విషయం చెప్పడాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు తప్పుబడుతున్నారు. ఈ నెయ్యి సప్లయ్ చేసింది తమిళనాడులోని దిండిగల్‌కు చెందిన ఏఆర్ డెయిరీ.ఈ సంస్థ సప్లయ్ చేసిన నెయ్యి కలుషితం అయ్యిందని రిపోర్ట్ ఇచ్చింది. అయితే ఘజియాబాద్‌లో ఉన్న అత్యున్నత ఫుడ్ క్వాలిటీ చెక్ సంస్థ నేషనల్ ఫుడ్ లేబొరేటరీ కు నెయ్యి శాంపిల్స్ ఎందుకు టీటీడీ పంపలేదనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

రంగంలోకి హిందూ సంఘాలు

ఏఆర్ డెయిరీ సప్లయ్ చేసే నెయ్యిలో కల్తీ ఉందని తేలితే ఆ సంస్థను బ్లాక్‌లిస్టులో పెడతామని టీటీడీ ఈఓ శ్యామలరావు జూలై 29న చెప్పారనే విషయాన్ని ఇక్కడ గుర్తించాలి. ఇక తాజాగా తిరుమల లడ్డూ ప్రసాదంపై వివాదం చుట్టుముట్టిన వేళ.. టీటీడీ పాలక వర్గంలో రాజకీయ ప్రమేయంలేని వారికి హిందూ ధర్మాన్ని పరిరక్షించే వారికి ప్రాధాన్యత ఇవ్వాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వంతో కూడా సంబంధం లేకుండా స్వచ్ఛందంగా టీటీడీ కార్యకలాపాలు నిర్వహించేలా చూడాలని కోరుతున్నాయి. అయితే ఇది సాధ్యపడేది కాదనే విషయాన్ని కూడా గుర్తెరగాలి.ఎందుకంటే ఆయా రాష్ట్రాల పరిధిలో ఉన్న ఆలయాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వాల దేవాదాయ చట్టాల వర్తిస్తాయని సుప్రీంకోర్టు గతంలో తీర్పును వెల్లడించింది.

రాజకీయాలు కాదు..క్వాలిటీపై దృష్టి


మొత్తానికి క్వాలిటీ కంట్రోల్ దగ్గర పరిష్కరించాల్సిన సమస్య చిలికి చిలికి గాలివానలా తయారైంది. ఇకనైనా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆలయం, లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు మాని భక్తులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే మన గర్వంగా చెప్పుకునే ఏడుకొండల వారి నివాసం. ప్రపంచం నలుదిక్కులా ఉన్న శ్రీవారి భక్తులకు తిరుమల క్షేత్రం ఒక ఎమోషన్. దీనిపై రాజకీయం చేయడం మాని, ఈ పుణ్యక్షేత్రం గొప్పతనాన్ని చాటాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

# 'నెయ్యి' విధానంపై తెలంగాణను ఫాలో అయితే మంచిది బాబు



హైదరాబాద్ : శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీకి అవసరమైన ఆవునెయ్యి కొనుగోలుపై తిరుమల తిరుపతి దేవస్థానం అనుసరిస్తున్న పాత కాలం విధానాల్ని చాప చుట్టేసి విసిరేయాల్సిన సమయం వచ్చిందా? అంటే..అవునని చెప్పాలి. ఇప్పటివరకు పోటీతో ప్రైవేటుకు పెద్ద పీట వేస్తున్న వైనం తెలిసిందే. ఆవునెయ్యి తయారీలో జంతు కొవ్వు వినియోగ వ్యవహారం వెలుగు చూడటం.. పెద్ద వివాదంగా మారటం తెలిసిందే. ఇలాంటి వేళ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రియాక్టు అయ్యింది. తెలంగాణ వ్యాప్తంగా అధిక శాతం దేవలయాల్లోని లడ్డూలు.. ఇతర ప్రసాదాల తయారీకి వినియోగించే నెయ్యిపై కీలక నిర్ణయాన్ని తీసుకుంది.దీని ప్రకారం.. ఇప్పటివరకు టెండర్ల పేరుతో ప్రైవేటు సంస్థలకు పెద్దపీట వేసే విధానానికి మంగళం పాడేశారు. ఇన్నాళ్లు ప్రభుత్వ రంగ సంస్థల నుంచి కాకుండా ప్రైవేటు సంస్థల నుంచి కొనుగోలు చేసే తీరుకు భిన్నంగా.. ఇకపై ప్రభుత్వ సంస్థ అయిన విజయ డెయిరీ నుంచి కొనుగోలు చేయాలని ప్రభుత్వం డిసైడ్ అయ్యింది. అంతేకాదు.. ప్రభుత్వ సంస్థల్ని వదిలేసి.. ప్రైవేటు వద్ద కొనుగోళ్లు చేయటంపైనా ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. టెండర్లతో పని లేకుండా ఇకపై ఆలయాల్లో విజయ నెయ్యినే వినియోగించాలంటూ తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఇప్పటివరకు అనుసరించిన విధానం ప్రాకరం ఏటా కోటి రూపాయిలకు పైగా ఆదాయం ఉన్నా దేవాలయాలు తెలంగాణ వ్యాప్తంగా 12 ఉంటే.. రూ.50 లక్షల నుంచి కోటి రూపాయిల ఆదాయం వచ్చే దేవాలయాలు 24 ఉన్నాయి. వీటిల్లో దాదాపు అన్ని ఆలయాల్లో లడ్డూ ప్రసాదం.. నెయ్యి కొనుగోలు అంశంపై ప్రైవేటుకు పెద్ద పీట వేస్తూ.. వారి నుంచే నెయ్యిని కొనుగోలు చేస్తున్నారు. తిరుమల లడ్డూ ఎపిసోడ్ నేపథ్యంలో తెలంగాణ ఆలయాల్లో నెయ్యి కొనుగోలుపై అనుసరిస్తున్న విధానాలపై ప్రభుత్వం ఫోకస్ చేసింది. ఈ సందర్భంగా ఆసక్తికర అంశాల్ని గుర్తించింది. కమీషన్ల కక్కుర్తితో ప్రైవేటు సంస్థల నుంచి నెయ్యిని కొనుగోలుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్న వైనాన్ని గుర్తించింది. అంతేకాదు.. గతంలో విజయ డెయిరీ వద్ద నెయ్యిని కొనుగోలు చేస్తున్న ముంబయి సంస్థలు ప్రస్తుతం కొనుగోలు చేయటం లేదు. ఈ కారణంగా విజయ డెయిరీ వద్ద 50 టన్నులకు పైగా నెయ్యి నిలిచిపోయింది. ఈ నిల్వలు ఎక్కువ రోజులు ఉంటే నాణ్యత దెబ్బ తింటుందన్న ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని దేవాలయాలు అన్నింటిలోనూ విజయ నెయ్యి కొనుగోలు చేయాలంటూ విజయ సంస్థ ఎండీ లేఖలు రాసినా ఎలాంటి స్పందనా రాలేదు. ఈ అంశంపై ప్రభుత్వం వరకు వెళ్లింది. దీంతో స్పందించిన ప్రభుత్వం నెయ్యి కొనుగోలు విజయ డెయిరీ ద్వారానే జరగాలని ఆదేశాలుజారీ చేసింది. ఒకవేళ ప్రైవేటు సంస్థల నుంచి కొనుగోలు చేస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో విజయ నెయ్యిని కొనుగోలు చేసేందుకు తెలంగాణలోని ఐదు దేవాలయాలు ముందుకు వచ్చాయి. ఆ 5 దేవాలయాలు.. వారు ఆర్డర్ చేసిన నెయ్యి ఎంతన్నది చూస్తే.. 1. వేములవాడ దేవస్థానం 10వేల కేజీలు 2. బాసర 1500 కేజీలు 3. వరంగల్ భద్రకాళి 1050 కేజీలు 4. ధర్మపురి ఆలయం 980 కేజీలు 5. మంచిర్యాల వేంకటేశ్వర 105 కేజీలు ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ఏ రీతిలో అయితే నిర్ణయాన్ని తీసుకున్నదో.. అదే తరహాలో ఏపీలోని కూటమి సర్కారు సైతం అలాంటి నిర్ణయాన్ని తీసుకుంటే వివాదాలకు అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ.. ఏపీలోని ప్రభుత్వ రంగ డెయిరీలు ఉత్పత్తి చేసే నెయ్యి సరిపోదనుకుంటే.. ఇతర రాష్ట్రాల్లోని ప్రభుత్వ రంగం సంస్థల డెయిరీలతో ఒప్పందం చేసుకోవటం మేలైన చర్యగా చెప్పొచ్చు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు ఎంత త్వరగా నిర్ణయం తీసుకుంటే అంత మచిదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ఇక, ఆక్రమణలకు చెక్..
# ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు రంగం రెడీ!



హైదరాబాద్ సహా.. చుట్టుపక్కల ప్రాంతాల్లోని గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇక, ఆక్రమణలకు అవకాశం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో ఫుల్ ట్యాంక్ లెవిల్(చెరువులు, నదుల పూర్తిస్థాయి నీటి మట్టం చేరే ప్రాంతాలు)ను నిర్ధారించాలని సర్కారు ఆదేశించింది. దీంతో హైదరాబాద్ సహా.. చుట్టుపక్కల ఉన్న ఐదు జిల్లాల(రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, మేడ్చల్, యాదాద్రి) పరిధిలో ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారించేందుకు కలెక్టర్లు సిద్ధమయ్యారు. దీనిని పూర్తి చేసి.. సంబంధిత ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో ఇకపై ఆయా ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలను చేపట్టేందుకు వీలు ఉండదు.

### ఏంటీ ఎఫ్‌టీఎల్?

అసలు ఎఫ్‌టీఎల్ అంటే ఏంటనేది చాలా మందికి తెలియని విషయం. సాధారణంగా ఒక చెరువు, లేదా నది పూర్తిస్థాయిలో నీటిని తీసుకునేందుకు, పారేందుకు స్థలాన్నితీసుకుంటుంది. అది ఎంత వరకు అయితే.. నీటిని తీసుకునే అవకాశం ఉంటుందో అంత వరకు స్థలాన్ని వదిలి పెట్టాలి. దీనినే ఫుల్ ట్యాంక్ లెవిల్(ఎఫ్‌టీఎల్)గా పేర్కొంటారు. అయితే.. ఇలా నదులు, చెరువులు స్వేచ్ఛగా నీటిని తీసుకునే అవకాశం లేకుండా.. ఆయా ప్రాంతాలను ఆక్రమిస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యావరణ ముప్పు ఏర్పడి, నీరు పారక చిన్నపాటి వర్షానికే హైదరాబాద్ మునిగిపోతోంది. ఈ నేపథ్యంలోనే సర్కారు ఎఫ్ టీఎల్ నిర్ధారణకు రంగం రెడీ చేసింది.

అభ్యంతరాలకు గడువు..

ఐదు జిల్లాల పరిధిలో ఇప్పటికే 71 చెరువులకు ఎఫ్ టీఎల్‌ను నిర్ధారించారు. ఈ క్రమంలో వీటిపై అభ్యంతరాలు చెప్పేందుకు నెల రోజుల సమయం ఇచ్చారు. ఎవరైనా.. తమ సొంత స్థలాలను ఈ ఎఫ్ టీఎల్ పరిధిలో ఉన్నట్టుగా గుర్తిస్తే.. వాటి వివరాలను ఆధారాలతో సహా అధికారులకు అందిస్తే.. ఆయా స్థలాలను ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి తప్పించే అవకాశం ఉంది.

2010లోనే ఏర్పాటు..

వాస్తవానికి హైదరాబాద్ పరిధిలో చెరువులు, సరస్సులు, నదులను పరిరక్షించేందుకు 2010లోనే సర్కారు నడుం బిగించింది. ఈ క్రమంలోనే చెరువులు/ సరస్సుల పరిరక్షణ కమిటీ(ఎల్ పీసీ)ని ఏర్పాటు చేసింది. ఈ కమిటి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి.. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లను గుర్తించాల్సి ఉంటుంది. అయితే.. వివిధ కారణాలతో కమిటీ పూర్తి స్థాయిలో పనిచేయలేక పోయింది. దీంతో ఆక్రమణలు జోరుగా పెరిగిపోయాయి. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి సర్కారు వస్తూ వస్తూనే హైడ్రాను తీసుకువచ్చి.. ఆక్రమణలు తొలగించే పని ప్రారంభించింది.

బఫర్ జోన్ పరిధి ఎంత?

ఏ నదికైనా, చెరువుకైనా.. బఫర్ జోన్(సరిహద్దు ప్రాంతం) నిర్ణయిస్తారు. ఇది 50 మీటర్ల వరకు ఉంటుంది. 2016లో పురపాలకశాఖ ఇచ్చిన జీవో-7 ప్రకారం సరిహద్దులను నిర్ణయించే అధికారం జలవనరుల శాఖకు ఉంటుంది. 10 హెక్టార్ల కంటే ఎక్కువ విస్తీర్ణం ఉన్న సరస్సులు, చెరువులు, కుంటల్లో 30 మీటర్ల వరకు బఫర్‌జోన్ ఉంటుంది. ఈ 30 మీటర్లలో కూడా 12 అడుగుల వరకు నడక మార్గం, సైక్లింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేయొచ్చు. ఇలా.. ఆయా చెరువులు సరస్సుల పరిధిని బట్టి బఫర్ జోన్ నిర్ణయిస్తారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- TELTEL12296